తెలంగాణ
# తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం




ఆదివారం జనవరి 11, 2026 | సంపుటి :03 | సంచిక :191 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

# ప్రయాణికుల రద్దీ..

## హైదరాబాద్-విజయవాడ మధ్య 10 ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్: సంక్రాంతి పండగ నేపథ్యంలో ప్రయాణికుల రద్దీ దృష్ట్యా హైదరాబాద్-విజయవాడ మధ్య 10 ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు దక్షణ మధ్య రైల్వే ప్రకటించింది. ఛైర్ కార్, జనరల్ బోగీలతో నడిచే ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపింది. పండగకు ముందు, తర్వాతి రోజుల్లో ఈ ప్రత్యేక రైళ్లు రాకపోకలు సాగించనున్నాయి.
ఈ నెల 11, 12, 13, 18, 19 తేదీల్లో ఉదయం 6.10 గంటలకు హైదరాబాద్ నుంచి విజయవాడకు ప్రత్యేక రైళ్లు



2లో

## విజయవాడ దుర్గగుడిలో పాలపై వివాదం.. విచారణకు ఆదేశించిన ఈవో



విజయవాడ: మరో వివాదంతో విజయవాడ దుర్గగుడి వార్తల్లో నిలిచింది. శ్రీచక్ర అర్చనలో వినియోగించేందుకు తెచ్చిన పాలపై దుమారం రేగింది. ఆవు పాలలో పురుగులు కనిపించడంతో అర్చకులు అర్చనను నిలిపేశారు. టెట్రాప్యాక్ పాలలో పురుగు అంశంపై విచారణకు ఈవో ఆదేశాలు జారీ చేశారు. నిజనిర్ధరణ చేసి నివేదిక సమర్పించాలని వైదిక కమిటీకి బాధ్యతలు అప్పగించారు. ఇవాళ సాయంత్రంలోగా నివేదిక ఇవ్వాలని ఈవో శీనా నాయక్ ఆదేశించారు.

## ఆ ఉద్యోగి సహజీవన భాగస్వామికీ పింఛను.. పరిశీలించాలని కేంద్రానికి కోర్టు ఆదేశం




విశ్రాంత ఉద్యోగి సహజీవన భాగస్వామికీ పింఛను ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని కేంద్రాన్ని దిల్లీ హైకోర్టు ఆదేశించింది. తన సహజీవన భాగస్వామిని, తమ పిల్లలను కూడా కుటుంబ పింఛనులో చేర్చాలంటూ దాఖలైన పిటిషన్ విచారణలో భాగంగా న్యాయస్థానం ఈ ఉత్తర్వులు ఇచ్చింది.

2లో

# 'నేను వైద్యుడిని కాదు..

## కానీ, సోషల్ డాక్టర్‌ను': సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: ప్రజారోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాలసీలు మెరుగుపరచడానికి వైద్యులతో కలిసి పనిచేసేందుకు సిద్ధమని.. సూచనలు ఇవ్వాలని సీఎం పేర్కొన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు.. వైద్యులు స్వచ్ఛందంగా సీపీఆర్ నేర్పిస్తే చాలా మంది ప్రాణాలు కాపాడగలరని సీఎం అభిప్రాయపడ్డారు.
హైదరాబాద్ హెచ్ఐసీసీలో ఇంటర్నేషనల్ కార్డియాలజీ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫెలోస్ ఇండియా కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తాను వైద్యుడిని కాకపోయినప్పటికీ.. సామాజిక రుగ్మతలకు చికిత్స చేసే డాక్టర్‌నని సీఎం వ్యాఖ్యానించారు. వైద్యులు ప్రజలు, సమాజంపై తమ బాధ్యతను ఎప్పటికీ మరచిపోవద్దని సీఎం అన్నారు. వైద్యులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అప్‌గ్రేడ్ చేసుకోవాలని.. అయితే, ప్రజల నాడి పట్టుకోవడం మరిచిపోవద్దని సీఎం సూచించారు. గుండె జబ్బులను నివారించే మిషన్‌లో అందరూ భాగస్వాములు కావాలన్నారు.


2లో



# కులమతాలకు అతీతంగా ఆలోచించాలి:

## వైద్యులతో పవన్ ముఖాముఖి

- **మానవతా దృక్పథం:** వైద్యులు కేవలం వృత్తిగానే కాకుండా, మానవతా దృక్పథంతో సేవ చేయాలని కోరారు.
- **కులమతాలకు అతీతంగా:** విద్యావంతులు, ముఖ్యంగా వైద్యులు కులమతాలకు అతీతంగా ఆలోచించి సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని సూచించారు.
- **గిరిజన ప్రాంతాలకు సేవలు:** వైద్యులు ఎంత బిజీగా ఉన్నా, నెలలో కనీసం ఒక రోజైనా గిరిజన ప్రాంతాలకు వెళ్లి అక్కడి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలని పిలుపునిచ్చారు.



2లో

## పోలవరం-నల్లమల సాగర్‌కు నిధులివ్వండి: కేంద్రానికి పయ్యావుల వినతి




2లో

## తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తాం: జనసేన

2లో

హైదరాబాద్: రాబోయే తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేయాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన కార్యాచరణ ఇప్పటికే ప్రారంభించినట్లు ఆ పార్టీ వెల్లడించింది.

## హైదరాబాద్-విజయవాడ హైవేపై ఇబ్బందులు రాకుండా చూస్తున్నాం: కోమటిరెడ్డి



హైదరాబాద్: సంక్రాంతి పండగ నేపథ్యంలో హైదరాబాద్-విజయవాడ హైవేపై వాహనాల రద్దీ పెరిగింది. దీంతో జాతీయ రహదారిపై ప్రయాణికులకు ఇబ్బందులు రాకుండా చూస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు. వంతెనల నిర్మాణం జరుగుతున్న చోట యంత్రాలు కూడా తొలగించినట్లు తెలిపారు. ఈ అంశంపై మంత్రి హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు.
"నేషనల్ హైవేల డైరెక్టర్‌తో ఇప్పటికే మాట్లాడాను. టోల్‌ప్లాజాల వద్ద రద్దీ పెరిగితే టోల్ వసూలు లేకుండా పంపించాలని చెప్పాం.

# పాలమూరుకు జాతీయ హోదా ఇవ్వాలి:

## కేంద్రాన్ని కోరిన భట్టి విక్రమార్క

- **ఐఐఎం :** హైదరాబాద్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఏర్పాటు చేయాలని కోరారు.
- **నవోదయ పాఠశాలలు:** రాష్ట్రంలోని మిగిలిన అన్ని జిల్లాల్లో కేంద్రీయ మరియు జవహర్ నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలని విన్నవించారు.
- **ఎఫ్ఆర్‌బీఎం మినహాయింపు:** విద్య, వైద్య రంగాల కోసం వెచ్చించే నిధులను ఎఫ్ఆర్‌బీఎం పరిమితి నుంచి మినహాయించాలని సూచించారు.

దిల్లీ: కేంద్ర బడ్జెట్ తయారీలో రాష్ట్రాలను భాగస్వామ్యం చేయాలని తెలంగాణ ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క సూచించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన దిల్లీలో ప్రీ బడ్జెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయాలని కేంద్రాన్ని భట్టి విక్రమార్క కోరారు. దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే కేంద్ర లక్ష్యాన్ని భట్టి అభినందించారు. ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5.1 శాతంగా ఉందని.. 10 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని భట్టి తెలిపారు.

పేజి 2లో



## మహిళా ఐఏఎస్‌పై దుష్ప్రచారం దురదృష్టకరం:



2లో

## ఘట్‌కేసర్‌లో రణరంగం..

### పోలీసుల సమక్షంలోనే ఇనుపరాడ్లతో దాడులు



2లో

# సంపాదకీయం

## మహిళా ఓటర్లకు సర్ ఘాతం!

మహిళలకు ఓటుహక్కు అనేది ఒకనాడు విప్లవాత్మక భావన. ఇప్పుడు అది మహిళల ప్రాథమిక మానవ హక్కుగా పరిగణిస్తున్నారు. భారతీయ సమాజంలో సమస్త రాజకీయ కార్యకలాపాలలో మహిళలు భాగస్వాములుగా ఉన్నారు. స్వతంత్ర భారత సార్వత్రిక ఎన్నికల చరిత్రలో 2019 ఎన్నికలు ఒక 'నిశ్శబ్ద విప్లవం'గా పేరుపొందాయి. ఆ సార్వత్రిక ఎన్నికలలో ఓటువేసిన వయోజనులలో పురుషుల కంటే మహిళలే అధికంగా ఉన్నారు. రాజకీయ క్రియాశీలురుగా భారతీయ మహిళలు ముందంజ వేస్తోన్న ప్రస్తుత తరుణంలో ఓటర్ జాబితాల నుంచి మహిళా ఓటర్ల పేర్లను పెద్ద ఎత్తున తొలగించారు, ఇంకా తొలగిస్తున్నారు. ఏమిటీ వైరుధ్యం? వట్టి వైరుధ్యం మాత్రమే కాదు, అది చాలా క్రూర వైరుధ్యం, సందేహం లేదు. 21వ శతాబ్ది మూడో దశకంలో ఇదెలా సంభవించింది? అని భావి చరిత్రకారులు తప్పక నివ్వెరపోతారు. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ఇప్పటికే బిహార్‌లో ముగించిన, ప్రస్తుతం 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో అమలుపరుస్తున్న ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో ఈ కఠోర వాస్తవం, క్రూర వైరుధ్యం చోటుచేసుకుంటోంది.

రెండో దశ 'సర్'కు సంబంధించి ఉత్తరప్రదేశ్ మినహా, మిగతా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల గురించిన సమాచారం అందుబాటులో ఉన్నది. మహిళల భాగస్వామ్యంతో దశాబ్దాలుగా ఎన్నికలలో సాధించిన ప్రగతిశీల విజయాలు ఒక్కసారిగా తిరోగమనంలోకి మళ్లాయని ఆ సమాచారం విశదం చేస్తోంది. గత రెండు దశాబ్దాలుగా మహిళా ఓటర్ల నమోదులో గణనీయమైన మెరుగుదల, ఓటుహక్కు వినియోగించుకుంటున్న మహిళల సంఖ్యలో భారీ పెరుగుదల, మహిళా సమస్యలపై రాజకీయ పార్టీలు విశేష శ్రద్ధ చూపడం స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ అద్భుత పురోగతిని పూర్తిగా వెనక్కినెట్టి, మహిళల ఓటింగ్ హక్కుల కోసం మళ్లీ ప్రాథమిక పోరాటం చేయవలసిన అగత్యం 'సర్'తో వాటిల్లనున్నది. భారతీయ మహిళా ఓటింగ్ ప్రభావశీలతకు చారిత్రకంగా రెండు అపకారాలు జరిగాయి, ఇంకా జరుగుతున్నాయి. వాటిలో ఒకటి ఆర్థికవేత్త, సామాజిక తాత్త్వికుడు అమర్త్యసేన్ గుర్తించిన 'తప్పిపోయిన ఆడపిల్ల' దృగ్విషయం. సహజ జనన రేటు ప్రకారం పుట్టవలసిన బాలికల సంఖ్య కంటే పుట్టిన బాలికల వాస్తవ సంఖ్య మధ్య పెద్ద వ్యత్యాసం ఉండడం. రెండోది ఓటుహక్కు ఉన్న మహిళల సంఖ్య చాలా తక్కువగా ఉండడం. ఓటుహక్కుకు అర్హమైన వయస్సు వచ్చిన మహిళలు ఓటర్ జాబితాల్లో ఉండే అవకాశాలు పరిమితంగా ఉండడం. ఇప్పుడు 'సర్' కారణంగా భారతీయ మహిళలకు మూడో అపకారం వాటిల్లుతోంది. ఇప్పటికే ఓటర్ జాబితాలలో ఉన్న మహిళల పేర్లను పెద్ద ఎత్తున తొలగించడం, తొలగించనుండడమే ఈ మూడో అపకారం. పెద్ద ఎత్తున మహిళలు తమ ఓటుహక్కును కోల్పోవడమనేది స్వతంత్ర భారతదేశం ఇంతకు ముందెన్నడూ చూడలేదనడం ఎంతమాత్రం సత్యదూరం కాదు.సంభవించనున్న ఈ క్రూర పరిణామానికి సూచనలు బిహార్ 'సర్'లోనే స్పష్టంగా కనిపించాయి. 'సర్'కు ముందు బిహార్‌లో జెండర్ నిష్పత్తి (జనాభాలో పురుషుల సంఖ్యను స్త్రీల సంఖ్యతో పోల్చడం) ఇలా ఉంది: ప్రతి 1000 మంది పురుషులకు 932 మంది స్త్రీలు మాత్రమే ఉన్నారు. ఓటర్ల జాబితాలో ఈ నిష్పత్తి మరింత తక్కువగా ఉన్నది. ప్రతి 1000 మంది పురుష ఓటర్లకు మహిళా ఓటర్లు 914 మంది మాత్రమే ఉన్నారు. అంటే జనాభాలో తమ వాటా కంటే తక్కువగా ఉన్నారు. జనాభాలో ఉన్న వాటా ఓటర్ల జాబితాలో ప్రతిబింబించి ఉన్నట్టయితే మహిళా ఓటర్ల సంఖ్య 7 లక్షల మేరకు అధికంగా ఉండేది. 'సర్' అనంతరం బిహార్ ఓటర్ల తుది జాబితాలో జెండర్ నిష్పత్తి మరింతగా తగ్గిపోయింది. ప్రతి 1000 మంది పురుష ఓటర్లకు మహిళా ఓటర్లు 890 మంది మాత్రమే ఉన్నారు! మరింత స్పష్టంగా చెప్పాలంటే 'తప్పిపోయిన మహిళా ఓటర్ల' సంఖ్య 7 లక్షల నుంచి 16 లక్షలకు పెరిగింది. బిహార్‌లో ఒక దశాబ్ద కాలంలో జెండర్ నిష్పత్తిలో నమోదైన పెరుగుదల 'సర్'తో తుడిచిపెట్టుకుపోయింది. ఈ తిరోగతి, రాజకీయ భాగస్వామ్యంలో మహిళలు సాధించిన పురోగతి పూర్తిగా నిరర్థకమైపోవడమే కాదూ?

బిహార్‌లో మహిళా ఓటర్ల నమోదులో అవకతవకలు జరిగాయని రెండో దశ 'సర్' సమాచారం ధ్రువీకరిస్తోంది. ఓటర్ల జాబితాలో జెండర్ నిష్పత్తి పడిపోయేందుకు 'సర్' దారితీసిందనేది స్పష్టం. 'సర్' ప్రక్రియ ప్రారంభం కావడానికి ముందు-- రెండో దశ ఆరు రాష్ట్రాల ఓటర్ల జాబితాలలో ప్రతి 1000 మంది పురుషులకు సగటున 979 మంది స్త్రీలు ఉన్నారు. వయోజన జనాభాలో మహిళాల వాటా 985. అంటే ఓటర్ల జాబితాలో స్త్రీల సంఖ్య కొంచెం తక్కువగా ఉన్నది. 'సర్' చూపిన ప్రభావం ఏమిటో చూద్దాం. ముసాయిదా ఓటర్ల జాబితాలో జెండర్ నిష్పత్తి 963కు తగ్గిపోయింది. అంటే ప్రతి 1000 మంది పురుష ఓటర్లకు 963 మంది స్త్రీ ఓటర్లు మాత్రమే ఉన్నారు. ఈ నిష్పత్తిని సంఖ్యల్లోకి మార్చితే 'తప్పిపోయిన మహిళా ఓటర్లు' అదనంగా 23 లక్షల మంది ఉన్నారని విశదమవుతుంది. మరింత స్పష్టంగా చెప్పాలంటే 'సర్' తొలగింపులు పురుష, మహిళా ఓటర్ల విషయంలో సమరీతిలో ఉన్నట్టయితే ముసాయిదా ఓటర్ల జాబితాలో మహిళా ఓటర్ల సంఖ్య 23 లక్షల మేరకు అధికంగా ఉండేది.ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లకు సంబంధించి జెండర్ వారీగా సమాచారం ఇంకా అందుబాటులో లేదు. ఆ రాష్ట్రాల సమాచారాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంటే 'తప్పిపోయిన మహిళా ఓటర్ల' సంఖ్య, బహుశా మరింత అధికంగా ఉంటుందనడంలో సందేహం లేదు. ఇవేగాక, రెండో దశ 'సర్' అమలయిన మిగతా రాష్ట్రాలలో తమిళనాడు, కేరళ కూడా ఉన్నాయి. జెండర్ నిష్పత్తి మెరుగ్గా ఉండే రాష్ట్రాలవి. అంతేకాదు, ఈ రెండు రాష్ట్రాలలోనూ ఓటర్ల జాబితాలో మహిళల సంఖ్య పురుషుల కంటే అధికంగా ఉండడం కూడా పరిపాటి. అయినా 'సర్' లెక్కల్లో ఈ రెండు రాష్ట్రాలలోనూ జెండర్ నిష్పత్తి తగ్గుదలకు దారితీసింది! ఆ తగ్గుదల తమిళనాడులో 2 పాయింట్లు (రెండు శాతాల మధ్య వ్యత్యాసం) గాను, కేరళలో 14 పాయింట్లుగాను ఉన్నది. ఇతర రాష్ట్రాలలో పరిస్థితి మరింత ఘోరంగా ఉన్నది. ఆ రాష్ట్రాలు ప్రతి ఒక్కదానిలోను సగటున జెండర్ నిష్పత్తి తగ్గుదల 15 పాయింట్ల కంటే ఎక్కువగా ఉన్నది! మరింత స్పష్టంగా చెప్పాలంటే 'సర్' ప్రక్రియ ఇప్పటికే గుజరాత్‌లో 6 లక్షల మంది మహిళలకు ఓటు హక్కు నిరాకరించింది. రాజస్థాన్, బెంగాల్లో ఓటుహక్కు తొలగింపునకు బాధితులైన మహిళల సంఖ్య అయిదు లక్షల పైచిలుకు చొప్పున ఉన్నది. మధ్యప్రదేశ్‌లో ఇంచుమించు అయిదు లక్షలమంది మహిళలకు ఓటుహక్కును నిరాకరించారు.

## 'నేను వైద్యుడిని కాదు..

### కానీ, సోషల్ డాక్టర్‌ను': సీఎం రేవంత్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం, వైద్యులు కలిసి పనిచేద్దామని సీఎం అన్నారు. నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ కోసం అందరూ కృషి చేయాలని కోరారు. లైఫ్ సైన్సెస్, ఫార్మా, హెల్త్ కేర్ అనుబంధ రంగాల్లో ఆవిష్కరణల కేంద్రంగా హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఆరోగ్య సంరక్షణలో ప్రపంచంలోనే అత్యుత్తమంగా తెలంగాణ ఉండాలని సీఎం ఆకాంక్షించారు.

## ఆ ఉద్యోగి సహజీవన భాగస్వామికీ పింఛను..

### పరిశీలించాలని కేంద్రానికి కోర్టు ఆదేశం

మొదటి పేజీ తరువాయి

పిటిషనర్ 40 ఏళ్లుగా ఒక మహిళతో సహజీవనం చేస్తున్నారు. వారికి సంతానం కూడా కలిగింది. ఈ బంధం ప్రారంభం కావడానికి ముందే అతడు తన భార్య నుంచి విడిగా ఉంటున్నారు. కానీ వారు చట్టబద్ధంగా విడాకులు మాత్రం తీసుకోలేదు. తన భార్య, కుమార్తెను నిర్లక్ష్యం చేస్తూ మరో మహిళతో కలిసి ఉన్నారంటూ 1990లో పిటిషనర్ శాఖాపరమైన దర్యాప్తును ఎదుర్కొన్నారు. దాంతో అతడికి నాలుగేళ్లపాటు జీతంలో కోతపడింది. తర్వాత మరోసారి 2011లో ఇలాంటి క్రమశిక్షణాచర్యలే ఎదురయ్యాయి. తన భాగస్వామి, పిల్లల కోసం దౌత్యపరమైన పాస్‌పోర్టుల విషయంలో తప్పుడు వివరాలు ఇచ్చారని ఉన్నతాధికారులు నివేదికలో వెల్లడించారు. దాంతో నెలవారీ పెన్షన్‌లో 50 శాతం, గ్రాట్యుటీ ప్రయోజనాల్లో కోతపడింది.

కుక్కలకు ఆహారం పెట్టేవారిపై దాడులు శాంతిభద్రతల సమస్యే

పిటిషనర్, ప్రభుత్వ వాదనలను పరిశీలించిన న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. తన భార్య తనతో కలిసి ఉండటం లేదనే విషయాన్ని, మరో మహిళతో సహజీవన బంధాన్ని అతడు దాచిపెట్టినట్టుగా వెల్లడికాలేదని పేర్కొంది. "రికార్డులు స్పష్టంగా ఉన్నాయి. పెన్షన్‌లో కోత పెట్టడంలో ఎలాంటి చట్టబద్ధత కనిపించడం లేదు. తన డిపార్ట్‌మెంట్‌ను మోసం చేయడం ద్వారా పాస్‌పోర్టులను పొందాలనే దురుద్దేశం అతడిలో కనిపించడం లేదు" అని కోర్టు పేర్కొంది. అలాగే పిటిషనర్ తన భాగస్వామి, పిల్లలను కుటుంబ పింఛనులో చేర్చాలంటూ చేసిన అభ్యర్థనను పరిశీలించాలని కేంద్రానికి ఉత్తర్వులు జారీచేసింది

## నీటి విషయంలో గొడవలు పడితే

## నష్టపోయేది తెలుగు ప్రజల

మొదటి పేజీ తరువాయి

అమరావతి: నీటి విషయంలో గొడవలు పడితే నష్టపోయేది తెలుగు ప్రజలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. రెండు తెలుగురాష్ట్రాలు బాగుండేలా చూడటం తప్పెలా అవుతుందని ప్రశ్నించారు. మిగులు జలాలను సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సీఎం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాయలసీమకు నీరందించామనటానికి పట్టిసీమ ప్రత్యక్ష ఉదాహరణ అని గుర్తుచేశారు. ఆ ప్రాజెక్టు ఫలితంగానే ఉద్యానరంగం అభివృద్ధి చెందిందన్నారు. పూర్తిచేయకుండా 2020లోనే నిలిపివేసిన రాయలసీమ లిఫ్ట్‌తో స్వార్థరాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కేవలం మట్టిపనులు చేసి రూ.900కోట్లు బిల్లులు చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యమని, నీటి విషయంలో రాజీపడేది లేదని మరోసారి స్పష్టం చేశారు.జగన్‌కు నాగరికత తెలిస్తే నదుల గురించి దుష్ప్రచారం చేయరని చంద్రబాబు అన్నారు. సింధు నాగరకత ఎలా వచ్చిందో అతను తెలుసుకుంటే మంచిదని హితవు పలికారు. దేశ రాజధాని దిల్లీ సహా ప్రధాన నగరాలు ఎక్కువగా నదీ తీరాల వెంబడి ఉండబట్టే అభివృద్ధి చెందాయని తెలిపారు. లండన్ సహా ప్రపంచంలోని ప్రముఖ నగరాలూ నదీతీర ప్రాంతాల్లోనే ఉన్నాయని వివరించారు. నదీ గర్భానికి.. నదీ పరివాహక ప్రాంతానికి తేడా తెలియకుండా వైకాపా నేతలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రజలు బుద్ధి చెప్పినా రాజధానిపై విషం చిమ్మటం మానట్లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. వచ్చే రెండేళ్లలో రాష్ట్రంలో నీటి కొరత లేకుండా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. నీటిని సద్వినియోగ చేసుకుంటున్నాం కాబట్టే రాయలసీమలో హార్టికల్చర్ అభివృద్ధి చెందిందన్నారు. దేశంలోనే ఉద్యాన రంగంలో మొదటి స్థానంలో ఉన్నాం.. రానున్న పదేళ్లలో ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానానికి వెళ్తామని పేర్కొన్నారు.

## పోలవరం-నల్లమల సాగర్‌కు

## నిధులివ్వండి: కేంద్రానికి పయ్యావుల వినతి

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: రాజధాని అమరావతి నిర్మాణం, నదుల అనుసంధానం, రాయలసీమ ప్రాంతీయ సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కోరారు. కేంద్ర ప్రీ బడ్జెట్ భేటీలో ఈ మేరకు పలు ప్రతిపాదనలను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు అందజేశారు. "విశాఖపట్నం ఆర్థిక ప్రాంతీయ అభివృద్ధి కేంద్రానికి కేంద్ర బడ్జెట్‌లో రూ.5 వేల కోట్లు కేటాయించాలి. నదుల అనుసంధానానికి చేయూత ఇవ్వడంతో పాటు, పోలవరం -నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టుకు ఆర్థికసాయం చేయండి. రాష్ట్రానికి అత్యధిక స్థాయిలో రెవెన్యూ గ్రాంటులు మంజూరు చేయాలి. సాస్కి, పూర్వోదయ పథకాల కింద నిధులు కేటాయించాలి.

2026 ఏప్రిల్ 1 నుంచి 16వ ఆర్థిక సంఘం సిఫార్సులు అమల్లోకి వస్తున్నందున అత్యధిక రెవెన్యూ గ్రాంట్లతో పాటు, భారీ మొత్తంలో పన్నుల పంపిణీ చేయాలి. సాస్కి పథకం కింద రాష్ట్రాల్లో మూల ధన పెట్టుబడులకు ప్రత్యేక సాయం చేయాలన్న కేంద్రం నిర్ణయం శుభ పరిణామం. ఈ పథకం కింద వచ్చే ఏడాది కూడా అధిక కేటాయింపులు కొనసాగించాలి. విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, జీవనోపాధి కల్పించే ప్రాజెక్టులకు అనుగుణంగా పూర్వోదయ మార్గదర్శక సూత్రాలను అమలు చేయాలి. వెనుకబడిన ప్రాంతాల ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీని అమలు చేయాలని రాష్ట్ర విభజన చట్టంలో సూచించారు. దీనిలో భాగంగా.. రాయలసీమ హార్టికల్చర్ అభివృద్ధి ప్రణాళికలు అమలు చేయాలి. వచ్చే మూడేళ్లలో రూ.41 వేల కోట్లతో రాయలసీమ ప్రాంతంలో సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు అమలు చేయడం వల్ల అది అంతర్జాతీయ హార్టి కల్చర్ కేంద్రంగా మారుతుంది.

గతేడాది కేంద్రం అందించిన రూ.15 వేల కోట్లతో అమరావతి నిర్మాణం తిరిగి ప్రారంభమైంది. కేంద్ర నిధులకు తోడు.. హడ్కో, నాఫెడ్ ఏజెన్సీల నుంచి లభించే నిధులు రెండో దశలో కూడా అందేందుకు తోడ్పాటు అందించాలి. పోలవరం – నల్లమల సాగర్ ప్రాజెక్టుకు వచ్చే బడ్జెట్‌లోనే నిధులు కేటాయించాలి. రాజస్థాన్‌లో 11 నదులను అనుసంధానం చేసే రూ.40 వేల కోట్ల ప్రాజెక్టును కేంద్రం చేపట్టింది. అదే తరహాలో.. కరవు పీడిత ప్రాంతాలకు తాగునీరు, పారిశ్రామిక అవసరాలను తీర్చేందుకు రూ.58,700 కోట్ల ప్రాథమిక అంచనాలతో చేపట్టే... పోలవరం -నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు కేంద్రం తోడ్పాటు అందించాలి" అని పయ్యావుల కేశవ్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో

## పోటీ చేస్తాం: జనసేన

మొదటి పేజీ తరువాయి

ఎన్నికలకు తక్కువ సమయం ఉన్నప్పటికీ సాధ్యమైనన్ని స్థానాల్లో తమ అభ్యర్థులను బరిలోకి దింపనున్నట్లు ప్రకటించింది. రాష్ట్రంలో సరికొత్త రాజకీయ వేదికకు బలమైన పునాది వేయడమే లక్ష్యంగా ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు పేర్కొంది. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న జనసైనికులు, వీర మహిళలు ఈ ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొని పార్టీ బలోపేతానికి తోడ్పడాలని జనసేన పార్టీ పిలుపు నిచ్చింది.

## ప్రయాణికుల రద్దీ..

మొదటి పేజీ తరువాయి

ఈ నెల 10, 11, 12, 17, 19 తేదీల్లో మధ్యాహ్నం 2.40 గంటలకు విజయవాడ నుంచి హైదరాబాద్‌కు ప్రత్యేక రైళ్లు

ఛైర్ కార్ బోగీల్లో ముందస్తు రిజర్వేషన్ చేసుకునే సదుపాయం కల్పించారు.

రిజర్వేషన్ చేసుకోని వారి కోసం రైలులో సగానికి పైగా జనరల్ బోగీల ఏర్పాటు

## కులమతాలకు

## అతీతంగా ఆలోచించాలి:

మొదటి పేజీ తరువాయి

కాకినాడ: ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తూర్పుగోదావరి జిల్లాలో పర్యటిస్తున్నారు. కాకినాడ రంగరాయ వైద్య కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. రాంకోసలో ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వైద్యులతో పవన్ ముఖాముఖి నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించాలని కోరారు. వైద్య నిపుణులు తమ సేవలు విస్తరించాలని సూచించారు. విద్యావంతులు కులమతాలకు అతీతంగా ఆలోచించాలని డిప్యూటీ సీఎం కోరారు. కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ఎంతో కృషి చేస్తున్నారంటూ పవన్ ప్రశంసించారు. వైద్యులు మానవతాదృక్పథంతో ప్రజా సేవ చేయాలని సూచించారు. డాక్టర్లు.. ఎంత బిజీగా ఉన్నా నెలలో ఒకసారైనా గిరిజన ప్రాంతాలకు వెళ్లాలన్నారు.

బ్రిడ్జిని పరిశీలించిన పవన్

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని గొల్లప్రోలు హౌసింగ్ కాలనీ వద్ద నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని శనివారం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరిశీలించారు. సుద్దగడ్డ కాలువపై నిర్మించిన వంతెన పనుల నాణ్యతను పరిశీలించి.. అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. సుద్దగడ్డ కాలువపై పవన్ ఆదేశాలతో రూ.3.05 కోట్ల అంచనా వ్యయంతో రోడ్లు భవనాల శాఖ ఈ వంతెన నిర్మించింది. 2024 సెప్టెంబర్‌లో ఉప ముఖ్యమంత్రి పిఠాపురం పర్యటనలో భాగంగా హౌసింగ్ కాలనీ సందర్శనకు వచ్చిన సందర్భంలో వరద ముంపులో ఉంది. పడవపై వెళ్లి కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలువకు వరద వచ్చిన ప్రతిసారి ముంపునకు గురవుతోందని, రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామని హౌసింగ్ కాలనీ వాసులు చెప్పారు. ఆ సందర్భంలో కాలువపై బ్రిడ్జి నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఆ మేరకు కార్యాచరణ రూపొందించి హామీ నెరవేర్చారు.

## మహిళా ఐఏఎస్‌పై

## దుష్ప్రచారం దురదృష్టకరం:

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: మంత్రులపై ఇటీవల వస్తున్న ఆరోపణల్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఖండించారు. ఓ మహిళా ఐఏఎస్‌పై దుష్ప్రచారం చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. కుటుంబాలను ఇబ్బంది పెట్టేలా రాతలు రాయొద్దని మంత్రి హితవు పలికారు. మంత్రి హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు.'నా జిల్లాలోనే కాదు.. చాలా జిల్లాల్లో కలెక్టర్ల బదిలీ జరిగింది. మంత్రులు, ఎమ్మెల్యేలకు తెలియకుండానే ఈ ప్రక్రియ జరుగుతుంది. అధికారుల మీద అభాండాలు వేయడం సరికాదు. రేటింగ్‌లు, వ్యూస్ కోసం అవాస్తవాలు రాయడం సరికాదు. ఛానళ్ల మధ్య పోటీ కోసం మహిళా అధికారులను ఇబ్బంది పెట్టొద్దు. మంత్రులపైనే కాదు.. సీఎంపైనా దుష్ప్రచారం చేస్తున్నారు' అని కోమటిరెడ్డి అన్నారు.

## ఘట్‌కేసర్‌లో రణరంగం..

మొదటి పేజీ తరువాయి

ఘట్ కేసర్: మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా ఘట్ కేసర్ రెవెన్యూ పరిధిలో ఏకశిలా వెంచర్‌లో మరోసారి ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసుల సమక్షంలోనే ఇరువర్గాల పరస్పర దాడులతో ఆ ప్రాంతం రణరంగంలా మారింది. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.గత కొన్నాళ్లుగా ఏకశిలా ప్లాట్ల యజమానులు, ఏకశిల భూములను కొనుగోలు చేసిన స్థిరాస్తి వ్యాపారి వెంకటేశ్ మధ్య గొడవలు జరుగుతున్నాయి. ప్లాట్ యజమానులను అక్కడికి వెళ్లనీయకుండా.. ఏకశిలా వెంచర్ చుట్టూ వెంకటేష్ అనుచరుల పహారా ఉండేది. ప్లాట్ల యాజమానులను భయభ్రాంతులకు గురిచేసి, దౌర్జన్యానికి దిగడంతో వెంకటేష్ అనుచరులపై పోచారం పోలీస్ స్టేషన్‌లో కేసులు కూడా నమోదయ్యాయి. కొంతకాలం పోచారం పోలీసులు ఏకశిలా వెంచర్ పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పికెటింగ్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఏకశిలా వెంచర్‌లో సర్వే కోసం వచ్చిన అధికారులను ప్లాట్ల యజమానులు అడ్డుకుని, ఆందోళనకు దిగారు. శనివారం ఏకశిలా ప్లాట్ల యజమానులు కొందరు అక్కడికి వెళ్లగా.. స్థిరాస్తి వ్యాపారి వెంకటేశ్ అనుచరులు వారిని అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. పరిస్థితి అదుపు చేసేందుకు వచ్చిన పోచారం పోలీసుల ఎదుటే ఇనుప రాడ్లతో దాడులకు పాల్పడ్డారు. ఈ దాడిలో నలుగురు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఇరువర్గాలు పోచారం, మేడిపల్లి పీఎస్‌లలో పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నాయి.

## పాలమూరుకు జాతీయ

## హోదా ఇవ్వాలి:

మొదటి పేజీ తరువాయి

"తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ఆవిష్కరించాం. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం. మౌలిక సదుపాయాల కల్పన కోసం జీఎస్‌డీపీలో పెట్టుబడి రేటును 37 శాతం నుంచి 50 శాతానికి పెంచాలి. రాష్ట్రాల ద్రవ్య లోటు పరిమితిని ఏడాదికి కనీసం 4 శాతానికి పెంచాలి. విద్య, వైద్య రంగాల కోసం సేకరించే వనరులను ఎఫ్ఆర్‌బీఎం నుంచి మినహాయించాలి. రాష్ట్రంలో వెయ్యికిపైగా కులాల వారీగా గురుకుల పాఠశాలలు ఉన్నాయి. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నాం. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, వైద్య కళాశాలలు కూడా ఏర్పాటు చేస్తున్నాం. ప్రస్తుతం సెస్‌లు, సర్‌ఛార్జీల వాటా కేంద్ర పన్ను రాబడిలో 20శాతానికి చేరింది. 15వ ఆర్థిక సంఘం 41 శాతం పన్ను బదిలీకి సిఫార్సు చేసినప్పటికీ 30 శాతమే అందుతోంది" అని భట్టి తెలిపారు.

ఇవి మంజూరు చేయండి..

"ప్రాంతీయ రింగ్ రోడ్ ప్రాజెక్టును తక్షణమే మంజూరు చేయాలని కోరుతున్నాం. హైదరాబాద్ మెట్రో రెండో దశపై త్వరగా నిర్ణయం తీసుకుని అనుమతులు ఇవ్వాలి. హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాలి. మిగిలిన జిల్లాల్లో కేంద్రీయ, జవహర్ నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని కోరాం. పెద్దపల్లి, వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెంలో విమానాశ్రయాలు మంజూరు చేయాలి. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును జాతీయ హోదా ఇవ్వాలి. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కోసం రూ.14,100 కోట్లు కేటాయించాలి. రేడియల్ రోడ్ల కోసం రూ.45 వేల కోట్లు, హైదరాబాద్ మురుగునీటి పారుదల ప్రణాళిక కోసం రూ.17,212 కోట్లు కేటాయించాలి" అని భట్టి విజ్ఞప్తి చేశారు. సహకార సమాఖ్య స్ఫూర్తితో ప్రతిపాదనలపై సానుకూలంగా పరిశీలిస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

# జిబిఆర్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి

**» ఆటపాటలతో అలరించిన విద్యార్థులు**

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకట రెడ్డి,అనపర్తి):**
సంక్రాంతి పండుగ మన సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీక.నాలుగు రోజుల్లో రానున్న సంక్రాంతి పండుగ విశిష్టతను తెలియజేసేందుకు విద్యార్థినీ విద్యార్థులతో అనపర్తి జిబిఆర్ హైస్కూల్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు.గోదావరి జిల్లాల్లో అసలు సిసలైన ఓణీ పరికిణీ తో విద్యార్థులు సందడి చేశారు. సంక్రాంతి సంబరాలు గోదావరి జిల్లాలో ఏ విధంగా ఉంటాయో ముందస్తు సంక్రాంతి సంబరాలతో



వెల్లడించారు.దీనిలో భాగంగా స్కూల్ ఆవరణలో చిన్నారి విద్యార్థులు,తల్లిదండ్రులతో సంక్రాంతి పండుగ తలపించింది.చిన్నారి బాలికలు రంగురంగుల పట్టు పరికిణిలతో సాంప్రదాయ వస్త్రధారణ తో ఆనందంగా గడపగా చిన్నారులు రకరకాల డ్రస్సులు, పంచె వంటి సంప్రదాయ దుస్తులు ధరించారు. విద్యార్థినులు వేచిన రంగవల్లులు విశేషంగా ఆకట్టుకున్నాయి. హై స్కూల్ ఆవరణలో డూడూ బసవన్న, ఎడ్లబండి, భోగిమంట,రంగుల రాట్నం, రంగవల్లులు, గొబ్బెమ్మలు వంటివి ఏర్పాటు చేసి పండుగ వాతావరణం ఉట్టిపడేలా చేశారు.విధ్యార్థులు పలు ఆటపాటలతో ఉర్రూతలూగించారు. పండగ వాతావరణం లో ఉల్లాసంగా ఉత్సాహంగా చిన్నారి బాలబాలికలు గడిపారు.ప్రస్తుత తరానికి తెలుగు సంస్కృతి,సాంప్రదాయాలను తెలియజేసేందుకు స్కూల్ యాజమాన్యం,ఉపాధ్యాయ బృందం, సిబ్బంది నిర్వహించిన వేడుకను తల్లిదండ్రులు కొనియాడారు.ఆటపాటల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

- **అయ్యవారిపల్లి గ్రామ సర్పంచ్ గౌటిక గోపాల్ రెడ్డి**
- **అయ్యవారిపల్లి గ్రామంలో ఘనంగా ఉచిత వైద్య శిబిరం**
- **ఏబీవీ హాస్పిటల్ వైద్య బృందం చేత వైద్య పరీక్షలు**





యాంత్రికమయమైన జీవన విధానంలో ప్రజలు ఎల్లప్పుడూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు చొరవ చూపాలని ఆరోగ్యమే మహాభాగ్యం అని చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ శారీరక వ్యాయామం తదితర జాగ్రత్తలు తీసుకోవాలని అయ్యవారిపల్లి గ్రామం సర్పంచ్ గోటిక గోపాల్ రెడ్డి సూచించారు. ఫరూక్ నగర్ మండలము అయ్యవారిపల్లి గ్రామ సర్పంచ్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం శనివారం నిర్వహించారు. ఏబీవీ హాస్పిటల్ ఆధ్వర్యంలో గ్రామంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఆరోగ్య శిబిరాన్ని సర్పంచ్ గోపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరికీ ఉచితంగా బిపి మరియు షుగర్ చెక్ చేయడమైనది. ఏబీవీ హాస్పిటల్ వైద్య బృందంచే (డా. ఆనంద్ కుమార్, మునీర్,అలేఖ్య) అందరికీ వైద్య సేవలు అందించడం జరిగింది. ఉచితంగా మందులు పంపిణీ చేయడం అయినది. అదేవిధంగా ఆసుపత్రికి సంబంధించి ప్రజలకు వైద్యానికి సంబంధించి గ్రామస్తులందరికీ ఉచితంగా హెల్త్ కార్డు ద్వారా ఏబీవీ హాస్పిటల్ లో తక్కువ ఖర్చుతో అన్ని వైద్య సేవలు అందించే విధంగా అందరికీ హెల్త్ కార్డు పంపిణీ చేయడం జరిగింది..

# క్లాట్ 2026 ర్యాంక్ సాధించిన ప్రజ్ఞ సరీన్

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకట రెడ్డి,అనపర్తి):**



నేషనల్ లా యూనివర్సిటీ క్లాట్ 2026 ఎంట్రన్స్ టెస్టులో జిబిఆర్ జూనియర్ కళాశాలలో సిఇసి రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఎమ్ ప్రజ్ఞ సరీన్ ఆల్ ఇండియా ర్యాంకు 6482, ఆల్ ఇండియా ఓబిసి ర్యాంకు 2857, జనరల్ కేటగిరి ఏపీ ర్యాంక్ 188, బీసీ -సి ఆంధ్ర ప్రదేశ్ ర్యాంకు 3 సాధించినట్టు ప్రిన్సిపల్ పిఆర్ఎల్ స్వామి తెలిపారు. ప్రజ్ఞ సరీన్ కు దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ వైజాగ్ లో సీట్ రిజర్వ్ చేయగా మార్చిలో ఇంటర్ పరీక్షలు పాసైన తర్వాత ఐదు సంవత్సరాల లా కోర్సులో ప్రవేశానికి అర్హురాలని ప్రిన్సిపల్ తెలిపారు.ప్రజ్ఞ సరీన్ ను జిబిఆర్ విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి ఆదిరెడ్డి(కొండబాబు),డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.పి అబ్బాయి రెడ్డి అభినందించారు.

# ఘనంగా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ పుట్టినరోజు వేడుకలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ జన్మదిన శుభసందర్భంగా అల్విన్ కాలనీ డివిజన్ కార్యాలయంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లతో కలిసి కేక్ కట్ చేసి యువనేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్లోని



జగద్గురు శ్రీ రవిదాస్ మహారాజ్ మందిరంలో సమగర మొచి సంగం సోదరుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి సంబరాలు జరిపారు. అనంతరం డివిజన్ పరిధిలోని సాయి నగర్ వెస్ట్ లోని శ్రీ రాజేశ్వరి ఓల్డేజ్ హోం లో కాలనీ వాసుల ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ధన్యవాదాలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కు చెందిన నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు వైభవాన్ని చాటేలా ఎర్రకోట ఖమ్మంలో 18న వందేళ్ల సభ

**- "కమ్యూనిజం అంతరించదు" అనే నినాదంతో తలపెట్టిన సభకు తరలివస్తున్న దేశదేశాల కమ్యూనిస్టులు**



తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్
కమ్యూనిస్టుల ఖిల్లా ఖమ్మం జిల్లా.. కార్మిక వర్గ రాజ్య ఏర్పాటు లక్ష్యంతో ఏర్పాటైన కమ్యూనిస్టు పార్టీ వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జనవరి 18న ఖమ్మం నడిబొడ్డులో ఎర్రజెండాలు పోటెత్తనున్నాయి. కమ్యూనిస్టు శ్రేణులు కదం తొక్కనున్నాయి. కమ్యూనిజం అజేయం అనే నినాదంతో సాగే ఈ మహాప్రదర్శనకు సకల సన్నాహాలు చేస్తున్నారు. శతవార్షికోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం హైదరాబాద్ లో జరిగిన ఎడిటర్లు, సీనియర్ జర్నలిస్టుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కీలక వివరాలను వెల్లడించారు. కమ్యూనిస్టులు అంతరించిపోతున్నారనే విమర్శలకు గట్టి సమాధానం ఇచ్చేలా, జనవరి 18న ఖమ్మంలో ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రకటించారు. సభను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించనున్నామన్నారు. ముఖ్య అతిథులుగా సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజాతో పాటు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్టీ జాతీయ నేతలు పాల్గొంటారని చెప్పారు. మత సామరస్య సందేశాన్ని చాటడానికి ఈ సభకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తున్నట్లు కూనంనేని వెల్లడించారు. ఈ వేడుకల్లో జాతీయ వామపక్ష పార్టీల నేతలతో పాటు 40 దేశాల ప్రతినిధులు కూడా పాల్గొంటారని పేర్కొన్నారు.

జనవరి 18న ఖమ్మంలో భారీ బహిరంగ సభ తర్వాత జనవరి 19 నుంచి మూడు రోజుల పాటు పార్టీ జాతీయ సమితీ సమావేశాలు జరుగుతాయి. ఈ సమావేశాలకు సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. బేబీ సహా వివిధ వామపక్షపార్టీల నాయకులు హాజరవుతున్నారు.
ఈ కార్యక్రమంలో సీపీఐ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె. నారాయణ మాట్లాడుతూ.. దేశ వనరులను కాపాడుతున్న త్యాగధనులను శత్రువులుగా చిత్రీకరిస్తూ, దోపిడీదారులను దేశభక్తులుగా ప్రచారం చేస్తున్నారని పాలకులపై విమర్శలు గుప్పించారు.

చారిత్రక పోరాటాల స్మరణ

సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి పార్టీ ప్రస్థానాన్ని గుర్తుచేస్తూ, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో సీపీఐ కీలక పాత్ర పోషించిందని, దాదాపు 3,500 గ్రామాలను విముక్తి చేసిందని కొనియాడారు.
దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన CPI స్వాతంత్ర్యానికి ముందే 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో ఏర్పాటైంది. పార్టీ వందేళ్లు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా, లక్షలాది మంది హాజరయ్యేలా ఖమ్మంలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నారని, సామాన్యుల




ప్రయోజనాలను విస్మరిస్తున్నారని ఆరోపించారు. నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు, ఎన్నికల విధానాలపై కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో కమ్యూనిస్టు పార్టీ సమరశీల శక్తిగా తయారు కావాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.
భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) వందేళ్ల చారిత్రక ప్రస్థానాన్ని పురస్కరించుకుని తెలంగాణలోని ఖమ్మం నగరం వేదికగా భారీ బహిరంగ సభను నిర్వహించ తలపెట్టింది. ఈ సభ ద్వారా కమ్యూనిస్టుల ఉనికిని, సిద్ధాంత బలాన్ని చాటి చెప్పాలని పార్టీ నిర్ణయించింది. ఈ ముగింపు సభ కేవలం తెలంగాణకు మాత్రమే పరిమితం కాకుండా, దేశవ్యాప్త ప్రాముఖ్యత సంతరించుకోనుంది. ఈ సభకు తెలంగాణ నలుమూలల నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్, తదితర పొరుగు రాష్ట్రాల నుంచి దాదాపు ఐదు లక్షల మంది తరలివస్తారని పార్టీ అంచనా వేస్తోంది. శత వార్షికోత్సవాల్లో భాగంగా ఇప్పటికే వివిధ జిల్లాల్లో అనేక కార్యక్రమాలు నిర్వహించింది. ఖమ్మం సభను వీటన్నింటికీ మకుటాయమానంగా తీర్చిదిద్దేందుకు స్థానిక నేతలు భారీగా సమీకరణలు చేస్తున్నారు.

# సంస్కృతి,సాంప్రదాయాల గొప్పతనం భావితరాలకు: ఎం.సత్యనారాయణ రెడ్డి

**- సమాజాన్ని ఐక్యంగా నిలబెట్టే శక్తిగా ఆచారాలు, విలువలు: ప్రిన్సిపల్ సతీష్ రెడ్డి**

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకట రెడ్డి, అనపర్తి):**
అనపర్తి ఎం.ఎన్.ఆర్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి వేడుక ఘనంగా నిర్వహించారు.కాలేజీ ప్రాంగణంలో పండుగ సంబరాలు ఉట్టిపడే విధంగా రంగురంగుల అలంకరణలు,సాంప్రదాయ వాతావరణంతో ప్రాంగణం అంతా పండుగ కళను సంతరించుకుంది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎం.ఎన్.ఆర్ విద్యాసంస్థల చైర్మన్ మల్లిడి అనంత సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తెలుగు ప్రజలు అనాదిగా జరుపుకుంటున్న పండుగల ప్రాముఖ్యతను, సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ అవగాహనా చేసుకుని,భారతీయ సంస్కృతి సంప్రదాయాల గొప్పతనాన్ని భావి తరాలకు అందించాలని కోరారు.కళాశాల ప్రిన్సిపాల్ తాడి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పండుగ వెనుక ఉన్న ఆచారాలు,విలువలు సమాజాన్ని ఐక్యంగా నిలబెట్టే శక్తిగా పనిచేస్తాయని తెలిపారు.ముఖ్యంగా సంక్రాంతి పండుగ రైతు సంస్కృతికి



ప్రతీకగా నిలుస్తుందని ప్రకృతితో మనిషి అనుబంధాన్ని చాటే పండుగగా సంక్రాంతి అని అభివర్ణించారు. విద్యార్థులు విద్యతో పాటు పండుగల విశిష్టత, సాంస్కృతిక , ఆధ్యాత్మిక ఆచారాలు, విలువల పట్ల ఆసక్తి కలిగి ఉండాలని సంప్రదాయాలు, సంస్కృతి మన వ్యక్తిత్వ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులతో గొబ్బెమ్మలు, పతంగులు ఎగురవేయడం, హరిదాసు వేషధారణ,కోడి పందెం, ముగ్గుల పోటీలు వంటి సాంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించగా అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి.సంప్రదాయ దుస్తులు ధరించిన



విద్యార్థుల ప్రదర్శనలు ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో సత్యభామ ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ మల్లిడి మాధవి లత, శ్రీ సాయి మాధవి డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్స్ తేతలి రామభద్రారెడ్డి, ఎన్.నవీన్, అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# 3000 కోట్ల ప్రభుత్వ భూమిని కాపాడిన హైడ్రా...

**- మియాపూర్లో హైడ్రా భారీ ఆపరేషన్....**
**- అక్రమార్కుల చర నుంచి రూ.3వేల కోట్ల భూమికి రక్షణ....**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి**
హైడ్రా పేరు చెప్తేనే అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదు అంటూ హైడ్రా గతంలోనే హెచ్చరికలు జారీ చేసింది... అది ప్రభుత్వం మీ అని తెలిపే వదిలి పెట్టేది లేదు అంటూ హెచ్చరించింది.. హైడ్రా రంగంలోకి దిగింది అంటేనే భూ కబ్జాదారుల కు వణుకు పుడుతుంది ...
అమ్మ హైడ్రా అన్న అంటూ పెంబులెత్తుతున్నారు...
రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ లో హైడ్రా భారీ ఆపరేషన్ నిర్వహించింది. రూ.3వేల కోట్లకుపైగా విలువ చేసే ప్రభుత్వ భూమిని అక్రమార్కుల చెర నుంచి విడిపించింది. మక్తా మహబూబ్ పేటలోని సర్వే నెంబరు 44లో తప్పుడు పత్రాలతో 43



ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.
159 సర్వే నెంబర్లోని భూమి పత్రాలతో సర్వే నెం.44లోని ప్రభుత్వ భూమిలో ఇప్పటికే ఎకరంన్నర వరకు ఇమ్రాన్ అనే వ్యక్తి కబ్జా చేయగా అతనిపై కేసు నమోదైంది. అలాగే మరో 5 ఎకరాలను కూడా ఆక్రమణల చెర నుంచి హైడ్రా విడిపించింది. మియాపూర్ - బాచుపల్లి ప్రధాన రహదారికి సమాంతరంగా చెరువు కట్టపై 200 మీటర్ల మేర మట్టి పోసి ఏర్పాటు చేసిన 18 షెట్టర్లను కూడా హైడ్రా



తొలగించింది. ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు పెద్ద ఎత్తున ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ఫిర్యాదుపై స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. సర్వే నెం.44లోని ప్రభుత్వ భూమిపై విచారణ జరిపించారు. అందులోని అక్రమ రిజిస్ట్రేషన్లపై ఆరా తీశారు. కబ్జాదారుల కన్ను ప్రభుత్వ భూమిపై పడిందని నిర్ధారించిన హైడ్రా అధికారులు.. సమగ్ర విచారణ జరిపి మక్తా మహబూబ్ పేటలోని ఆ భూమిని స్వాధీనం చేసుకొని చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు పెట్టారు.

# వికారాబాద్ లో సోమనాథ్ స్వాభిమాన్ ప్రత్యేక పూజలు

**తెలుగు వెలుగు: వికారాబాద్, జిల్లా ప్రతినిధి, జనవరి:10,**
సోమనాథ్ ఆలయంపై 1025లో జరిగిన దాడికి 2026 నాటికి 1000 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భం,గా, 1951లో డా.బాబు రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా ఆలయ పునర్నిర్మాణానికి 75 ఏళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో వికారాబాద్ మండల కేంద్రంలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో 'సోమనాథ్ స్వాభిమాన్ణ పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం వికారాబాద్ మండల బీజేపీ అధ్యక్షులు శివరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టీ.సదానంద రెడ్డి హాజరై పూజల్లో పాల్గొని మాట్లాడుతూ.. సోమనాథ్







ఆలయం భారత సంస్కృతి, ధర్మబలం, ఆత్మగౌరవానికి ప్రతీక అని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన 'సహస్ర సంకల్ప యాత్ర' దేశవ్యాప్తంగా ఈ చారిత్రక సందర్భానికి మరింత ప్రాధాన్యం చేకూరుస్తోందని అన్నారు. ఈ ప్రత్యేక పూజల్లో బీజేపీ నాయకులు ప్రశాంత్, సురేందర్ రెడ్డి, రామస్వామి, సంతోష్, రాజు, నర్సింలు, నరేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చేప చర్మంతో పెంపుడు కుక్కకు కొత్త జీవితం

**-విషపూరిత ఇన్ఫెక్షన్ తో యాభై శాతం చెడిపోయిన కుక్క చర్మానికి చేప చర్మంతో అంటుకట్టుట విజయవంతం**
**- పెట్స్ కేర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు డాక్టర్ వెంకట్ యాదవ్ వెల్లడి**




**తెలుగు వెలుగు, హైదరాబాద్,జనవరి 10:** తీవ్రమైన, విషపూరిత ఇన్ ఫెక్షన్ కారణంగా యాభై శాతం చెడిపోయిన కుక్క చర్మానికి చేప చర్మంతో అంటుకట్టుట విధానం విజయవంతంగా నిర్వహించడం ద్వారా కుక్కకు కొత్త జీవితాన్ని ఇచ్చినట్లు హైదరాబాద్ పెట్స్ కేర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు, చీఫ్ వెటర్నరీ డాక్టర్ వెంకట్ యాదవ్ చెప్పారు. ఈ చికిత్స భారతీయ పశువైద్యంలో ఒక నూతన ఆవిష్కరణ అని ఆయన పేర్కొన్నారు. ఇది అధునాతన జంతు సంరక్షణ వైద్యంలో ఒక పురోగతిని సూచిస్తుందని ఆయన తెలిపారు. హైదరాబాద్, బషీర్ బాగ్, దేశోద్ధారక భవన్ శనివారం జరిగిన మీడియా సమావేశంలో డాక్టర్ వెంకట్ యాదవ్ ఈ వినూత్న చికిత్స గురించి వివరించారు. విషపూరిత ఇన్ ఫెక్షన్ ఉన్న కుక్కకు ఇప్పటివరకు పశువైద్య విధానంలో అందుబాటులో ఉన్న చికిత్సను పరిమితంగా చేశారని, అయితే వినూత్నంగా అత్యాధునిక పునరుత్పత్తి పద్ధతులను అవలంభించి ప్రాసెస్ చేయబడిన చేప చర్మాన్ని కుక్కకు ఇన్ ఫెక్షన్ సోకిన చోట (అంటుకట్టే విధానంతో) అమర్చినట్లు వివరించారు. ఈ చికిత్స వైద్యాన్ని వేగవంతం చేయడంతో పాటు నొప్పిని తగ్గించి ఇన్ ఫెక్షన్ నివారిస్తుందని, తద్వారా సహజ కణజాల పునరుత్పత్తికి దోహదపడుతుందని అన్నారు. ఈ అరుదైన, సంక్లిష్టమైన చేప చర్మ అంటుకట్టుట విధానం పశువైద్య, వైద్య సంఘాల దృష్టిని ఆకర్షించిందన్నారు. చేప చర్మం అంటుకట్టుట కోసం ప్రత్యేకంగా క్రిమిరహితం చేసి జాగ్రత్తగా శుభ్రపరచడం, డీబ్రిడ్ తర్వాత కాలిన గాయాలపై అతికించామని తెలిపారు. సహజ కొల్లాజెన్, ఒమేగా కొవ్వు ఆమ్లాలు, బయో యాక్టివ్ సమ్మేళనాలతో సమృద్ధిగా ఉన్న ఈ చేప చర్మం తాత్కాలిక చర్మ ప్రత్యామ్నాయంగా పనిచేసిందని, ఇది సహజంగా గాయానికి అంటుకుని ఉంటుందని, తేమను తట్టుకుని వేగవంతమైన ఎపిథీలియలైజేషన్ ప్రోత్సహిస్తుందని డాక్టర్ వెంకట్ వివరించారు. ఈ విజయం ఒక విస్తృతమైన దూరదృష్టిని ప్రతిబింబిస్తుందని ఆయన నొక్కి చెప్పారు. అనేక సంవత్సరాలుగా పెట్స్ కేర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అధునాతన పశువైద్య చికిత్సలలో అగ్రగామిగా అవతరించడమే కాకుండా ఆవిష్కరణలు, క్లినికల్ ఎక్సలెన్స్ చేయడంలో ప్రసిద్ధి చెందిందన్నారు. హైరిస్క్ సర్జరీల నుండి క్రిటికల్ కేర్ వరకు, ప్రస్తుతం రీజెనరేటివ్ మెడిసిన్ వరకు పెట్స్ కేర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ భారతదేశంలో పెంపుడు జంతువుల ఆరోగ్య సంరక్షణ అవకాశాలను పెంచుతూనే ఉందన్నారు. సమావేశంలో ప్రభుత్వ వెటర్నరీ కళాశాల మాజీ ప్రిన్సిపల్, పశు వైద్యరంగంలో ప్రముఖులైన ప్రొఫెసర్ లక్ష్మణ్ మాట్లాడుతూ కుక్కకు చేప చర్మం అంటుకట్టుట విధానం పశువైద్య గాయాల చికిత్సలో 'గేమ్ ఛేంజర్' అని ప్రశంసించారు. విషపూరిత ఇన్ ఫెక్షన్ అరుదుగా కనిపించే జంతువులకు అంటుకట్టుట చికిత్సలో అద్భుతమైన వైద్య పురోగతి, మెరుగైన స్థాయిలో కోలుకోవడాన్ని గుర్తించినట్లు చెప్పారు. కుక్కకు చేప చర్మ అంటుకట్టుట చికిత్సను విజయవంతంగా నిర్వహించడం భారతదేశాన్ని అధునాతన పశువైద్య చికిత్స ప్రపంచపటంలో నిలుపుతుందన్నారు. పశువైద్య రంగంలో ఈ పురోగతి ఒక ప్రాణాన్ని కాపాడటమే కాకుండా ప్రపంచ స్థాయి పశువైద్యంలో కొత్త శకానికి నాంది పలికిందన్నారు.

పశువైద్య నిపుణులు డాక్టర్ షిరిన్ మాట్లాడుతూ కుక్కకు చేప చర్మం అంటుకట్టుట విధానం ద్వారా పశువైద్య శాస్త్రం సరిహద్దులను ముందుకు తీసుకెళ్లినందుకు, భారతీయ జంతు ఆరోగ్య సంరక్షణలో ప్రపంచ ఉత్తమ పద్ధతులను తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ చికిత్స ద్వారా జంతువులలో కాలిన గాయాలు, ఇన్ ఫెక్షన్ సంక్లిష్ట గాయాల కేసులకు సంరక్షణ ప్రమాణాలను పునర్ నిర్వచించవచ్చున్నారు. "పెంపుడు జంతువులు మానవుల మాదిరిగానే మెరుగైన వైద్యం, అర్హత కలిగినన్నారు. ఈ ప్రక్రియ కేవలం ఒక ప్రాణాన్ని కాపాడటమే కాకుండా భారతదేశంలో పశువైద్య వైద్యం కోసం కొత్త అవకాశాలను తెరిచారు" అని డాక్టర్ షిరీన్ పేర్కొన్నారు. ఈ చికిత్స పెట్స్ కేర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ యొక్క పెరుగుతున్న పాత్ర, ఆవిష్కరణ, పరిశోధన ఆధారిత సంరక్షణ మరియు క్లిష్టమైన వైద్య సవాళ్లను ఎదుర్కొంటున్న పెంపుడు జంతువుల ప్రేమికులకు ఆశా కేంద్రంగా నిలుస్తుందన్నారు.

# 17 సార్లు దాడులు జరిగినా ధర్మబలంతో మళ్లీ నిలిచిన సోమనాథ్ దేవాలయం!

**– గంగల రాధాకృష్ణ యాదవ్, రంగారెడ్డి జిల్లా అర్బన్, ఉపాధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ**





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి.** మహాశివుడి 12 జ్యోతిర్లింగ క్షత్రాల్లో మొట్టమొదటిదైన గుజరాత్ సోమ్ నాథ్ పై దాడి జరిగి ఏడు వెయ్యేళ్లు అవుతుంది. వెయ్యేళ్లుగా అనేక ఆటుపోట్లను ఎదుర్కొన్న ఈ మహిమాన్విత క్షత్రం భారత అధ్యాత్మికత, నాగరికత, వారసత్వ వైభవోపేతానికి సజీవ సాక్షగా నిలబడింది. అంతేకాదు, ఈ ఆలయ పునర్నిర్మాణం జరిగి 75 సంవత్సరాలు అవుతుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ ఏడాదిని 'సోమనాథ్ స్వాభిమాన పర్వం'గా ప్రకటించారు. ఈ నేపథ్యంలో మాధాపూర్ డివిజన్ పరిధిలోని ఇజ్జత్‌నగర్ కాలనీలోని శివాలయం, చందానాయక్ తండాలోని శివాలయం, అలాగే మాతృశ్రీ నగర్ టెంపుల్ పార్కులోని శివాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, ఆయా పూజా కార్యక్రమాలలో గంగల రాధాకృష్ణ యాదవ్, రంగారెడ్డి జిల్లా అర్బన్, ఉపాధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు గోలి వేణు గోపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, మహేందర్ యాదవ్ వైస్ ప్రెసిడెంట్ సుమన్ నాయక్, స్. టీ మోర్చా అధ్యక్షుడు శీను నాయక్, సెక్రటరీ సత్యనారాయణ, కోశాధికారి కుర్మయ్య, మహిళా నాయకులు భారతి, బాలమ్మ, నాయకులు కిరణ్ రెడ్డి, విజయ్ రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి నరేష్ రెడ్డి రంజిత్, అల్లాడి ప్రవీణ్, మల్లారెడ్డి
భారతీయ జనతా పార్టీ , డివిజన్-బూత్ స్థాయి నాయకులు
భక్తులతో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాలు భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించి, శివభక్తిని మరింత బలపరిచాయి.

# కెపిహెచ్బి కాలనీలో జనసేన పార్టీ విస్తృతస్థాయి సమావేశాలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి** తెలంగాణల జనసేన పార్టీని బలోపేతం చేసే దిశగా కీలక అడుగులు హైదరాబాద్ జిహెచ్ఎంసి కూకట్‌పల్లి నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో అడ్హాక్ కమిటీ సభ్యులకు శిక్షణ కార్యక్రమం కుకట్‌పల్లి ఎమ్మెల్యే పోటీ చేసిన అభ్యర్థి ప్రేమ్ కుమార్ తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజల్లో పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలను బలంగా తీసుకెళ్లే లక్ష్యంతో వీరమహిళ విభాగం, స్టూడెంట్ వింగ్, యూత్ వింగ్‌తో పాటు జీహెచ్ఎంసీ అడ్హాక్ కమిటీల ఏర్పాటు ప్రక్రియను పార్టీ వేగవంతంగా కొనసాగిస్తోంది. ఈ క్రమంలో భాగంగా శనివారం కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో అడ్హాక్ కమిటీ సభ్యులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పార్టీ సంస్థాగత నిర్మాణం, గ్రౌండ్ లెవల్‌లో చేయాల్సిన కార్యక్రమాలు, ప్రజలతో అనుసంధానం, రానున్న జీహెచ్ఎంసీ మున్సిపల్ ఎన్నికలకు పార్టీ ఎలా సిద్ధమవుతున్నది అనే అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ తప్పకుండా పోటీ చేస్తుందని రాష్ట్ర నాయకత్వం ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ఈ కార్యక్రమం తెలంగాణ జనసైనికుల్లో నూతన ఉత్సాహాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపింది. పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జనరల్ సెక్రటరీ శ్రీ రామ్ తల్లూరి, పార్టీ వైస్ ప్రెసిడెంట్ బి. మహేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జ్ ఎన్. శంకర్ గౌడ్, ప్రచార కార్యదర్శి ఆర్.కె. సాగర్, కుకట్‌పల్లి ఎమ్మెల్యే పోటీ చేసిన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాజలింగం, గ్రేటర్ జనరల్ సెక్రటరీ దామోదర్ రెడ్డి ఇతర రాష్ట్రాల నాయకులు పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. పార్టీ సిద్ధాంతాలు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని వారు సూచించారు. జనసేన పార్టీని ప్రజలకు మరింత దగ్గర చేయాలనే సంకల్పంతో ఈ తరహా శిక్షణా కార్యక్రమాలు కొనసాగుతాయని నాయకులు తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాటమే లక్ష్యంగా స్వచ్ఛమైన రాజకీయాలే ధ్యేయంగా జనసేన పార్టీ ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొని పార్టీలో అధికారికంగా చేరికలు జరిగాయి.

# డ్రగ్స్ నిషేధంపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన విద్యార్థి నాయకులపై కేసులు నమోదు చేయడం అన్యాయం...

**– బి.ఆర్.ఎస్. లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు సిందం శ్రీకాంత్**




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి** డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టడానికి, ప్రజల్లో అవగాహన పెంచే మంచి ఉద్దేశంతో బి ఆర్ ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో మియాపూర్ త్రివేణి స్కూల్ సమీపంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి అనుమతి లేనన్న నెపంతో కేసులు నమోదు చేయడం అత్యంత అన్యాయం ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని బి ఆర్ ఎస్ రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు సిందం శ్రీకాంత్ మండిపడ్డారు.
సామాజిక బాధ్యతతో, ప్రజల భవిష్యత్తు కోసం, యువత డ్రగ్స్ నుండి దూరంగా ఉండాలని చైతన్యం కల్పించినందుకు విద్యార్థి నాయకుడు రాజుపై కేసు నమోదు చేయడం దుర్మార్గం అని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మియాపూర్ పోలీస్ ఇన్స్పెక్టర్‌ను కలిసి వివరాలు తెలుసుకుని, రాజుకు కావలసిన న్యాయపరమైన సహాయం పార్టీ తరఫున అందిస్తామని ఆయన తెలిపారు.
ఒకవైపు ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలన పేరుతో కార్యక్రమాలు చేపడుతూనే మరోవైపు ప్రతిపక్ష పార్టీలు అదే లక్ష్యంతో చేసే కార్యక్రమాలను అడ్డుకోవడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని శ్రీకాంత్ వ్యాఖ్యానించారు. దీని వెనుక రాజకీయ కుట్ర ఉన్నట్లు కనిపిస్తుందని ఆయన ఆక్షేపించారు.
ఇటీవలి కాలంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినా సహించలేక తొలగించడం ఇప్పుడు విద్యార్థులపై కేసులు పెట్టడం ఇవన్నీ చౌకబారు రాజకీయాలే అని ఆయన ధ్వజమెత్తారు. ఇలాంటి చర్యలపై ప్రజలు రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో తప్పకుండా గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నవతారెడ్డి,కిరణ్ యాదవ్, వ్వాళ్ల హరీష్ రావు, పరునంది శ్రీకాంత్ ,నరేందర్ యాదవ్, మాజీద, వద్దే రాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి** నిజాంపేట్ మెయిన్ రోడ్ లోని ప్రభుత్వ పాఠశాలలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.రవికుమార్ యాదవ్ చేతుల మీదుగా తాత పేరు మీద ఉన్న సందయ్య మెమోరియల్ ట్రస్టు ద్వారా ఆల్ ఇన్ వన్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ టెన్త్ క్లాస్ చదువుతున్న విద్యార్థులకి చాలా ఉపయోగకరంగా ఉంటుంది కొన్ని వందల క్వశ్చన్సు ఆన్సర్స్ రూపొందించి ఎగ్జామ్ లో వచ్చే వాటికోసం అని ప్రిపేర్ చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హైదర్నగర్ డివిజన్లోని బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చైనీస్ మాంజా విక్రయం మరియు వినియోగంపై నిషేధం




**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి జనవరి 10** జహీరాబాద్ పట్టణ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతు రాబోయే సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకుని, ప్రజల భద్రత మరియు పర్యావరణ పరిరక్షణ కోసం చైనీస్ మాంజా విక్రయం మరియు వినియోగంపై నిషేదం. నిషేధిత వస్తువులు: నైలాన్, సింథటిక్ లేదా గ్లాస్ కోటింగ్ ఉన్న ఏ రకమైన మాంజా (చైనీస్ మాంజా) విక్రయించడం, నిల్వ చేయడం లేదా వాడటం పూర్తిగా నిషేధం, కేవలం సాధారణ నూలు దారాన్ని మాత్రమే గాలిపటాలు ఎగురవేయడానికి ఉపయోగించాలి. ఈ మాంజా చాలా పదునుగా ఉండటం వల్ల ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారికి,పక్షులు ఈ దారంలో చిక్కుకుని ప్రాణాలు కోల్పోతున్నాయి, చైనీస్ మాంజా విద్యుత్ వాహకంగా పనిచేస్తుంది కాబట్టి విద్యుత్ షాక్ తగిలే ప్రమాదం ఉంది. అందులో భాగంగ ఈ రోజు అనగా తేది :10.01.2026 నాడు జహీరాబాద్ డి యస్ పి సైదా నాయక్ గారి ఆదేశానుసారం జహీరాబాద్ సర్కిల్ సి ఐ శివలింగం.మరియు యస్ ఐ వినయ్ కుమార్ వారి సిబ్బంది తో కలిసి జహీరాబాద్ పట్టణ ప్రజలందరికీ చెప్పడం జరిగింది.

# 75 ప్రైవేట్ ట్రావెల్ బస్సులపై రవాణా శాఖ కేసులు




**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి వికారాబాద్:9,** 75 ప్రైవేట్ ట్రావెల్ బస్సులపై కేసులు నమోదు చేసినట్లు రవాణా శాఖ ప్రకటించింది. సంక్రాంతి పండుగ రద్దీ నేపథ్యంలో, రవాణా శాఖ ప్రైవేటు బస్సులపై ప్రత్యేక దృష్టి పెట్టి తనిఖీలు చేపట్టింది. జనవరి 7 నుంచి నేటి వరకు 75 ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై కేసులు నమోదు చేసినట్లు రవాణా శాఖ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. సరుకు రవాణా చేయడం, ప్రయాణికుల జాబితా లేక పోవడం, ట్రావెల్స్ బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ అందుబాటులో లేకపోవడం వంటి వివిధ ఉల్లంఘనల పై ఈ కేసులు నమోదు చేశారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో 8 ప్రత్యేక బృందాలు విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నాయి.

# అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు





**తెలుగు వెలుగు, హైదరాబాద్, జనవరి 10:** హైదరాబాద్, బొంతపల్లి లోని అవంతి ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో శనివారం సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. భారతీయ యోగా గురువు రవి శర్మ అఖిల, కళాశాల చైర్మన్ ముత్యం శెట్టి శ్రీనివాసరావు, కళాశాల ప్రెసిడెంట్ జ్ఞానేశ్వరి, కళాశాల ఎండీ శ్రావణ్ కుమార్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా భోగిమంటలు గంగిరెద్దుల విన్యాసాలు, రంగురంగుల ముగ్గులతో విద్యార్థులు సందడి చేశారు. కళాశాల ఆవరణలో సాంప్రదాయ వస్త్రాలంకరణతో వచ్చిన విద్యార్థినీ విద్యార్థులతో సంక్రాంతి పండగ వాతావరణం నెల్కొంది. కళాశాల హెచ్ఆర్ డైరెక్టర్ జయప్రద, సింగర్స్ ముదిరెడ్డి ఈశ్వర్, ప్రియదర్శిని, ప్రిన్సిపల్స్ శేష తల్ప సాయి, రాజ్ కమల్, పి ఆర్ ఓ శ్రీనివాస్, హెచ్వోడీస్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు-వెలుగు

ఆదివారం జనవరి 11, 2026

# చేప చర్మంతో పెంపుడు కుక్కకు కొత్త జీవితం

» విషపూరిత ఇన్ఫెక్షన్ తో యాభై శాతం చెడిపోయిన కుక్క చర్మానికి చేప చర్మంతో అంటుకట్టుట విజయవంతం

» పెట్స్ కేర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు డాక్టర్ వెంకట్ యాదవ్ వెల్లడి




**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 10**

తీవ్రమైన, విషపూరిత ఇన్ ఫెక్షన్ కారణంగా యాభై శాతం చెడిపోయిన కుక్క చర్మానికి చేప చర్మంతో అంటుకట్టుట విధానం విజయవంతంగా నిర్వహించడం ద్వారా కుక్కకు కొత్త జీవితాన్ని ఇచ్చినట్లు హైదరాబాద్ పెట్స్ కేర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు, చీఫ్ వెటర్నరీ డాక్టర్ వెంకట్ యాదవ్ చెప్పారు. ఈ చికిత్స భారతీయ పశు వైద్యంలో ఒక నూతన ఆవిష్కరణ అని ఆయన పేర్కొన్నారు. ఇది అధునాతన జంతు సంరక్షణ వైద్యంలో ఒక పురోగతిని సూచిస్తుందని ఆయన తెలిపారు. హైదరాబాద్, బషీర్ బాగ్, దేశోద్ధారక భవన్ శనివారం జరిగిన మీడియా సమావేశంలో డాక్టర్ వెంకట్ యాదవ్ ఈ వినూత్న చికిత్స గురించి వివరించారు. విషపూరిత ఇన్ ఫెక్షన్ ఉన్న కుక్కకు ఇప్పటివరకు పశువైద్య విధానంలో అందుబాటులో ఉన్న చికిత్సను పరిమితంగా చేశారని, అయితే వినూత్నంగా అత్యాధునిక పునరుత్పత్తి పద్ధతులను అవలంభించి ప్రాసెస్ చేయబడిన చేప చర్మాన్ని కుక్కకు ఇన్ ఫెక్షన్ సోకిన చోట (అంటుకట్టే విధానంతో) అమర్చినట్లు వివరించారు. ఈ చికిత్స వైద్యాన్ని వేగవంతం చేయడంతో పాటు నొప్పిని తగ్గించి ఇన్ ఫెక్షన్ నివారిస్తుందని, తద్వారా సహజ కణజాల పునరుత్పత్తికి దోహదపడుతుందని అన్నారు. ఈ అరుదైన, సంక్లిష్టమైన చేప చర్మ అంటుకట్టుట విధానం పశువైద్య, వైద్య సంఘాల దృష్టిని ఆకర్షించిందన్నారు. చేప చర్మం అంటుకట్టుట కోసం ప్రత్యేకంగా క్రిమిరహితం చేసి జాగ్రత్తగా శుభ్రపరచడం, డీబ్రిడ్ తర్వాత కాలిన గాయాలపై అతికించామని తెలిపారు. సహజ కొల్లాజెన్, ఒమేగా కొవ్వు ఆమ్లాలు, బయో యాక్టివ్ సమ్మేళనాలతో సమృద్ధిగా ఉన్న ఈ చేప చర్మం తాత్కాలిక చర్మ ప్రత్యామ్నాయంగా పనిచేసిందని, ఇది సహజంగా గాయానికి అంటుకుని ఉంటుందని, తేమను తట్టుకుని వేగవంతమైన ఎపిథీలియలైజేషన్ ప్రోత్సహిస్తుందని డాక్టర్ వెంకట్ వివరించారు. ఈ విజయం ఒక విస్తృతమైన దూరదృష్టిని ప్రతిబింబిస్తుందని ఆయన నొక్కి చెప్పారు. అనేక సంవత్సరాలుగా పెట్స్ కేర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అధునాతన పశువైద్య చికిత్సలలో అగ్రగామిగా అవతరించడమే కాకుండా ఆవిష్కరణలు, క్లినికల్ ఎక్సలెన్స్ చేయడంలో ప్రసిద్ధి చెందిందన్నారు. హైరిస్క్ సర్జరీల నుండి క్రిటికల్ కేర్ వరకు, ప్రస్తుతం రీజెనరేటివ్ మెడిసిన్ వరకు పెట్స్ కేర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ భారతదేశంలో పెంపుడు జంతువుల ఆరోగ్య సంరక్షణ అవకాశాలను పెంచుతూనే ఉందన్నారు. సమావేశంలో ప్రభుత్వ వెటర్నరీ కళాశాల మాజీ ప్రిన్సిపల్, పశువైద్యరంగంలో ప్రముఖులైన ప్రొఫెసర్ లక్ష్మణ్ మాట్లాడుతూ కుక్కకు చేప చర్మం అంటుకట్టుట విధానం పశువైద్య గాయాల చికిత్సలో 'గేమ్ ఛేంజర్' అని ప్రశంసించారు. విషపూరిత ఇన్ ఫెక్షన్ అరుదుగా కనిపించే జంతువులకు అంటుకట్టుట చికిత్సలో అద్భుతమైన వైద్య పురోగతి, మెరుగైన స్థాయిలో కోలుకోవడాన్ని గుర్తించినట్లు చెప్పారు. కుక్కకు చేప చర్మ అంటుకట్టుట చికిత్సను విజయవంతంగా నిర్వహించడం భారతదేశాన్ని అధునాతన పశువైద్య చికిత్స ప్రపంచపటంలో నిలుపుతుందన్నారు. పశువైద్య రంగంలో ఈ పురోగతి ఒక ప్రాణాన్ని కాపాడటమే కాకుండా ప్రపంచ స్థాయి పశువైద్యంలో కొత్త శకానికి నాంది పలికిందన్నారు. పశు వైద్య నిపుణులు డాక్టర్ షిరిన్ మాట్లాడుతూ.. కుక్కకు చేప చర్మం అంటుకట్టుట విధానం ద్వారా పశువైద్య శాస్త్రం సరిహద్దులను ముందుకు తీసుకెళ్లినందుకు, భారతీయ జంతు ఆరోగ్య సంరక్షణలో ప్రపంచ ఉత్తమ పద్ధతులను తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ చికిత్స ద్వారా జంతువులలో కాలిన గాయాలు, ఇన్ ఫెక్షన్ సంక్లిష్ట గాయాల కేసులకు సంరక్షణ ప్రమాణాలను పునర్ నిర్వచించవచ్చన్నారు. "పెంపుడు జంతువులు మానవుల మాదిరిగానే మెరుగైన వైద్యం, అర్హత కలిగినన్నారు. ఈ ప్రక్రియ కేవలం ఒక ప్రాణాన్ని కాపాడటమే కాకుండా భారతదేశంలో పశువైద్య వైద్యం కోసం కొత్త అవకాశాలను తెరిచారు" అని డాక్టర్ షిరీన్ పేర్కొన్నారు. ఈ చికిత్స పెట్స్ కేర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ యొక్క పెరుగుతున్న పాత్ర, ఆవిష్కరణ, పరిశోధన ఆధారిత సంరక్షణ మరియు క్లిష్టమైన వైద్య సవాళ్లను ఎదుర్కొంటున్న పెంపుడు జంతువుల ప్రేమికులకు ఆశా కేంద్రంగా నిలుస్తుందన్నారు.

# ప్రముఖ గాయకుడు ఏసుదాస్ జన్మదినం సందర్భంగా కూకట్పల్లిలో స్వరరాగ గంగా ప్రవాహమే కార్యక్రమం...

– ఏసుదాస్ తో పాటు పలు గీతాలను ఆలపించిన కళాకారులు...




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

ప్రముఖ గాయకుడు, గానగంధర్వుడు కె.జె. ఏసుదాసు జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం కూకట్‌పల్లిలో నిర్వహించిన 'స్వరరాగ గంగా ప్రవాహమే' పాటల కార్యక్రమం శ్రోతలను అలరించింది. అను సిస్టర్స్ , శ్రీ సుమధుర ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకను కూకట్పల్లిలోని ప్రేకాస స్టూడియోలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంతోష్ వేలు, వెంకట కిషన్ రావు, బీజేపీ నాయకుడు కె. దుర్గాప్రసాద్, ఎల్లం నాయుడు, నాగేశ్వరరావు, నర్సింగ్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఏసుదాసు తన అద్భుతమైన గాత్రంతో భారతీయ సినీ సంగీత ప్రపంచంలో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. ఏసుదాసు గతంలో పలు సినిమాల్లో పాడిన చిరస్మరణీయ గీతాలను గాయనీగాయకులు ఆలపించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాయకులు పి. అనురాధ, కె. శ్రీదేవి, వి. రేవతి, భీంరావు, కృష్ణ ప్రసాద్, శశికుమార్, మూర్తి వేదుల,మాన్సింగ్, కాశీ , శ్రీశైలం, సబిత, ప్రేమ్ సాగర్, తదితరులు తమ గాత్రంతో శ్రోతలను మంత్రముగ్ధులను చేశారు. ఈ కార్యక్రమంలో ఏసుదాసు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ వన దేవతల జాతరలను ఘనంగా నిర్వహించాలి

– జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి

– ప్రతీ జాతరకు ఒక తహసీల్దార్ ను ఇంచార్జ్ గా నియమించాలి



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 10**

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలో సమ్మక్క సారలమ్మ జాతరలను భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. శనివారం స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని రైతు వేదికలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలో జరగనున్న మినీ సమ్మక్క సారలమ్మ జాతరల ఏర్పాట్లు, తీసుకోవాల్సిన చర్యలపై వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా గార్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతర కమిటీ చైర్మన్లను, సర్పంచులను జాతరలో చేయాల్సిన ఏర్పాట్లను, తీసుకోవాల్సిన చర్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో 8ప్రాంతాలలో జరిగే సమ్మక్క సారలమ్మ వనదేవతల జాతరలను ఘనంగా నిర్వహించాలని అన్నారు.నియోజకవర్గ పరిధిలో జాతరల నిర్వహణకు 54లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. ప్రతీ జాతరకు తహసీల్దార్ ఇంచార్జ్ గా విద్యుత్, మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్, పోలీస్ శాఖల అధికారులతో పాటు జాతర కమిటీ చైర్మన్లు, సర్పంచులుతో కమిటీ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కమిటీ 12తేదీలోపు చేపట్టాల్సిన ఏర్పాట్లపై ప్రతిపాదనలు సిద్ధం చేసి 13వ తేదీన కలెక్టర్ గారికి అందించాలని సూచించారు. జాతరలో 24గంటలు విద్యుత్ ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాతర ప్రాంతాలలో పార్కింగ్, ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలని పోలీస్ అధికారులకు సూచించారు.

జనగామ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాతరలను నిర్వహించాలని అన్నారు. తహసీల్దార్, ఎంపిడివోలు ఇంచార్జ్ గా కమిటీలు 12వ తేదీలోగా ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. జాతర వద్దకు రోడ్డు ఫార్మేషన్, విద్యుత్, మిషన్ భగీరథ ద్వారా తాగు నీరు, పారిశుధ్యం వంటి వసతులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ, పోలీస్ శాఖలు సమర్థవంతంగా పని చేయాలని అన్నారు. ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా జాతరలను విజయవంతంగా నిర్వహించాలని ఇందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ.. భక్తుల భద్రత, సౌకర్యాలే ప్రధాన లక్ష్యంగా మినీ మేడారం జాతర ఏర్పాట్లు కొనసాగాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అధికారులకు సూచించారు. జాతర నిర్వహణలో ఎక్కడైనా లోటుపాట్లు ఉన్నట్లయితే వాటిని వెంటనే సరిదిద్దాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాతర కావడంతో, కేటాయించిన నిధులను సమర్థవంతంగా వినియోగించి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రత్యేకంగా శానిటేషన్, త్రాగునీరు, రహదారులు, విద్యుత్ సరఫరా వంటి మౌలిక సదుపాయాలపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని, వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి జాతరను అత్యంత వైభవంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఆర్డివో వెంకన్న, ఏసీపీ భీమ్ శర్మ, వివిధ శాఖల ఎస్సిలు, డీఈలు, ఏఈలు, సిఐలు, ఎస్సైలు, సర్పంచులు, జాతర కమిటీ చైర్మన్లు, నాయకులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సోమనాథ ఆలయ పునర్నిర్మాణానికి 75 ఏళ్లు...



– ఫతేనగర్ శివాలయాల్లో ప్రత్యేక పూజలు

– చేసిన బీజేపీ సీనియర్ నాయకులు

– కంచి మహేందర్

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

బాలానగర్ సోమనాథ ఆలయం విధ్వంసం అనంతరం పునర్నిర్మాణం జరిగి 75 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమనాథ ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ సూచన మేరకు ఫతేనగర్ ప్రాంతంలోని వివిధ శివాలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు ధార్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివునికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సోమనాథ ఆలయ చరిత్ర, దాని పునర్నిర్మాణ ప్రాముఖ్యతపై ఆలయ నిర్వాహకులు భక్తులకు వివరించారు. దేశ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవడంలో సోమనాథ ఆలయం ప్రతీకగా నిలిచిందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాల్లో భజనలు, హోమాలు నిర్వహించడంతో పాటు దేశ శ్రేయస్సు, ప్రజల శాంతి సౌభాగ్యాల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి.

# శ్రీనివాస రామానుజన్ ఒలింపియాడ్ స్కూల్‌లో.. అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు









» సంక్రాంతి వేడుకల ను ప్రారంభించిన ముఖ్య అతిథి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పాఠశాల అధినేత డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి

» రంగురంగుల అలంకరణతో సింగారించబడిన గంగిరెద్దుల ఆటపాటలు అలరించాయి

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 10**

హనుమకొండ పట్టణంలోని శ్రీనివాస రామానుజన్ ఒలింపియాడ్ స్కూల్ ప్రాంగణంలో శనివారం భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా సంక్రాంతి పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. భోగి మంటలు, రంగురంగుల ముగ్గుల పోటీలు, గొబ్బెమ్మల తయారీ, హరిదాసు పాటలు, గంగిరెద్దులాట ప్రదర్శనలతో పాఠశాల ప్రాంగణం పల్లె వాతావరణాన్ని తలపించింది. విద్యార్థులు గాలిపటాల ఎగురవేతలో ఉత్సాహంగా పాల్గొనగా, పొంగలి తయారీ, పిండి వంటల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే చిన్నారులకు భోగి పండ్ ఆశీర్వాదం కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అదే విధంగా రంగురంగుల అలంకరణతో సింగారించబడిన గంగిరెద్దులు పాఠశాల ప్రాంగణంలో చిన్నారులను, పెద్దలను ఆకట్టుకున్నాయి. గంగిరెద్దు నిర్వాహకులు సంప్రదాయ పాటలు పాడుతూ, ఆటలతో వినోదాన్ని పంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. భారతీయ పండుగలు పిల్లల్లో సంస్కృతి, క్రమశిక్షణ, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి వేడుకలు విద్యార్థుల సమగ్ర వికాసానికి ఎంతో దోహదపడతాయని అభినందించారు. పాఠశాల డైరెక్టర్ ముచ్చా రాజిరెడ్డి మాట్లాడుతూ.. సంక్రాంతి వంటి పండుగలు పిల్లల్లో మన సంప్రదాయాల పట్ల గౌరవభావాన్ని పెంపొందిస్తాయని, విద్యతో పాటు విలువలు, సంస్కారం అందించడమే శ్రీనివాస రామానుజన్ ఒలింపియాడ్ స్కూల్ లక్ష్యం" అని తెలిపారు..ఈ కార్యక్రమంలో కారస్పాండెంట్ అరుణ రాజిరెడ్డి పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించి, ఉపాధ్యాయులను అభినందించారు. అలాగే పాఠశాల తల్లిదండ్రుల శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని.విద్యార్థులను ప్రోత్సహించడంతో పాటు ఈ వేడుకలను విజయవంతం చేశారు..పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థుల సహకారంతో ఈ సంక్రాంతి సంబరాలు ఘనంగా ముగిశాయి.

# ఘనంగా కూకట్పల్లి పిఎన్ఎం స్కూల్ వార్షిక దినోత్సవ వేడుకలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్‌పల్లి పి.ఎన్.ఎమ్ హై స్కూల్ 52 వ వార్షికోత్సవ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుతో కలిసి పాల్గొన్నారు.



ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు స్కూల్ చైర్మన్ సిహెచ్ హనుమంతరావు కమిటీ సభ్యులతో కలిసి ముఖ్య అతిథి రఘునందన్ రావు గారికి ఘనంగా స్వాగతం పలకగా ఎన్.సి.సి విద్యార్థులు అతిథులకు గౌరవ వందనం చేశారు.

కార్యక్రమం ప్రారంభంలో వందేమాతరం గీతం రచించబడిన 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న అందరూ కలిసి వందేమాతరం గీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటుకున్నారు.అనంతరం అతిథులను వేదికపైకి ఆహ్వానించి, జ్యోతి ప్రజ్వలనతో అధికారికంగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వార్షికోత్సవ వేడుకలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజల సమక్షంలో ఉత్సాహంగా కొనసాగాయి.

# వరంగల్‌లో.. జల్సా-ఎ-తక్సీమ్- ఎ-ఇనామాత్





**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 10**

ఫజర్ నమాజ్‌ను నియమితంగా పాటించే విద్యార్థులను ప్రోత్సహించేందుకు బాజిమ్మే పబ్బండి- ఎ-నమాజ్-ఎ-ఫజర్ తలబా-ఎ-అహ్లే మొహల్లా ఆధ్వర్యంలో జల్సా-ఎ-తక్సీమ్-ఎ-ఇనామాత్ కార్యక్రమాన్ని శుక్రవారం మగ్రిబ్ నమాజ్ అనంతరం హన్మకొండ సుబేదారీలోని మస్జిద్-ఎ-ఖుర్ద్ (చోటి మసీదు) లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మౌలానా ముఫ్తీ ఉమర్ అబిదీన్ సాహబ్ ఖాస్మీ మదానీ, నైబ్ నాజిమ్ అల్-మహద్-ఉల్-ఆలీ అల్-ఇస్లామీ,హైదరాబాద్ పాల్గొని ప్రసంగించారు. ఫజర్ నమాజ్‌కు ప్రాముఖ్యతను వివరిస్తూ, యువత ఆధ్యాత్మిక జీవనంతో పాటు విద్యలోనూ ముందుకు సాగాలని సూచించారు.ఈ జల్సా హజ్రత్ మౌలానా ఫసియుద్దీన్ సాహబ్ ఖాస్మీ (నజీమ్, మదర్సా- ఎ-అరేబియా సిరాజ్-ఉల్- ఉలూమ్, వరంగల్) అధ్యక్షతన జరిగింది. కార్యక్రమాన్ని జనాబ్ మక్సూద్ అహ్మద్ ఖాన్ (సదర్, మస్జిద్-ఎ-ఖుర్ద్) పర్యవేక్షించగా,జనాబ్ హస్నుద్దీన్ సాహబ్ (కార్యదర్శి) నిర్వహించారు. ఈ సందర్భంగా మెహ్మాన్-ఎ-ఐజాజీగా మౌలానా సయ్యద్ అయ్యూబ్ సాహబ్ ఖాస్మీ,ముఫ్తీ జకారియా సాహబ్ ఖాస్మీ,మౌలానా మునావర్ హుస్సేన్ సాహబ్ ఖాస్మీతో పాటు డాక్టర్ ఇర్ఫాన్ ముజాహిద్,డా. అనీస్ సిద్ధిఖీ,షాహిద్ మసూద్, ముహమ్మద్ సిరాజ్, ముహమ్మద్ సర్దార్, కె. అజాజ్ సైరా సర్దార్, మహ్మద్ అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. ఫజర్ నమాజ్‌ను క్రమం తప్పకుండా ఆచరించిన తలబాలకు ఈ సందర్భంగా ఇనామాలు అందజేశారు. కార్యక్రమాన్ని అబ్దుల్ జలీల్ ఖాన్ మరియు చోటి మసీదు యూత్ కన్వీనర్లుగా సమర్థవంతంగా నిర్వహించారు.

# రామగుండంలో అభివృద్ధి కాదు అన్నీ కూల్చివేతలే..?

– దౌర్జన్య పాలన పోవాలంటే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి..
– రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కి 'కర్రు కాల్చి..వాత పెట్టాలి'
– బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి




**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 10:**
గత రెండేళ్ల కాలంలో రామగుండం నియోజకవర్గంలో అభివృద్ధి పూర్తిగా కుంటుబడిపోయిందని, స్థానిక ఎమ్మెల్యే దౌర్జన్య పాలన కొనసాగిస్తూ కూల్చివేతలు పాలన సాగిస్తున్నారని వ్యాల్ల హరీష్ రెడ్డి ఆరోపించారు. శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్ రెడ్డి మాట్లాడారు. గత రెండేళ్లలో అక్రమంగా కూల్చివేతలు దౌర్జన్య పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పై విమర్శలు చేశారు. ఇక్కడ మాస్టర్ ప్లాన్ ఉండదు, ప్రజాభిప్రాయ సేకరణ అసలే ఉండదు, అర్ధరాత్రి బుల్డోజర్లు ఇండ్ల పైకి వచ్చి అక్రమంగా కూల్చివేతలు మాత్రం చేస్తారు. ప్రశ్నిస్తే దౌర్జన్యం చేయడం.. దేశంలో ఎక్కడ లేని విధంగా 46 మైసమ్మ గుళ్ళు కూల్చి తీవ్ర పాపం మూటగట్టుకున్నారని, ప్రజాస్వామ్యం అంటే ఇదేనా అని ప్రశ్నిస్తే సొంత నిధులు 20 కోట్ల రూపాయలతో హనుమాన్ గుడి కట్టిస్తున్నామని ప్రగల్భాలు పల్లిస్తారు. తన వ్యక్తులతో ప్రశ్నించిన వారిపై దూషిస్తారు. ఇదేనా ప్రజా పాలన అంటూ హరీష్ రెడ్డి ప్రశ్నించారు. ఇక్కడ మున్సిపల్ అధికారులు కాంగ్రెస్ పార్టీ వారు చెప్పిందే తడవుగా కూల్చివేతలు చేస్తున్నారని ప్రజలకు వివరణ ఇచ్చేందుకు సంబంధిత అధికారులకు మొఖం లేదన్నారు. గత రెండేళ్లుగా కూల్చివేతలు దౌర్జన్యాలు కొనసాగిస్తున్న అధికారులు మాత్రం నోరు మెదపడం లేదన్నారు. ఎన్నికలలో సింగరేణి కార్మికులకు ఎమ్మెల్యే ఇచ్చిన హామీలు అమలుపరచడం లేదని సొంతింటి కల నెరవేరుస్తానని ఇంతవరకు పట్టించుకోవడంలేదని మారుపేర్ల సమస్యలు పరిష్కరించక పోవడం, కారుణ్య నియామకపు డిపెండెంట్ మెడికల్ బోర్డు నిర్వహణ విషయాలపై ఎమ్మెల్యే నిర్లక్ష్య ధోరణి వ్యవహరించడం కార్మికుల ఉసురు తాకుతుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే చేస్తున్న అక్రమ బూడిద దందాతో వందలకోట్ల దనార్ధన తీరు, స్థానిక ప్రజల ఉపాధిని కొల్లగొడుతున్న వ్యవహారాన్ని, పోలీసులను అడ్డుపెట్టుకొని చేస్తున్న ఎమ్మెల్యే అరాచకాన్ని రాష్ట్ర రాజధాని హైదరాబాద్, దేశ రాజధాని న్యూఢిల్లీలో ఆందోళనలతో ఎండగడతామని స్పష్టం చేశారు. 2023లో రామగుండంలో ఐటీ టవర్కు 25 కోట్ల రూపాయలు నిధులు అప్పటి ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ మంజూరు చేశారని, ఆ నిధులు ఎక్కడికి పోయాయో ఎమ్మెల్యే తెలుపాలని అన్నారు. గత రెండేళ్లలో రామగుండంలో ఒక్క ఉద్యోగం కూడా రాలేదని, అభివృద్ధి చేస్తున్నామని, కూల్చివేతలతో ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. లక్ష్మి నగర్ లో ఒక్కో వ్యాపారికి కనీసం ఐదు లక్షల రూపాయలు నష్టం జరిగిందని ఇదేనా అభివృద్ధి అంటే అని ప్రశ్నించారు. 15 వేల పొట్ల రూపాయలతో పవర్ ప్రాజెక్టులు తీసుకొస్తామని ప్రగల్భాలు చెబుతున్నారని ఎంతమందికి ఉద్యోగాలు కల్పిస్తారు తెలుపాలని కాలుష్య నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు వివరించాలని అలా కాకుండా వేలకోట్ల రూపాయలు అంటూ ప్రచారంతో పబ్బం గడుపుకోవడం ఆక్షపనీయమని అన్నారు. ఇప్పటికే పారిశ్రామిక ప్రాంతంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా కాలుష్య కోరల్లో చిక్కుకుందని రోజు సగటున ఐదు నుంచి పదిమంది గుండెపోటు, ఊపిరితిత్తులు, క్యాన్సర్, కిడ్నీ సంబంధిత వ్యాధులతో చనిపోతున్నారని ప్రజలను రక్షించుకునేందుకు కాలుష్య నివారణకు చేస్తున్న చర్యలు ఎమ్మెల్యే వివరించాలని పేర్కొన్నారు. పోలీసులు అంతర్గాం పాలకుర్తి మండలాల గ్రామాల్లో ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నారని ఎమ్మెల్యే సతీమణి ఏ అధికారిక హోదా లో ఉంది అని పోలీసులు ఎస్కార్ట్ గా వ్యవహరిస్తున్నారని హరీష్ రెడ్డి ప్రశ్నించారు. రామగుండంలో రెండేళ్ల కాంగ్రెస్ కూల్చివేతల దౌర్జన్య పాలనను నిరసిస్తూ.. ఎమ్మెల్యే ఆగడాలను అంతమొందించేందుకు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ అభ్యర్థులను గెలిపించి మేయర్ సీటు కైవసం చేసుకోవాలని, ప్రజలు ధైర్యంగా ఎన్నికల్లో పాల్గొనాలని హరీష్ రెడ్డి పిలుపునిచ్చారు. మాజీ కో ఆప్షన్ మెంబర్ తస్లీమా భాను, మాజీ కార్పొరేటర్లు అయిత శివ, అడ్డాల గట్టయ్య, రవి నాయక్, బొబ్బిలి సతీష్, బక్కి కిషన్, మాజీ కౌన్సిలర్ కృష్ణస్వామి, బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జహీద్ పాషా, మాజీ ఉప సర్పంచ్ నర్సింగ్, మాజీ ఎంపిటీసి శ్రీనివాస్ మహిళ ఉద్యమకారిణి అనుముల కళావతి, పరుశ స్వాతి, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మెరుగు చంద్రమౌళి, పోలాడి శ్రీనివాసరావు, కొండ సురేష్, పోయిల రవి, అల్లి గణేష్, శ్రీహరి, బోట్ల పోషం, రవి శంకర్, రొడ్డ సంపత్, మోబిన్, రహమాన్, అజార్, గొర్రె నర్సింగ్, గొర్రె శంకర్, అత్తరుదిన్,ఉదయ్, గోలి ప్రకాష్, కడర్ల శ్రీధర్, అనిల్, అంజయ్య, షరీఫ్,యాదగిరి, చందపాషా, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పత్రికా రంగానికి, జర్నలిస్టుల సంక్షమానికి ఎనలేని సేవలు చేసిన వ్యక్తి టీకే లక్ష్మణరావు

-- టిడబ్ల్యూజేఎఫ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మిట్టపల్లి మధు



**తెలుగు వెలుగు ప్రతినిధి మంచిర్యాల, జనవరి 10:**
పత్రికా రంగానికి, జర్నలిస్టుల హక్కులు--సంక్షమానికి జీవితాంతం అంకితభావంతో సేవలందించిన సీనియర్ జర్నలిస్టు టీకే లక్ష్మణరావు చేసిన సేవలు మరువలేనివని టిడబ్ల్యూజేఎఫ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మిట్టపల్లి మధు అన్నారు. ఆయన మరణం జర్నలిస్టు సమాజానికి తీరని లోటని పేర్కొన్నారు.
శనివారం జిల్లా కేంద్రంలోని మాక్రో డాట్ కాం కార్యాలయంలో టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన టీకే లక్ష్మణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.సంతాప సభలో మిట్టపల్లి మధు మాట్లాడుతూ, టీకే లక్ష్మణరావు నాలుగు దశాబ్దాలకు పైగా పలు ప్రముఖ పత్రికల్లో పనిచేస్తూ నిజాయితీతో కూడిన జర్నలిజానికి ప్రతీకగా నిలిచారని కొనియాడారు. వార్తల సేకరణలో నిబద్ధత, ప్రజాసమస్యలపై స్పందించే తత్వం, వృత్తిపట్ల ఉన్న అంకితభావం ఆయనను ప్రత్యేకంగా నిలిపాయని అన్నారు.పత్రికా రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించడమే కాకుండా, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ముందుండే వ్యక్తిగా లక్ష్మణరావు సేవలందించారని తెలిపారు. జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడుతూ, యువ జర్నలిస్టులకు మార్గనిర్దేశం చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఆయన ఇచ్చిన ప్రోత్సాహం, సలహాలు ఎంతోమంది జర్నలిస్టులకు వృత్తిలో నిలబడేందుకు దోహదపడ్డాయని గుర్తు చేశారు.నిజాయితీ, నిస్వార్థత, ధైర్యంతో జర్నలిజం చేసిన వ్యక్తిగా టీకే లక్ష్మణరావు భవిష్యత్ తరాల జర్నలిస్టులకు ఆదర్శంగా నిలుస్తారని మిట్టపల్లి మధు అన్నారు. పత్రికా రంగం కోసం, జర్నలిస్టుల సంక్షమం కోసం ఆయన చేసిన సేవలను ఎప్పటికీ స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.
ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ కోశాధికారి సబ్బని భాస్కర్ మాట్లాడుతూ, లక్ష్మణరావు జర్నలిస్టు సమాజానికి ఒక పెద్ద దిక్సూచి లాంటి వారని పేర్కొన్నారు. జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎస్. శ్రీనాథ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మడ్డి వేణుగోపాల్ మాట్లాడుతూ, ఆయన లేని లోటు ఎప్పటికీ తీరదని, జర్నలిస్టుల సమస్యలపై ఆయన చూపిన చొరవ చిరస్మరణీయమని అన్నారు.
ఈ సంతాప సభలో టిడబ్ల్యూజేఎఫ్ సభ్యులు నెల్లూరు శ్రీనాథ్, దాసరి సుధాకర్, వలస మణిరాజ్, నౌండ్ల సతీష్, కొడం రవీందర్ తదితరులు పాల్గొని టీకే లక్ష్మణరావుకు ఘన నివాళులు అర్పించారు.

# అమృతేశ్వరాలయంలో పూజలు నిర్వహించిన జాడి బాల్రెడ్డి



**తెలుగు వెలుగు కరీంనగర్ జనవరి 10**
రేకుర్తి 19వ డివిజన్ అమృతేశ్వర ఆలయంలో రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు బీజేపీ పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాలారెడ్డి ఆధ్వర్యంలో హర హర మహాదేవ శివలింగానికి పాలాభిషేకం అర్చన నిర్వహించారు .గజని మహమ్మద్ 1026 సంవత్సరంలో సోమనాథ్ ఆలయం చిహ్నంపై దండయాత్ర చేసి 1000 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా 1000 సంవత్సరాలుగా సహనాన్ని పునర్జీవనాన్ని నిరంతరం ఒకేలా ఉండడాన్ని గుర్తుగా శనివారం సోమనాథ్ స్వామి స్వాభిమానపర్వంగా జరుపుకుంటున్నారని అన్నారు. 1951 మే 11 అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ సోమనాథ్ ఆలయాన్ని భక్తుల కోసం తెరిచారనీ ,ఇట్టి సందర్భంగా శివలింగానికి అర్చన పాలాభిషేకం నిర్వహించామని అన్నారు. మహాదేవుడు భారతదేశ ప్రజలను ప్రపంచంలోని ప్రజలను నిరంతరం కాపాడుతున్నాడని మానవులు చేసే ప్రతి పనిని గమనిస్తున్నారని మానవులు వారి యొక్క కర్మ ఫలాలను అనుభవిస్తారని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొండపల్లి సతీష్, జిల్లా అధికార ప్రతినిధి సంకటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నాల రాము, గోదరి నరేష్, గంట్ల నరసింహారెడ్డి, నాంపల్లి శంకర్, ప్రతాప్ రెడ్డి, రాపెల్లి సంపత్, దుర్గం మోహన్, కిషన్, కుమార్ తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీకి శ్రీమంతం



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 10:**
గోదావరిఖని ఇందిరానగర్ లోని అంగన్వాడీ కేంద్రం 1 శనివారం కమ్యూనిటీ బేస్డ ఈవెంట్ లో భాగంగా ఇందిరానగర్ కు చెందిన గర్భిణీకి శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పిల్లలకు పండుగల గురించి అవగాహన కల్పించేందుకు సంక్రాంతి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రజిత, ఆయా అరుణ, కాలనీవాసులు, పిల్లల తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

# సేవకుడిగా పనిచేసే అవకాశం ఇవ్వాలి కాంగ్రెస్ జడ్పిటిసి అభ్యర్థిగా నీరుడి ప్రభాకర్ వినతి





**వెల్దుర్తి, జనవరి 10 (తెలుగు వెలుగు):**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం అందుగులపల్లి గ్రామానికి చెందిన యువకుడు, రాజకీయ అనుభవం కలిగిన ఉత్సాహవంతుడు నీరుడి ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని మండల ఓటర్లను కోరారు. పాలకుడిగా కాకుండా సేవకుడిగా పని చేస్తానని ఆయన స్పష్టం చేశారు.
తెలుగు వెలుగు వెల్దుర్తి--మాసాయిపేట ప్రతినిధితో చరవాణి ద్వారా మాట్లాడిన ఆయన ముందుగా మండల ప్రజలకు హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. తాను చిన్ననాటి నుంచే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలపై అభిమానంతో పెరిగి, ఓటు హక్కు వచ్చిన నాటి నుంచి పార్టీ కార్యకర్తగా నిరంతరం పనిచేస్తున్నానని తెలిపారు.
రాష్ట్రంలో జరిగిన ప్రతి ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి, పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేశానని చెప్పారు. గత సర్పంచ్ ఎన్నికల్లో అందుగులపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం క్షేత్రస్థాయిలో పనిచేసి, మంచి మెజారిటీ సాధించడంలో తనవంతు పాత్ర పోషించానని వివరించారు.
తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో రానున్న రోజుల్లో జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు జరగనున్నాయని ఆయన గుర్తుచేశారు. వెల్దుర్తి మండల జడ్పిటిసి స్థానం మహిళా రిజర్వేషన్ కావడంతో తన భార్య వసంతను కాంగ్రెస్ పార్టీ తరఫున అభ్యర్థిగా నిలబెట్టాలని ఆకాంక్షస్తున్నట్లు తెలిపారు.
ఈ సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నేత హనుమన్నగారి నరేందర్ రెడ్డి, వెల్దుర్తి మండల మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి తదితరుల ఆశీర్వాదం తనకు అవసరమని పేర్కొన్నారు.
అలాగే మాజీ ఎంపిటిసీలు, మాజీ సర్పంచులు, మాజీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, ప్రస్తుత సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దల అండదండలు లభిస్తే జడ్పిటిసి ఎన్నికల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.
వెల్దుర్తి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. జడ్పిటిసిగా గెలిపిస్తే మండలానికి అవసరమైన నిధులు తీసుకువచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని చెప్పారు. మండల కేంద్రాన్ని మెదక్ జిల్లాలోనే కాకుండా తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శ మండలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.
రాబోయే జనరల్ ఎన్నికల్లో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు కోసం మరింత ఉత్సాహంతో పనిచేస్తానని, మండల పరిధిలోని ప్రతి గ్రామంలో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పార్టీని మరింత బలోపేతం చేస్తానని తెలిపారు.రానున్న జడ్పిటిసి ఎన్నికల్లో తన అభ్యర్థనను పరిశీలించి అవకాశం ఇవ్వాలని, ప్రజాసేవ చేసే అవకాశం కల్పించాలని వెల్దుర్తి మండల ఓటర్లను నీరుడి ప్రభాకర్ పత్రిక ముఖంగా విజ్ఞప్తి చేశారు.

# పురుషులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 10:**



మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విధంగా ఆర్టీసీ బస్సులో రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు సౌకర్యం కల్పించారో అదేవిధంగా పురుషులకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల సమయంలో మహిళలతో పాటు పురుషులు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడం జరిగిందని తెలిపారు. మహిళలకు ఏ ప్రతిపాదన మీద ఆర్టీసీలో ఉచిత బస్సు సౌకర్యం కల్పించారో అదే ప్రతిపాదనపై పురుషులకు కూడా ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి మహిళలు మాత్రమే ఓట్లు వేయలేదని పురుషులు కూడా కాంగ్రెస్ పార్టీ ఓట్లు వేసి గెలిపించాలని అన్నారు. మహిళలకు ఒకలాగా పురుషులకు మరో లాగా చూడటం ప్రభుత్వానికి సరికాదన్నారు. పురుషులకు సమానత్వం అంటే మహిళకు మాత్రమే ఉచిత బస్సు సౌకర్యాలు కల్పించడమేనా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మహిళలకు ఏ విధంగా ఉచిత బస్సు సౌకర్యం కల్పించారు పురుషులకు అదే విధంగా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని సురభి శ్రీధర్ కోరారు.

# పేదల ఆకలి తీర్చడానికి మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ అహర్నిశలు కృషి

– దాతల సహకారంతో 1724 రోజులుగా పేదలకు అన్నదానం

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**



పేదల అన్నార్థుల ఆకలి తీర్చడానికి మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు అహర్నిశలు కృషి చేస్తున్నారు. 1724 రోజులుగా దాతల సహకారంతో నిరంతర అన్నదాన కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల గుండెల్లో నిలిచిపోతున్నారు. శనివారం వేములవాడ పట్టణంలోని రాజన్న, భీమేశ్వర ఆలయాల పరిసరాల్లో పేదలకు అన్నదానం చేశారు. పేదలకు అన్నార్తులకు ఒక్కపూటైనా భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని 92469 39388 నంబరుకు సంప్రదించాలని, ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు పాత సంతోష్, పొలాస రాజేందర్, తదితరులున్నారు.

తెలుగు-వెలుగు
ఆదివారం జనవరి 11, 2026

# ఎన్టిపిసిలో విశ్వ హిందీ దినోత్సవం

**తెలుగు వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్(రామగుండం), జనవరి 10 :**



విశ్వ హిందీ దినోత్సవం సందర్భంగా రామగుండం ఎన్‌టిపిసిలో హిందీ వర్క్‌షాప్‌ను శనివారం నిర్వహించారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ, అధికార భాషా విభాగం కన్సల్టెంట్ హిందీ భాష వినియోగంపై అవగాహన కల్పించారు. స్థానిక జర్నలిస్టులకు కూడా అవగాహన కల్పించారు. ఇందులో హిందీని సమర్ధవంతంగా ఉపయోగించడం, మీడియాలో దాని పాత్రపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమానికి హెచ్‌ఆర్ ఎంజీఎం బిజోయ్ కుమార్ సిక్దార్ హాజరయ్యారు. రెండవ సెషన్‌ను ఎన్‌టిపిసి రామగుండం ఉద్యోగుల కోసం ఈడీ చందన్ కుమార్ సమంత సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారిక, సాంకేతిక పనులలో హిందీని ఆచరణాత్మకంగా ఉపయోగించడంపై అవగాహన కల్పించారు.

# విజ్ఞాన్ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

**తెలుగు వెలుగు కరీంనగర్ జనవరి 10**




కరీంనగర్ లోని విద్యానగర్, విజ్ఞాన్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సంక్రాంతి వేడుకను నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలో విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు. పాఠశాలలో భోగిమంటలు కాల్చడం, పాలు పొంగియ్యడం, సాంప్రదాయకరమైన నృత్య, గానాలు, గాలిపటాలు ఎగురవేయడం జరిగింది. విద్యార్థుల గోదాదేవి, వెంకటేశ్వర స్వామి, హరిదాసు వేషధారణతో, పల్లెటూరి వాతావరణంతో పాఠశాల ప్రాంగణమంతా కళకళలాడింది. ఇది పంటల పండుగ, సర్వ భగవానుడికి, ప్రకృతికి కృతజ్ఞతలు చెప్ప పండుగ అని పండుగ యొక్క ప్రత్యేకతను పాఠశాల నిర్వాహకులు డి. వీరయ్య తెలియజేయడం జరిగింది.

# వివేకానంద జయంతి వేడుకలు

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 10:**



స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని ఆర్ఎఫ్ సిఎల్ లోని శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు శనివారం నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ రవి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల తెలుగు ఆచార్యులు ఉత్యం సంతోష్ మాట్లాడుతూ స్వామి వివేకానంద చేసిన సేవలను కొనియాడారు.అదే విధంగా గొప్ప సంఘసంస్కర్త, ఆధ్యాత్మిక, దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని పేర్కొనే మహనీయులని, వందమంది యువకులు ఉంటే దేశాన్ని అభివృద్ధి చేయవచ్చు అనే నినాదం.. కలిగిన వారని పేర్కొన్నారు. ప్రపంచ సర్వమత సభలకు హాజరై మన దేశ గొప్పతనాన్ని చాటి ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన ఘనుడు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రవి, డీన్ రమేష్, ప్రశాంతి, సౌజన్య వనజ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికలపై చర్చ

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షులు గోకుల్ రామారావు ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ ఎన్నికలపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు దిశగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కన్వీనర్ రేగుల రాజ్ కుమార్, సిరిసిల్ల జిల్లా కన్వీనర్, వరద మారుతి,సాయిరాం, అన్నల్ దాస్ వేణు, శరత్ రెడ్డి, మొగిలి రాజు, భరత్,సంతోష్ రెడ్డి తదితరులున్నారు.

# రెండు క్రేన్లతో భారీ కంటైనర్ తరలింపు

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ విస్తరణ అభివృద్ధి పనుల్లో భాగంగా శనివారం ఆలయ పార్కింగ్ ప్రాంగణంలో ఉన్న భారీ కంటైనర్ టాయిలెట్లను భక్తుల సౌకర్యార్థం పార్వతీపురం ధర్మశాలల వెనక, కోడె క్యూలైన్లు, ఉచిత దర్శనం పక్కన ఏర్పాటు చేశారు. ఈ తరలింపు ప్రక్రియను రెండు క్రేన్ల సహాయంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు ఈఈ రాజేష్,డీఈఈ మధు రఘునందన్,ఏఈ రామ్ కిషన్ రావు, ఏఈఓ జి.అశోక్ కుమార్ సానిటేషన్, ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలి

**– ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలపై బ్లాక్ స్పాట్ తనిఖీలు**
**– మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు**

**తెలుగు వెలుగు ప్రతినిధి హుజురాబాద్, జనవరి:**





రోడ్డు భద్రత అనేది కేవలం రవాణా శాఖ లేదా పోలీసు శాఖల బాధ్యత మాత్రమే కాకుండా, రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్కరి సామూహిక బాధ్యత అని హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు స్పష్టం చేశారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి, వాటిని నివారించేందుకు బ్లాక్ స్పాట్ తనిఖీలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు, పట్టణం గుండా వెళ్లే ప్రధాన రహదారి మార్గాలను క్షుణ్ణంగా పరిశీలించారు. గత కొన్ని సంవత్సరాలుగా తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్న ప్రాంతాలను గుర్తించి, అక్కడ రోడ్డు మలుపులు, బ్రేకర్‌లు, సంకేత బోర్డులు, రహదారి వెడల్పు, వాహనాల రాకపోకలు వంటి అంశాలను సమగ్రంగా అధ్యయనం చేశారు.

హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు నేతృత్వంలో రోడ్లు--భవనాల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ గుండెకారి కళ్యాణ్, హుజురాబాద్ పట్టణ ఎస్సై రాధాకిషన్ సంయుక్తంగా ఈ బ్లాక్ స్పాట్ తనిఖీ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రమాదాలకు దారితీస్తున్న కారణాలను గుర్తించి, భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా నివారించే చర్యలపై చర్చించారు.

ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు మాట్లాడుతూ "బ్లాక్ స్పాట్ అనేది సుమారు 500 మీటర్ల పొడవు గల రహదారి ప్రాంతం. గత మూడు క్యాలెండర్ సంవత్సరాలలో కనీసం ఐదు ప్రమాదాలు తీవ్ర గాయాలు లేదా ప్రాణనష్టం కలిగినవి జరిగి ఉండాలి లేదా కనీసం పది మంది మరణించి ఉండాలి. అలాంటి ప్రాంతాలను బ్లాక్ స్పాట్‌లుగా గుర్తించి, ప్రత్యేక చర్యలు చేపడతాం" అని వివరించారు.

తరచూ ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్ ప్రాంతాల్లో వ్యక్తిగత వాహనాలతో పాటు రవాణా వాహనాలు మరింత జాగ్రత్తగా నడపాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా పరిమితికి మించి సరుకు రవాణా చేయడం, వాహనాలపై అదనపు లోడ్ వేయడం, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వంటివి ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయని తెలిపారు.

అధిక వేగం, రాంగ్ రూట్‌లో వాహనాలు నడపడం, మలుపుల వద్ద నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దని వాహనదారులకు స్పష్టంగా సూచించారు. ఒక్క క్షణం నిర్లక్ష్యం ప్రాణాలకు ముప్పుగా మారుతుందని హెచ్చరించారు.

వాహనదారుల జాగ్రత్తే ప్రమాదాల నివారణకు ప్రధాన ఆయుధమని కంచి వేణు పేర్కొన్నారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించడం, రహదారి సంకేతాలను పాటించడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం వంటి నియమాలను పాటిస్తే ప్రమాదాలను చాలా వరకు తగ్గించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రభుత్వం చేపడుతున్న రోడ్డు భద్రతా చర్యలకు ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని తెలిపారు. వాహనదారులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలు కూడా రక్షించబడతాయని సూచించారు.

ఈ బ్లాక్ స్పాట్ తనిఖీ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ ఎస్సై రాధాకిషన్, రోడ్లు--భవనాల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ గుండెకారి కళ్యాణ్, రవాణా శాఖ సిబ్బంది, కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హోంగార్డ్ బుర్ర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్‌గా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

**– మొదటి సారి కరీంనగర్ జిల్లాకు రాక**

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట జనవరి 10**



కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్‌గా నియమితులైన అనంతరం మొదటిసారిగా కరీంనగర్ జిల్లాకు రావడం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా జమ్మికుంట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,

ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం, జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ సమన్వయంతో అత్యంత వైభవంగా నిర్వహించారు. డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా సన్మానించారు.

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో దళిత వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన నాయకుడిగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు ఎస్సీ సెల్ చైర్మన్ బాధ్యతలు అప్పగించడంపై ఈ సందర్భంగా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ నియామకం ద్వారా దళిత వర్గాలకు రాజకీయంగా మరింత బలం, స్వరం, గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు.

సన్మాన సభలో మాట్లాడిన పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ దళితుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో పని చేస్తున్న పార్టీ అని, డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ లాంటి నాయకుడికి ఎస్సీ సెల్ చైర్మన్ బాధ్యతలు అప్పగించడం పార్టీ సామాజిక న్యాయానికి నిదర్శనమన్నారు. జమ్మికుంట, హుజూరాబాద్, మానకొండూరు ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.

జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ, మహిళలు, దళితులు, బడుగు బలహీన వర్గాల సమస్యలపై డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు ప్రత్యేక అవగాహన ఉందని తెలిపారు. ఎస్సీ సెల్ చైర్మన్‌గా ఆయన నాయకత్వంలో దళిత మహిళల సమస్యలు ప్రభుత్వం దృష్టికి మరింత బలంగా తీసుకెళ్లబడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, తనపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయాన్ని ప్రధాన అజెండాగా తీసుకుని ముందుకు సాగుతోందని అన్నారు. దళితుల విద్య, ఉపాధి, సంక్షేమం, రాజకీయ భాగస్వామ్యం వంటి అంశాలపై ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తామని తెలిపారు.

కరీంనగర్ జిల్లా నుంచి తనకు ఎప్పటికీ అపారమైన ఆదరణ లభించిందని, ఈ ప్రాంత ప్రజల ప్రేమాభిమానాలే తన రాజకీయ జీవితానికి ప్రేరణ అని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. జమ్మికుంట ప్రజలు ఇచ్చిన ఘన స్వాగతం తన జీవితాంతం మరిచిపోలేనిదని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నేతలు, ఎస్సీ సెల్ నాయకులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

జమ్మికుంట పట్టణం అంతా కాంగ్రెస్ పార్టీ జెండాలతో, నినాదాలతో, హర్షాతిరేకాలతో మార్మోగింది. డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నియామకం కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యంగా దళిత వర్గాలకు కొత్త ఉత్సాహాన్ని తీసుకువచ్చిందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# ఇల్లందకుంట మండలంలో శాంతి భద్రతలు, ప్రజా సమస్యల పరిష్కారంపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమన్వయ సమావేశం

**తెలుగు వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట జనవరి 10**





కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలో శాంతి భద్రతలు ప్రజా సమస్యల సమావేశం ఈ కార్యక్రమానికి జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మనారాయణ, ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ ఎస్సై ఎం. క్రాంతికుమార్, ఇల్లందకుంట తహసీల్దార్ డి. రాజమల్లు హాజరై, కొత్తగా ఎన్నికైన సర్పంచులతో గ్రామస్థాయి సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజల జీవన భద్రత, అభివృద్ధి కార్యక్రమాల విజయవంతమైన అమలు కోసం పోలీస్--ప్రశాసన--గ్రామపంచాయతీల మధ్య సమన్వయం అత్యంత అవసరమని అధికారులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

సమావేశంలో గ్రామాల్లో రోజురోజుకూ పెరుగుతున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యంగా రోడ్డు భద్రత అంశంపై మాట్లాడిన అధికారులు, వాహన ప్రమాదాలను తగ్గించేందుకు ప్రజల్లో అవగాహన పెంపొందించాలని, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరిగా పాటించేలా సర్పంచులు చొరవ చూపాలని సూచించారు. ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలు, బ్లాక్ స్పాట్లను గుర్తించి పోలీస్ శాఖకు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామీణ రహదారులపై వేగ నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనల పాటింపు ద్వారా అనేక ప్రాణాలు రక్షించవచ్చని పేర్కొన్నారు.

గ్రామాల్లో నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల ఏర్పాటు కీలక పాత్ర పోషిస్తుందని అధికారులు తెలిపారు. ముఖ్య కూడళ్లలో, బస్టాండ్లు, పాఠశాలలు, ఆలయాల పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా చోరీలు, అసాంఘిక కార్యకలాపాలను అడ్డుకోవచ్చని సూచించారు. ఈ విషయంలో గ్రామ పంచాయతీలు, ప్రజల సహకారంతో ముందడుగు వేయాలని సర్పంచులకు సూచనలు ఇచ్చారు.

అదేవిధంగా పెరుగుతున్న సైబర్ నేరాలపై గ్రామస్థులకు విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఫోన్ కాల్స్ ద్వారా వచ్చే మోసాలు, ఆన్‌లైన్ లింకులు, ఓటీపీలు పంచుకోవడం వల్ల జరిగే నష్టాలపై ప్రజలను చైతన్యపరచాలని, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సైబర్ నేరానికి గురైన వెంటనే పోలీస్ స్టేషన్‌ను లేదా హెల్ప్‌లైన్‌ను సంప్రదించాల్సిందిగా ప్రజలకు తెలియజేయాలని అన్నారు.

మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా గ్రామీణ ప్రాంతాల్లోనూ విస్తరిస్తున్న నేపథ్యంలో, దీనిపై కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని అధికారులు హెచ్చరించారు. యువతను ఈ చెడు వ్యసనాల నుంచి దూరంగా ఉంచేందుకు సర్పంచులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు కలిసి సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అనుమానాస్పద కార్యకలాపాలపై సమాచారం అందిస్తే గోప్యతను కాపాడుతూ కఠిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

గ్రామాల్లో ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు ఆలస్యం చేయకుండా వెంటనే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని, చిన్నచిన్న విషయాలను కూడా నిర్లక్ష్యం చేయవద్దని అధికారులు సూచించారు. పోలీస్--ప్రజల మధ్య సత్సంబంధాలు కొనసాగితేనే శాంతియుత వాతావరణం నెలకొంటుందని, చట్టపరమైన పరిధిలోనే సమస్యలను పరిష్కరించే విధంగా సర్పంచులు నాయకత్వం వహించాలని ఆదేశించారు. ఈ సమావేశం ద్వారా గ్రామస్థాయి పాలన మరింత బలపడుతుందని, శాంతి భద్రతలతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి ఇది మార్గదర్శకంగా నిలుస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా వెలిచాల రాజేందర్ రావు.

**- ఉత్తర్వులు జారీచేసిన పిసిసి**
**- అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్**



**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ జనవరి 10**
కరీంనగర్ కాంగ్రెస్ లో నూతన ఉత్సాహం.కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తా మున్సిపల్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తాం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కరీంనగర్ కార్పొరేషన్ గిఫ్టుగా అందిస్తాం.కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జిగా వెలిచాల రాజేందర్ రావు నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్ష నటరాజన్ సూచనల మేరకు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కరీంనగర్ అసెంబ్లీ ఇన్చార్జిగా వెలిచాల రాజేందర్ రావును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ రాజేందర్ రావుకు నియోజకవర్గ ఇన్చార్జి నియమానికి సంబంధించి లేఖను అందించారు. తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్ష నటరాజన్ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తంకుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ దుద్దిల్ల శ్రీధర్ బాబు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తో పాటు ఇతర కరీంనగర్ కాంగ్రెస్ నాయకులు, నేతలతో పాటు ప్రతి ఒక్కరికి పేరుపేరునా రాజేందర్ రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ కరీంనగర్ కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం తీసుకొస్తానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షుడు అధిష్టానం పెద్దలు తనపై అతిపెద్ద బాధ్యతను అప్పగించారని వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని స్పష్టం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సైనికుడి వలె కష్టపడి పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రతి పల్లె పల్లెనా ప్రతి వార్డు వార్డునా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని తెలిపారు. కరీంనగర్లో డిసిసి అధ్యక్షుడు మేడిపల్లి సత్యం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఇతర నాయకులు అందరితో కలిసి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి కరీంనగర్ కార్పొరేషన్ పై జెండా ఎగరవేస్తామని రాజేందర్రావు ధీమా వ్యక్తం చేశారు. రాజేందర్ రావ్ ను అసెంబ్లీ ఇన్చార్జిగా నియమించడంతో కాంగ్రెస్ పార్టీలో నూతన ఉత్సాహం నెలకొంది. రాబోయే రోజుల్లో తో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుంది. రాజేందర్ రావ్ నియామకంతో కరీంనగర్ కాంగ్రెస్ నాయకులు మాజీ కార్పొరేటర్లు మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు ,మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్యులు వెలిచాల అభిమానులు సన్నిహితులు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు. కరీంనగర్లో ఇక కాంగ్రెస్ పార్టీకి తిరుగు లేదని రాబోయే రోజుల్లో రాజేందర్ రావు నాయకత్వంలో నియోజకవర్గ పరిధిలో బ్రహ్మాండంగా పార్టీ ముందుకు సాగుతుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# సీఎం కప్ యోగా పోటీలు కరీంనగర్లో నిర్వహించాలి.

**- తెలంగాణ యోగ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి**



**తెలుగు వెలుగు కరీంనగర్ జనవరి 10**
చీఫ్ మినిస్టర్స్ రాష్ట్రస్థాయి యోగా పోటీలు కరీంనగర్లో నిర్వహించాలని తెలంగాణ యోగ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు హైదరాబాదులో శనివారం జరిగిన సీఎం కప్ సన్నాహక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ పోటీలో భాగంగా జిల్లాలో విశేష ఆదరణ యోగా పోటీలు నిర్వహించాలన్నారు. అదేవిధంగా తొలిసారిగా నియోజకవర్గ స్థాయిలో పోటీలు నిర్వహిస్తుండడంతో కొన్ని మండలాలు రెండు మూడు జిల్లాల పరిధిలో ఉన్నాయని, అదేవిధంగా స్పోర్ట్స్ స్కూలు అకాడమీ క్రీడాకారులు చదువుతున్న జిల్లా కేంద్రంలో, సొంత జిల్లాలో ప్రాతినిధ్యమై స్పష్టత నివ్వాలన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర క్రీడల మంత్రి వాకిటి శ్రీహరి స్పోర్ట్స్ అథరిటీ చైర్మన్ శివసేనారెడ్డి, స్పోర్ట్స్ అథరిటీ మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలాదేవిలను సన్మానించారు.

# కోరా ,జాన్సన్ ,ఎ.ఎన్.సి.ల లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు.



**తెలుగు వెలుగు కరీంనగర్ జనవరి 10 12**
కరింనగరంలోని కోరా జాన్సన్ ఎ.ఎన్.సి పాటశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి.ముందుగా పాటశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్ రాంరెడ్డి సింహాచలం హరికృష్ణ, వంగల సంతోషరెడ్డి అమ్మవారికి పూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తరువాత చిన్నారులకి భోగి పళ్ళు పోసి వారికి ఉన్నచెడు దిష్టి పోయి సంతోషంగా వుండాలని ధీవించారు.అమ్మాయిలు అబ్బాయి లు రంగవల్లుల పోటీలో పాల్గొన్నారు. చైర్మన్ , డైరెక్టర్లు విద్యార్థులు కలిసి భోగి మంటలు వెలిగించారు.చిన్నారులు ఆట పాటలతో సంక్రాంతి సంబరాలతో గాలి పాటలు ఎగురవేసి ముందుగానే పాటశాల ప్రాంగణాన్నీ కోలాహలంగా మార్చారు. మహిపాల్ రెడ్డి, సంతోష్ రెడ్డి విద్యార్ధులకి రంగోలి బహుమతులు ప్రధానం చేసి తల్లితండ్రులకి సంక్రాంతి శుభకాంక్షలు తెలియజేసారు

# వివేకానంద కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**తెలుగు వెలుగు కరీంనగర్ జనవరి 10**
కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ , పీజీ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్రాంతి కొత్త సంవత్సరంలో వచ్చే మొదటి పండుగని తెలియజేస్తూ విద్యార్థిని విద్యార్థులు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొన్నారు. రకరకాల పిండి వంటలతో ముంగిళ్ళలో రంగవల్లులతో అలంకరించుకొని కుటుంబ సభ్యులతో అంగరంగ వైభవంగా పండుగను నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు కళాశాల ప్రాంగణంలో సంస్కృతిని ప్రతిబింబించే



రంగురంగుల ముగ్గులను వేస్తూ భోగిమంటలను పేర్చారు. విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు, గాలిపటాల ఎగురవేత ఆహుతులను అలరింపజేశాయి. ఈ కార్యక్రమంలో కళాశాల



ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్, ఏ సి ఓ బి సంపత్ కుమార్, ఏవో బి శ్రవణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ధనపురి సాగర్, బి. మహేష్, ఎన్. శ్రీనివాస్, వివిధ విభాగాధిపతులు డాక్టర్ ఆర్. గోపి కృష్ణ, డాక్టర్ ఎం ఏ. సలీం, అధ్యాపక బృందం , విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# చెల్పూర్ గ్రామపంచాయతీకి కీ.శే. అనుమాస బుచ్చమ్మ. కీ.శే. అనుమాస వీరయ్య జ్ఞాపకార్థం బాడీ ఫ్రీజర్ ప్రదానం

**తెలుగు వెలుగు ప్రతినిధి హుజురాబాద్ జనవరి 10**
కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామపంచాయతీకి కీ.శే. అనుమాస బుచ్చమ్మ, కీ.శే. అనుమాస వీరయ్యల పవిత్ర జ్ఞాపకార్థంగా బాడీ ఫ్రీజర్ను ప్రదానం చేస్తూ అనుమాస రాజేందర్ మానవత్వం, మమకారం, సేవా భావానికి నిలువెత్తు ప్రతీకగా నిలిచారు. తల్లిదండ్రుల జ్ఞాపకాలు ఎప్పటికీ జీవించాలనే సంకల్పంతో, తమ ఊరి ప్రజల కష్టాల్లో అండగా నిలవాలనే హృదయపూర్వక ఆలోచనతో ఆయన ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో ఈ ఘటన ప్రతి ఒక్కరి హృదయాన్ని తాకేలా నిలిచింది.
జీవితాంతం కుటుంబానికి, గ్రామానికి సేవ చేసిన తల్లిదండ్రుల జ్ఞాపకాలను ఒక శాశ్వత సేవ రూపంలో నిలిపివేయాలనే తపన అనుమాస రాజేందర్ మనసును



కదిలించింది. గ్రామాల్లో ఎవరి ఇంట్లోనైనా మరణం సంభవించినప్పుడు, ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలు ఎదుర్కొనే వేదన, ఆర్థిక భారం ఆయనను కలిచివేశాయి. అలాంటి సందర్భాల్లో గ్రామస్థులకు కొంతైనా ఉపశమనం కలిగించాలని భావించి, సుమారు రూ.82 వేల విలువగల బాడీ ఫ్రీజర్ను స్వయంగా కొనుగోలు చేసి చెల్పూర్ గ్రామపంచాయతీకి అందజేశారు. శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమం భావోద్వేగ వాతావరణంలో సాగింది.
ఈ సందర్భంగా అనుమాస రాజేందర్ మాట్లాడుతూ, "నా తల్లిదండ్రులు మాకు నేర్పిన గొప్ప పాఠం సేవ. వారి జ్ఞాపకార్థంగా గ్రామానికి ఉపయోగపడే పని చేయాలనుకున్నాను. ఎవరి ఇంట్లోనైనా అపాయం వచ్చినప్పుడు ఈ ఫ్రీజర్ కొంతైనా ఉపశమనం ఇస్తే అదే నా తల్లిదండ్రులకు నిజమైన నివాళి" అని భావోద్వేగంతో అన్నారు. ఆయన మాటలు అక్కడున్న వారిని కదిలించాయి. గ్రామ ప్రజల కష్టాల్లో తన వంతు బాధ్యతగా ఈ సేవను అందించినట్లు తెలిపారు.
గ్రామ సర్పంచ్ వంతడుపుల కస్తూరి మాట్లాడుతూ, అనుమాస రాజేందర్ చేసిన ఈ సేవ కేవలం విరాళం కాదని, అది ఒక కుటుంబం హృదయపూర్వకంగా గ్రామానికి ఇచ్చిన వరమని అన్నారు. తల్లిదండ్రుల జ్ఞాపకాలను ప్రజల సేవలో నిలిపివేయడం గొప్ప మనసుకు నిదర్శనమని కొనియాడారు. గ్రామపంచాయతీ తరఫున ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు, గ్రామస్తులు భావోద్వేగానికి లోనయ్యారు. "తల్లిదండ్రుల జ్ఞాపకాలు ఇలాంటి సేవల రూపంలో చిరకాలం నిలిచిపోతాయి" అంటూ అనుమాస రాజేందర్ను అభినందించారు. జర్నలిస్టుగా సమాజానికి సేవ చేస్తూనే, వ్యక్తిగతంగా కూడా గ్రామ ప్రజల కోసం ముందుకు రావడం అరుదైన విషయం అని ప్రశంసించారు. ఈ బాడీ ఫ్రీజర్ గ్రామ ప్రజలకు ఎన్నో ఏళ్లపాటు ఉపయోగపడుతూ, కీ.శే. అనుమాస బుచ్చమ్మ, కీ.శే. అనుమాస వీరయ్యల పేర్లను తరతరాలకు గుర్తుండేలా చేస్తుందని గ్రామస్తులు అన్నారు.
ఈ సేవా కార్యక్రమం చెల్పూర్ గ్రామ చరిత్రలో ఒక భావోద్వేగ ఘట్టంగా నిలిచింది. బాధలో ఉన్న వారికి అండగా నిలిచే ఈ ఫ్రీజర్, ఒక కుమారుడు తన తల్లిదండ్రుల జ్ఞాపకాలకు అర్పించిన అమూల్యమైన నివాళిగా గ్రామ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని అందరూ ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డారు.

# మంత్రుల సభ నేపథ్యంలో ఖనిలో కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 10:**
రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్లో నిర్వహించనున్న బహిరంగ సభ కు ఐటీ శాఖ మంత్రి, మంథని శాసనసభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్న నేపథ్యంలో బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బందికి శ్రీ రాజ్యలక్ష్మ గార్డెన్స్ మార్కండేయ కాలనీలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ సమగ్ర బ్రీఫింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ సభా ప్రాంగణంలో వేదిక, పబ్లిక్ గ్యాలరీ, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల ఎంట్రీ --ఎగ్జిట్ మార్గాలు, విఐపి, పబ్లిక్ వాహనాల పార్కింగ్, హెలిప్యాడ్, సభకు హాజరు అయ్యే వారికోసం ఏర్పాట్లు చేసిన భోజనాల ప్రాంతంలో, తదితర భద్రత ఏర్పాట్లపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సభ ప్రశాంతంగా సాగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో విధులు నిర్వహించాలని ఏసీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ ప్రతాప్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రవీందర్, రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు,లింగమూర్తి, మంథని సీఐ బి. రాజు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, ఆర్ ఐ దామోదర్, శ్రీనివాస్, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# గ్రామీణ యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను క్రీడల ద్వారా శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం పెంపొందించడమే

**» జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మనారాయణ ఎస్ఐ క్రాంతి కుమార్**

**తెలుగు వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట జనవరి 10**
తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కప్ (సీఎం కప్)--2026 క్రీడా పోటీలు రాష్ట్రవ్యాప్తంగా అత్యంత వైభవంగా, క్రీడా స్ఫూర్తిని నింపుతూ కొనసాగుతున్నాయి. గ్రామీణ యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడం, క్రీడల ద్వారా శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం పెంపొందించడం, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి బాటలు వేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అధికారులు స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీ స్థాయి నుంచి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల వరకు మొత్తం 44 క్రీడా విభాగాల్లో పోటీలు నిర్వహించడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది యువతకు వేదిక కల్పించనున్నారు.
ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో భాగంగా



కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా టార్చ్ ర్యాలీ నిర్వహించారు. ఈ టార్చ్ ర్యాలీలో జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మ నారాయణ, ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ ఎస్సై ఎం. క్రాంతికుమార్, ఇల్లందకుంట ఎంఆర్ఓ డి. రాజమల్లు, ఎంఈఓ రాములు, కొత్తగా ఎన్నికైన సర్పంచులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, యువత, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో నిర్వహించిన ఈ ర్యాలీ క్రీడా పోటీలకు నాంది పలికింది.
ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, సీఎం కప్ పోటీలు గ్రామీణ ప్రాంతాల యువతకు అరుదైన అవకాశమని పేర్కొన్నారు. ఇప్పటివరకు వేదిక లభించని అనేక మంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఈ పోటీల ద్వారా గుర్తింపు పొందే అవకాశం ఉందన్నారు. గ్రామ స్థాయిలో నిర్వహించే పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులు తదుపరి స్థాయిలకు ఎంపికై, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం పొందుతారని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి ఆసక్తి గల క్రీడాకారులు తప్పనిసరిగా పాల్గొనాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ నెల 17 నుంచి 22 వరకు గ్రామ స్థాయిలో పోటీలు నిర్వహించనున్నట్లు, అక్కడ అర్హత సాధించిన క్రీడాకారులు ఈ నెల 28 నుంచి 31 వరకు జరిగే మండల స్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని వివరించారు. క్రీడాకారులు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు ఇది సువర్ణావకాశమని పేర్కొన్నారు.
క్రీడలు కేవలం శారీరక దృఢత్వానికే కాకుండా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సమన్వయం, పోటీ భావనను పెంపొందిస్తాయని అధికారులు తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండేందుకు క్రీడలు ఒక బలమైన మార్గమని, అందుకే సీఎం కప్ వంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు. గ్రామ పంచాయతీలు, పాఠశాలలు, తల్లిదండ్రులు కూడా యువతను క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా ఇల్లందకుంట మండలం నుంచి రాష్ట్ర స్థాయిలో సత్తా చాటే క్రీడాకారులు వెలుగులోకి రావాలని, వారు భవిష్యత్తులో రాష్ట్రానికి, దేశానికి పేరు తీసుకురావాలని అధికారులు ఆకాంక్ష వ్యక్తం చేశారు. సీఎం కప్--2026 క్రీడా పోటీలు గ్రామీణ యువతలో కొత్త ఉత్సాహాన్ని నింపుతూ, క్రీడా సంస్కృతిని మరింత బలపరుస్తున్నాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# చర్లపల్లి (ఆర్) గ్రామ సర్పంచి,అడ్వకేట్ ఎట్టెపు కనకయ్యను ఘనంగా సన్మానించిన కరీంనగర్ బార్ అసోసియేషన్.



**తెలుగు వెలుగు కరీంనగర్ జనవరి 10**
కరీంనగర్ జిల్లా గంగాధర మండలం చర్లపల్లి(ఆర్) గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన అడ్వకేట్ ఎట్టెపు కనకయ్య ను కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శి కందుల అరుణ్ కుమార్ సీనియర్,జూనియర్ న్యాయవాదుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. న్యాయవాద వృత్తిలో రాణించి , న్యాయవాదుల కుటుంబం నుంచి కనకయ్య గ్రామ సర్పంచ్ గా ఎన్నిక కావడం చాలా సంతోషకరం గా ఉందని, భవిష్యత్తులో మరింత ఉన్నత మైన పదవులు చేపట్టాలని బార్ అసోసియేషన్ బాధ్యులు ఆకాంక్షంచారు . గ్రామస్తులు కనకయ్యకు ఇచ్చిన సర్పంచ్ అవకాశాన్ని నిలబెట్టుకోని , ప్రజా సేవలో న్యాయవాదుల అవసరం ఉంటే తమ సహాయ సహకారాలు ఎల్లవేళల ఉంటాయని పలువురు న్యాయవాదులు కనకయ్యకు చెప్పారు. ఈ సందర్భంగా సర్పంచ్ , అడ్వకేట్ కనకయ్య మాట్లాడుతూ బార్ అసోసియేషన్ బాధ్యులు నాగరాజు , అరుణ్ కుమార్ , న్యాయవాదులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ఆదివారం జనవరి 11, 2026

## క్రికెట్ టోర్నమెంట్ లో సత్తా చాటిన న్యాయవాదులు

» న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి క్రికెట్ పోటీలు
» టాస్ వేసి క్రీడలను ప్రారంభించిన సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ కోర్టులో విధులు నిర్వహిస్తున్న న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కోర్టు కానిస్టేబుల్ లకు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం ఆదేశానుసారం సాంస్కృతిక క్రీడల కార్యదర్శి గుజ్జే మనోహర్ నేతృత్వంలో శనివారం క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ క్రికెట్ పోటీలను వేములవాడ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్ టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు. ఈ క్రీడల్లో కోర్టు సిబ్బంది, కోర్టు కానిస్టేబుల్స్ ఒక జట్టుగా, న్యాయవాదులు ఒక జట్టుగా ఏర్పడి క్రికెట్ ఆడారు. ఎంతో రసవత్తరంగా సాగిన క్రికెట్ ఆటను సీనియర్ సివిల్ జడ్జి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు వీక్షించారు. జ్యుడిషియారి జట్టుపై న్యాయవాదుల జట్టు విజయం సాధించింది. గెలుపొందిన న్యాయవాదుల జట్టును సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్ అభినందించారు. గెలుపు ఓటములను స్పోర్టివ్ గా తీసుకోవాలని సూచించారు. క్రీడాకారులకు సీనియర్ సివిల్ జడ్జి టీషర్టులను అందించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు జెర్సీల అందజేత





**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
చందుర్తి ప్రీమియర్ లీగ్ సందర్భంగా చిరు 11 క్రికెట్ జట్టు క్రీడాకారులకు శనివారం సనుగుల గ్రామ సర్పంచ్ బోడిగె లావణ్య అనిల్ గౌడ్ జెర్సీలు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించేందుకు, క్రీడాకారులను ప్రోత్సహించాలనే సదుద్దేశంతో జెర్సీలను అందజేయడం జరిగిందని, క్రీడల ద్వారా ఆరోగ్యం, క్రమశిక్షణ, ఐక్యత పెరుగుతాయని తెలిపారు. ఇటువంటి ప్రోత్సాహం వల్ల గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులకు మరింత ఉత్సాహం కలుగుతుందని నిర్వాహకులు అన్నారు.

## ముఖ్య నేతలతో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి వ్యూహాత్మక సమీక్ష





**మహేశ్వరం: ఆర్కే పురం. జనవరి 10,తెలుగు వెలుగు ప్రతినిధి**
మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని ఆర్కే పురంలో నూతనంగా ఏర్పాటైన జీహెచ్ఎంసీ ఎన్టీఆర్ నగర్ -- ఆర్కే పురం డివిజన్ ముఖ్య నేతలతో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త క్రమశిక్షణతో, ఐక్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికలు పార్టీకి కీలక మలుపుగా నిలవనున్న నేపథ్యంలో, క్షేత్రస్థాయిలో పట్టు సాధించి ప్రజల మద్దతుతో ఘన విజయం సాధించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే అజెండాగా తీసుకుని, వార్డు స్థాయి నుంచి డివిజన్ స్థాయి వరకు సమన్వయంతో పనిచేయాలని, పార్టీని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దేందుకు ముందస్తు వ్యూహాలు సిద్ధం చేసుకోవాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఆర్కే పురం -- ఎన్టీఆర్ నగర్ డివిజన్‌కు చెందిన నాయకులు, పార్టీ ముఖ్య కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ విజయానికి తమ వంతు పాత్ర పోషిస్తామని సంకల్పం వ్యక్తం చేశారు.

## కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో కాంగ్రెస్ శ్రేణులకు ఉత్సాహం



**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ జనవరి 10**
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టి.పి.సి.సి) ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్‌గా నియమితులైన మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మొట్టమొదటిసారిగా కరీంనగర్ జిల్లాకు విచ్చేయడంతో జిల్లా కాంగ్రెస్ వర్గాల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. ఆయన రాకను పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో స్వాగత, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం పాల్గొని, ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ, దళిత వర్గాల హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్న నాయకుడికి ఈ కీలక బాధ్యత రావడం గర్వకారణమన్నారు. డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నాయకత్వంలో టి.పి.సి.సి ఎస్సీ సెల్ రాష్ట్రవ్యాప్తంగా మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని, అణగారిన వర్గాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కవ్వంపల్లి సత్యనారాయణ పాత్ర కీలకమని అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లాలోని ఎస్సీ వర్గాల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి చురుకైన కార్యాచరణ చేపడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, తనపై పార్టీ ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్‌గా దళితుల హక్కుల కోసం, సామాజిక న్యాయ సాధన కోసం అహర్నిశలు శ్రమిస్తానని స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చూపిన ఆత్మీయత తనకు మరింత బాధ్యతను గుర్తుచేస్తోందని పేర్కొన్నారు.
ఈ స్వాగత కార్యక్రమంలో హుజూరాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ జెండాలు, నినాదాలతో కార్యక్రమ స్థలం కాంగ్రెస్ ఉత్సాహంతో కళకళలాడింది. ఈ సందర్భంగా నాయకులు అందరూ కలిసికట్టుగా పని చేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.

## ఏడో వార్డు కౌన్సిలర్ పొనగంటి సారంగం కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి





**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట జనవరి 10**
జమ్మికుంట పట్టణంలో ఇటీవల జరిగిన హృదయ విదారక ఘటన ప్రతి ఒక్కరినీ కలిచివేసింది. ప్రజాసేవనే లక్ష్యంగా రాజకీయ జీవితాన్ని కొనసాగించిన, జమ్మికుంట మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ పొనగంటి సారంగం అకాల మరణం పట్టణ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఆయన మరణ వార్త తెలిసిన నాటి నుంచి జమ్మికుంట పట్టణం మొత్తం శోకసంద్రంలో మునిగిపోయింది. ప్రజలతో మమేకమై, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమించిన నాయకుడిగా పొనగంటి సారంగం అందరి హృదయాల్లో నిలిచిపోయారు.
ఈ నేపథ్యంలో మాజీ కౌన్సిలర్ పొనగంటి సారంగం కుటుంబాన్ని పరామర్శించేందుకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జమ్మికుంటకు వచ్చారు. సారంగం నివాసానికి చేరుకున్న ఎమ్మెల్యే, కుటుంబ సభ్యులను దగ్గరకు తీసుకుని ఓదార్పు మాటలు పలికారు. కుటుంబానికి జరిగిన తీరని నష్టాన్ని తలచుకొని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రజాసేవలో అంకితభావంతో పనిచేసిన వ్యక్తిని జమ్మికుంట కోల్పోయిందని, ఆయన మరణం పట్టణానికి తీరని లోటని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు. సారంగం ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.
ఎమ్మెల్యే వెంట కేడీసీసీ బ్యాంకు మాజీ వైస్ చైర్మన్ పింగిలి రమేష్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ కూడా కుటుంబాన్ని పరామర్శించారు. వారు సారంగం సేవలను గుర్తు చేసుకుంటూ, ఆయన ప్రజల కోసం చేసిన పోరాటాన్ని కొనియాడారు. రాజకీయాలకు అతీతంగా అందరితో స్నేహపూర్వకంగా మెలిగిన వ్యక్తి సారంగం అని, ఆయన మరణం వ్యక్తిగతంగా తమకు కూడా బాధ కలిగించిందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు పాల్గొని, సారంగంతో తన అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. మున్సిపల్ స్థాయిలో పట్టణ అభివృద్ధి కోసం సారంగం చేసిన కృషి మరువలేనిదని ఆయన పేర్కొన్నారు.
అలాగే పీఏసీఎస్ మాజీ చైర్మన్ పొనగంటి సంపత్ కూడా పరామర్శలో పాల్గొని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.
జమ్మికుంట మాజీ కౌన్సిలర్లు పాతకాల రమేష్, దయ్యాల శ్రీనివాస్, పొనగంటి రాము పరామర్శ కార్యక్రమంలో పాల్గొని, సారంగం ప్రజల సమస్యలపై ఎంత చిత్తశుద్ధితో పనిచేశారో గుర్తు చేశారు. ప్రజల కోసం ఏ సమస్య వచ్చినా ముందుండి పోరాడే నాయకుడిగా ఆయనను గుర్తు చేసుకుంటూ నివాళులు అర్పించారు.
అదే విధంగా టీఆర్ఎస్ నాయకులు మాడ సాధవరెడ్డి, యేభుసి ఆర్యన్ కౌశిక్, పొనగంటి సందీప్ తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పొనగంటి సారంగం రాజకీయాల్లో విలువలు, నిబద్ధతను కాపాడుకున్న నాయకుడని అన్నారు. పార్టీ, పదవి అనే భేదం లేకుండా ప్రజలకు సేవ చేయడమే ఆయన ధ్యేయమని గుర్తు చేసుకున్నారు.
పరామర్శ సమయంలో కుటుంబ సభ్యులు భావోద్వేగానికి లోనవగా, అక్కడ ఉన్న నాయకులు, కార్యకర్తలు వారిని ఓదార్చారు. జమ్మికుంట పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో సారంగం నివాసానికి చేరుకుని, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ కన్నీరు పెట్టుకున్నారు.
పొనగంటి సారంగం ప్రజల మధ్యే జీవించిన నాయకుడని, ప్రజల సమస్యలే తన సమస్యలుగా భావించి పనిచేసిన వ్యక్తి అని పలువురు పేర్కొన్నారు. ఆయన మరణం జమ్మికుంట పట్టణానికి మాత్రమే కాకుండా రాజకీయ, సామాజిక రంగాలకు తీరని లోటుగా మారిందని అభిప్రాయపడ్డారు.
ఈ పరామర్శ కార్యక్రమం జమ్మికుంట పట్టణంలో విషాద వాతావరణాన్ని మరింత గాఢంగా చేసింది. అయినప్పటికీ, సారంగం కుటుంబానికి అండగా రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు నిలవడం అందరికీ ఓ ధైర్యాన్ని ఇచ్చింది. పొనగంటి సారంగం చేసిన సేవలు, ఆయన జ్ఞాపకాలు జమ్మికుంట ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోతాయని ఈ సందర్భంగా అందరూ ఏకగ్రీవంగా పేర్కొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యమే ప్రజల కష్టాలకు కారణం -- శ్రీరాములు అందెల





**మహేశ్వరం: బడంగ్పేట్. జనవరి 10,తెలుగు వెలుగు ప్రతినిధి.**
మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ సర్కిల్ పరిధిలోని బడంగ్పేట్ డివిజన్‌లో ఎస్ఎన్‌డీపీ, ట్రంక్ లైన్ నిర్మాణాల్లో తీవ్ర అవ్యవస్థలు నెలకొనడంతో డ్రైనేజీ ప్రవాహం పూర్తిగా ఆగిపోయింది. ఫలితంగా భీష్మ నగర్, సాయి నగర్, సాయి గోకుల్ నగర్, సాయి కృష్ణ ఎన్మేవ్, నవయుగ కాలనీ, గండారెడ్డి కాలనీతో పాటు బడంగ్పేట్ గ్రామ దోబిగాట్ ప్రాంతం మొత్తం మురుగు నీటితో మునిగిపోయింది.
మురుగు నీరు నిల్వ ఉండటంతో దోమల బెడద విపరీతంగా పెరిగి డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాల ముప్పు తీవ్రంగా పెరిగింది. రాత్రి వేళల్లో ప్రజలు ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొనగా, చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్య భయంతో వణికిపోతున్నారు. ఈ దుర్భర పరిస్థితిని స్వయంగా పరిశీలించేందుకు రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు కాలనీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
మురుగు నీరు, దోమల బెడద ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారింది. అధికారుల నిర్లక్ష్యం హద్దులు దాటింది. ఇప్పటికైనా స్పందించకపోతే, కాలనీ వాసులతో కలిసి మురుగు నీటి ప్రవాహాన్ని అడ్డుకున్న అడ్డంకులను తొలగిస్తాం” అని తీవ్ర హెచ్చరిక చేశారు.
ప్రజల ఆరోగ్యంపై కనీస శ్రద్ధ లేకుండా వ్యవహరిస్తున్న అధికారుల వైఖరిని తీవ్రంగా తప్పుబట్టిన ఆయన, తక్షణమే డ్రైనేజీ ప్రవాహాన్ని పునరుద్ధరించాలి, ఫాగింగ్ నిర్వహించాలి, యాంటీ లార్వా చర్యలు చేపట్టాలి అని డిమాండ్ చేశారు.
అదేవిధంగా, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఈ సమస్యపై పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారని శ్రీరాములు అందెల మండిపడ్డారు. ప్రజలు కట్టిన పన్నులతో కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన ట్రంక్ లైన్ ఉపయోగానికి లేకుండా పోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే, ప్రజలతో కలిసి ఉద్యమానికి సిద్ధం” అని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు నడికుడ యాదగిరి, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లా రెడ్డి, బీజేపీ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణా రెడ్డి, మాజీ కార్పొరేటర్ గౌర రమాదేవి శ్రీనివాస్, బీజేపీ సీనియర్ నాయకులు జగదీశ్వర్ రాజు, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు రావుల మల్లేష్, మురళీధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు సైదులు, రేసు నరసింహ రెడ్డి, సామ సుధాకర్ రెడ్డి, లోకం, కుంటి భాస్కర్, బంగారు సురేష్, దేశపాక జగన్, బంగారు రాహుల్, జి. మల్లేష్, ప్రవీణ్ గౌడ్తో పాటు పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు పాల్గొన్ననారు.

## మహాశివరాత్రి లోపు భక్తులకు రాజన్న దర్శనం కల్పించాలి

» వేములవాడ,సిరిసిల్ల మున్సిపల్ పై ఎగిరేది కాషాయ జెండాయే
» రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డబోయిన గోపి



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
ఫిబ్రవరిలో వేములవాడలో జరగబోవు మహాశివరాత్రి జాతరలోపు భక్తులకు రాజన్న దర్శనం కల్పించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వేములవాడ పట్టణంలోని పద్మశాలి కళ్యాణమండపంలో బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దక్షణ కాశీగా ప్రసిద్ధి చెందిన రాజన్న ఆలయ దర్శనాలను నిలిపివేసి రెండు నెలలు కావస్తున్న ఎలాంటి అభివృద్ధి జరగలేదని, అభివృద్ధి పేరిట కూల్చివేతలు మాత్రం చేశారని దుయ్యబట్టారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో వేములవాడ సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయాలపై కాషాయ జెండా ఎగరడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాపరామకృష్ణ మాట్లాడుతూ వేములవాడలో కేవలం బిజెపితో మాత్రమే అభివృద్ధి సాధ్యమని, ఆకాశగంగ పైపులైను వంటి ఎన్నో మంచి పనులు చేసిన ఘనత బిజెపికే దక్కుతుందని అన్నారు. మరోసారి బిజెపికి అవకాశం ఇస్తే అభివృద్ధి పథంలో వేములవాడ దూసుకుపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, వేములవాడ నియోజక వర్గ ఇంచార్జ్ చెన్నమనేని వికాస్ రావు, రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్సి మోర్చా అధ్యక్షులు సంటి మహేష్, మాజీ కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు, బిజెపి పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్, పిన్నింటి హనుమాన్లు, వాసం మల్లేశం యాదవ్, నామాల శేఖర్, బిల్ల కృష్ణ, సగ్గు రాహుల్, అన్నం నర్సయ్య, గుడిసె మనోజ్ కుమార్,గడ్డమీది శ్రీనివాస్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జమ్మికుంట అభివృద్ధి చరిత్రలో నాయిని చెరువు రిజర్వాయర్ ఒక మైలురాయి

– బీజేపీ పోరాట విజయానికి నిదర్శనం



**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట జనవరి 10**
జమ్మికుంట పట్టణం అభివృద్ధికి ప్రతీకగా నిలిచే నాయిని చెరువు రిజర్వాయర్ వెనుక భారతీయ జనతా పార్టీ చేసిన నిరంతర పోరాటం, ప్రజా ఉద్యమమే ఉందని బీజేపీ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ స్పష్టంగా వెల్లడించారు.
అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో జమ్మికుంట అభివృద్ధిని పూర్తిగా విస్మరించిన సమయంలో, ప్రజల సమస్యలను గళమెత్తి అడిగిన ఏకైక పార్టీ బీజేపీనేనని ఆయన గుర్తు చేశారు. జమ్మికుంట పట్టణానికి జీవనాడిగా ఉన్న 290 ఎకరాల విస్తీర్ణం కలిగిన నాయిని చెరువు కబ్జాలకు, నిర్లక్ష్యానికి గురవుతున్న సమయంలో బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఉద్యమాల శంఖారావం పూరించిందని తెలిపారు.
నాయిని చెరువును కేవలం చెరువుగానే కాకుండా రిజర్వాయర్‌గా అభివృద్ధి చేయాలి, పట్టణ భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని నీటి నిల్వ సామర్థ్యం పెంచాలని బీజేపీ చేసిన డిమాండ్‌కు అప్పటి ప్రభుత్వం మొదట పట్టించుకోలేదన్నారు. అయినప్పటికీ బీజేపీ నాయకులు, కార్యకర్తలు వెనకడుగు వేయకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచారని చెప్పారు.
బీజేపీ పోరాటాల ఫలితంగానే చివరకు ప్రభుత్వం నాయిని చెరువు అభివృద్ధిపై దృష్టి సారించక తప్పలేదని, ఇది జమ్మికుంట ప్రజల గెలుపుగా ఆయన అభివర్ణించారు. ఈ రిజర్వాయర్ ద్వారా జమ్మికుంట పట్టణంతో పాటు మాచనపల్లి, మోత్కులగూడెం, పరిసర గ్రామాలకు తాగునీరు, సాగునీరు అందే అవకాశాలు ఏర్పడ్డాయని అన్నారు.
నాయిని చెరువు అభివృద్ధితో పాటు పట్టణ ప్రజలకు అహ్లాదకరమైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో పార్కు, వాకింగ్ ట్రాక్, బతుకమ్మ ఘాట్, పిల్లల ఆట స్థలాలు, మహిళలకు అనువైన విహార కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నది బీజేపీ దీర్ఘకాలిక లక్ష్యమని ఆకుల రాజేందర్ వివరించారు.
అదేవిధంగా చెరువు లోపల బోటింగ్ సౌకర్యం (పడవలో ప్రయాణం) ఏర్పాటు చేసి నాయిని చెరువును ఒక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో బీజేపీ ముందుకు సాగుతోందన్నారు. దీని ద్వారా పట్టణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కూడా ఏర్పడతాయని చెప్పారు.
ఈ దిశగా ఇప్పటికే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి నాయిని చెరువు అంశాన్ని తీసుకెళ్లి, కేంద్ర ప్రభుత్వ సహకారంతో పర్యాటకాభివృద్ధి నిధులు తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని ఆకుల రాజేందర్ వెల్లడించారు. బండి సంజయ్ కుమార్ సంపూర్ణ మద్దతుతో నాయిని చెరువును రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచే విధంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.
బీజేపీ అధికారంలోకి రాగానే జమ్మికుంట పట్టణాన్ని అభివృద్ధిలో ముందుండే పట్టణంగా మార్చడం ఖాయమని, నాయిని చెరువు అభివృద్ధి ఈ ప్రయాణానికి ఆరంభమేనని ఆయన అన్నారు. ప్రజల సమస్యలపై రాజీలేని పోరాటమే బీజేపీ విధానమని, జమ్మికుంట అభివృద్ధి కోసం పోరాటం ఆగదని ఆకుల రాజేందర్ స్పష్టం చేశారు.

# దామెరలో సమ్మక్క జాతర ఏర్పాట్లను పరిశీలించిన సర్పంచ్ పద్మా చేరాలు

**ఎల్కతుర్తి జనవరి 10 తెలుగు వెలుగు**
ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామంలో జనవరి 28వ తేదీ బుధవారం రోజున దామెరలో జరగనున్న సమ్మక్క జాతర ఏర్పాట్లను సర్పంచ్ పద్మా చేరాలు పరిశీలించారు. సమ్మక్క జాతరను ఘనంగా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా జాతర జరిగే స్థలాన్ని సందర్శించి పరిశీలించడంతో పాటు, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా స్థలాన్ని చదును చేయించారు.
ఈ సందర్భంగా జాతర చైర్మన్ పద్మా చేరాలు మాట్లాడుతూ, ఎల్కతుర్తి మండలంలోని ఇందిరానగర్,



చింతలపల్లి, గోపాల్పూర్, ఎల్కతుర్తి, బాబుపేట, సూరారం గ్రామాలతో పాటు ధర్మసాగర్ మండలంలోని దేవన్నపేట, ముప్పారం, మడిపల్లి, సోమదేవరపల్లి గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఈ సమ్మక్క జాతరకు హాజరవుతారని తెలిపారు.
గత 25 సంవత్సరాలుగా దామెర గ్రామంలో సమ్మక్క జాతరను సంప్రదాయబద్ధంగా, ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఏడాది కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శనంతో పుణ్యం పొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. జాతర నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు సమన్వయంతో చేపడుతున్నామని, భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# సంక్రాంతి సెలవులకు ఊర్లు వెళితే పోలీసులకు సమాచారం ఇవ్వాలి

**తెలుగు వెలుగు న్యూస్.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట**
సంక్రాంతి పండుగ సెలవులకు వెళితే ఇళ్లకు తాళాలు వేసేటప్పుడు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై. టి యాయతి రాజు అన్నారు. ఊర్లకు వెళ్లేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ ఒక ప్రకటనలో సూచించారు.పండుగ వేళ దొంగతనాలు అధికంగా జరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. సెలవులు నిమిత్తం బంధువులు ఇండ్లకు వెళ్తే తమ ఇంటికి వద్ద విలువైన బంగారు అభరణాలు నగదు ఉంచవద్దన్నారు వాటిని తమ వెంట తీసుకెళ్లడం మే సురక్షతమని ఆయన చెప్పారు. తాళం వేసి వెళ్లేవారు తమకు సమాచారం ఇస్తే ప్రత్యక్షంగ



రాత్రి వేళలో గస్తీ పెంచి నిగా ఉంచుతామని వివరించారు. పండగ ముసుగులో కోడిపందాలు, పేకాట వంటి అసాంఘిక కార్యక్రమాలు పాల్పడితే సహించేది లేదని ఎస్ఐ హెచ్చరించారు.ఎక్కడైనా కోడిపందాలు సావరాలు లేదా జుద క్రీడాలు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# పండుగలకు ఊరేళ్తున్నారా..! ఈ జాగ్రత్తలు పాటించండి.!!

- **మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా.శబరీష్**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు న్యూస్ జనవరి 10**
మహబూబాబాద్ జిల్లా
సంక్రాంతి పండుగ సందర్భంగా అనేక మంది తమ స్వగ్రామాలకు ప్రయాణాలు చేస్తుంటారు. ఈ సమయంలో ఖాళీగా ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని జిల్లా పోలీసులు హెచ్చరిస్తున్నారు. ప్రజలు ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ తెలిపారు.సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో చోరీల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టామని, రాత్రి వేళల్లో గస్తీని మరింత పటిష్టం చేశామని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజలు కూడా పోలీసులకు సహకరించి భద్రతా చర్యలు పాటించాలని సూచించారు.సంక్రాంతికి ఊరెళ్లే వారికి మహబూబాబాద్ జిల్లా పోలీసుల సూచనలు..జిల్లాలోని కాలనీలు, ఇళ్లు, షాపులు, అపార్టుమెంట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.ఇంట్లో లేని సమయంలో నమ్మకమైన ఇరుగు--పొరుగు వారిని ఇంటిని గమనించమని చెప్పాలి.విలువైన వస్తువులను ద్విచక్ర వాహనాల డిక్కీలు లేదా కార్లలో వదిలివేయరాదు.వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలపరాదు.బీరువా తాళాలను ఇంట్లో ఉంచకుండా



మీతో పాటు తీసుకెళ్లాలి.ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. గేటుకు తాళం వేసి ఉన్న ఇళ్లలోనే దొంగలు పడే అవకాశం ఎక్కువ ఉంది.ఊర్లకు వెళ్లేవారు ఇంట్లో ఒక గదిలో లైట్ వెలిగించి ఉంచడం మంచిది.ఇంటి ముందు చెత్త, పత్రికలు, పాల ప్యాకెట్లు పేరుకుపోకుండా చూడాలి.పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చుమని చెప్పాలి.విలువైన వస్తువులు, ఆర్థిక విషయాలను ఇతరులతో పంచుకోవద్దు.వాహనాలకు హ్యాండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ తప్పనిసరిగా వేయాలి.ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవడం ఉత్తమం.టైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవచ్చు.ఇంటి ప్రధాన ద్వారానికి సెంట్రల్ లాకింగ్ లేదా నాణ్యమైన సెక్యూరిటీ లాక్ వాడాలి.సీసీ కెమెరాలను ఆన్‌లైన్ ద్వారా ఎప్పటికప్పుడు పరిశీలించాలి, డీవీఆర్‌ను రహస్య ప్రదేశంలో ఉంచాలి.హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా మొబైల్ నుంచే ఇంటిని ప్రత్యక్షంగా చూడవచ్చు.దృఢమైన తలుపులు, నాణ్యమైన గ్రిల్స్‌తో రెండంచెల భద్రత ఏర్పాటు చేసుకోవాలి.కొత్త వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలి.ప్రజలు పోలీస్ గస్తీకి సహకరించాలి, బీట్ కానిస్టేబుల్ నంబర్ దగ్గర ఉంచుకోవాలి.అనుమానితుల కదలికలను వెంటనే పోలీసులకు తెలియజేయాలి.ఇంటికి తాళం వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి.నమ్మకమైన వాచ్‌మెన్ / సెక్యూరిటీ గార్డులను నియమించుకోవాలి.కాలనీవాళ్లు కమిటీలు ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు, వాచ్‌మెన్‌లను ఏర్పాటు చేసుకోవాలి.అపార్టుమెంట్లలో కొత్తవారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలి.సోషల్ మీడియాలో మీ ప్రయాణ వివరాలు షేర్ చేయకపోవడం మంచిది.దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ చిరునామా, ఫోన్ నంబర్‌ను పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలి.అనుమానాస్పద కదలికలపై డయల్ 100 లేదా మీ సమీప పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలి.

# కోతులనడుమ గ్రామంలో విద్యుత్ ప్రజా బాట కార్యక్రమం

**ఏడి వంశీకృష్ణ ఆధ్వర్యంలో**

**ఎల్కతుర్తి జనవరి 10 తెలుగు వెలుగు**
హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని కోతులనడుమ గ్రామంలో ఏడి వంశీకృష్ణ ఆధ్వర్యంలో విద్యుత్ ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న లూజ్ లైన్ కనెక్షన్లను గుర్తించి వెంటనే సరిచేస్తామని, ప్రమాదకర స్థితిలో ఉన్న ఇనుప విద్యుత్ పోలులను తొలగించి భద్రతను కల్పిస్తామని తెలిపారు.గ్రామ ప్రజలకు ఎలాంటి విద్యుత్



ప్రమాదాలు జరగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈ సుధాకర్‌తో పాటు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# టి పి సి సి కి ఘనంగా స్వాగతం పలికిన మహిళా నాయకురాలు.

**తెలుగు వెలుగు న్యూస్ కరీంనగర్ జిల్లా జనవరి 10**
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బహుజన నాయకుడు మానకొండూరు శాసనసభ్యులు టీపీసీసీ ఎస్ సి సెల్ చైర్మన్ గా నూతనంగా నియమితులైన డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం రోజు కరీంనగర్ కు విచ్చేసిన సందర్భంగా
మానకొండూరు నియోజకవర్గం అలుగునూర్ చౌరస్తాలో ఘనంగా స్వాగతం పలికి శు భాకాంక్షలు తెలియజేసిన కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కర్ర సత్య ప్రసన్న రెడ్డి.., కరీంనగర్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వెన్న రజిత రెడ్డి, హుజురాబాద్ పట్టణ



మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత, ధర్మారం గ్రామ సర్పంచ్ చింతిరెడ్డి పద్మ, శంకరపట్నం బ్లాక్ అధ్యక్షురాలు కవ్వ పద్మ, సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు సొల్లు సునీత, రాజేశ్వరి, స్వప్న, దేవేంద్ర తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# అల్టిట్యూడ్ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

- **బహుమతులు అందచేసిన కరస్పాండెంట్ పుష్కూరి కార్తీక్ రావు**
- **ఉపాధ్యాయులు పిల్లలకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు**

**ఎల్కతుర్తి, జనవరి10 తెలుగు వెలుగు**
అల్టిట్యూడ్ పాఠశాలలో సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం అంతా పచ్చని తోరణాలు, రంగురంగుల అలంకరణలతో తెలుగుదనం పొలికపోయేలా పండుగ వాతావరణం నెలకొంది.విద్యార్థులు కొత్త బట్టలు ధరించి ఆటపాటలతో సందడి చేశారు. ఉపాధ్యాయులు పిల్లలకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించగా, విద్యార్థులు కైట్లు తెచ్చుకొని ఆనందంగా ఆటలాడారు.ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల ముగ్గులు వేసి





అందరినీ ఆకట్టుకున్నారు. ముగ్గుల పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ పుష్కూరి కార్తీక్ రావు మాట్లాడుతూ, తెలుగు సంస్కృతి సంప్రదాయాలను పిల్లలకు తెలియజేయాలనే ఉద్దేశంతో సంక్రాంతి వేడుకలను నిర్వ హిస్తున్నామని తెలిపారు. సంక్రాంతి పండుగ గొప్పతనం, ఎందుకు జరుపుకుంటారు, ఎలా జరుపుకుంటారు అనే విషయాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నవీన్, వైస్ ప్రిన్సిపాల్ లింగం మొగిలి, సరిత, ప్రీ ఫైనల్ ఇంచార్జ్ లావణ్య, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రె తిరుపతి, ఆశా బేగం, సురేష్, మమత, కవిత, గీత, శ్రావణి, స్వప్న, అనూష, శ్వేత, రమ్య తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చర్లపల్లి (ఆర్) గ్రామ సర్పంచి , అడ్వకేట్ ఎట్టెపు కనకయ్యను ఘనంగా సన్మానించిన కరీంనగర్ బార్ అసోసియేషన్...

**తెలుగు వెలుగు న్యూస్ కరీంనగర్ జిల్లా జనవరి 10**
కరీంనగర్ జిల్లా గంగాధర మండలం చర్లపల్లి(ఆర్) గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన అడ్వకేట్ ఎట్టెపు కనకయ్య ను కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శి కందుల అరుణ్ కుమార్ సీనియర్,జూనియర్ న్యాయవాదుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. న్యాయవాద వృత్తిలో రాణించి , న్యాయవాదుల కుటుంబం నుంచి కనకయ్య గ్రామ సర్పంచ్ గా ఎన్నిక కావడం చాలా సంతోషకరం గా ఉందని, భవిష్యత్తులో మరింత ఉన్నత మైన పదవులు చేపట్టాలని బార్ అసోసియేషన్ బాధ్యులు ఆకాంక్షించారు . గ్రామస్తులు కనకయ్యకు ఇచ్చిన సర్పంచ్ అవకాశాన్ని నిలబెట్టుకోని , ప్రజా సేవలో న్యాయవాదుల అవసరం ఉంటే తమ సహాయ సహకారాలు ఎల్లవేళల ఉంటాయని పలువురు



న్యాయవాదులు కనకయ్యకు చెప్పారు.. ఈ సందర్భంగా సర్పంచ్ , అడ్వకేట్ కనకయ్య మాట్లాడుతూ బార్ అసోసియేషన్ బాధ్యులు నాగరాజు , అరుణ్ కుమార్ , న్యాయవాదులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# శ్రీ వాగ్దేవి డిగ్రీ కళాశాల లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

**తెలుగు వెలుగు న్యూస్ హుజురాబాద్ జనవరి10**
స్థానిక హుజురాబాద్ విద్యానగర్ లో గల శ్రీ వాగ్దేవి డిగ్రీ కాలేజీ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు .ఈ ఉత్సవాలో భాగంగా విద్యార్థులు కళాశాలను మామిడి తోరణాలతో, అరటి ఆకులతో అలంకరించి రంగు రంగుల సంక్రాంతి ముగ్గులు వేయడం జరిగింది. అలాగే కళాశాల ఆవరణంలో భోగి మంటలు వేసి నృత్యాలతో అలరించడం జరిగింది.
అనంతరం కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ ఏనుగు మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ



సంక్రాంతి పండగ ప్రాముఖ్యత, పండగ జరుపకునే విధానం గురించి వివరించారు. అలాగే కళాశాల అడ్వైసర్ పోరెడ్డి శంతన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరు మన తెలుగు సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ, సమాజంలో ఉన్నత వ్యక్తులు గా ఉండాలని అలాగే తల్లిదండ్రుల ఆశలను నిలబెట్టాలని కోరుకున్నారు. అనంతరం ముగ్గుల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు శంతన్ రెడ్డి చేతులపై బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో విద్యార్ధి విద్యార్థులతో పాటు కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్ రెడ్డి,అధ్యాపకులు కొలిపాక రమేష్, భద్రయ్య, సంపత్, శ్రీనివాస్, వెంకటేష్, నవీన్, రమేష్, స్వప్న, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేపడితే ఉక్కు పాదం మోపుతా





- **తహశీల్దార్ డి.శ్రీనివాస్**
- **ధర్మారంలో ఎస్సారెస్పీ భూమిని ఆక్రమించి నిర్మించిన రైస్ మిల్ కూల్చివేత**

**తెలుగు వెలుగు న్యూస్ : జనవరి 10 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**
ధర్మారం మండల కేంద్రంలోని ఎస్సారెస్పీ భూమిలో రైస్ మిల్ నిర్మించిన కట్టడాన్ని శనివారం ధర్మారం తహశీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కూల్చివేతలు మొదలుపెట్టారు. ధర్మారం మండల కేంద్రంలో పెద్దపల్లి హైవే ఆనుకుని ఉన్న ప్రభుత్వ సర్వేనెంబర్ 297 లో మండల కేంద్రానికి చెందిన వ్యాపారి దాదాపు 3గుంటల భూమిని ఆక్రమించి అందులో రైస్ మిల్ నిర్మించినట్లు తహశీల్దార్ తెలిపారు. 298 సర్వే నెంబర్లో పట్టా ఉండి సర్వే నెంబర్ 297లో ప్రభుత్వ భూమిని ఆక్రమించినందున కూల్చివేయడం జరిగిందని . ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలు చేసిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చట్టరీత్యా వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడుతామని అన్నారు. స్థానిక ఎస్సై. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. ఎస్సారెస్పీ డీ.ఈ.కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెద్దపల్లి ఏ.డి సర్వే నిర్వహించి ఆక్రమిత భూమిలో రైస్ మిల్ షెడ్ నిర్మించినట్లు తేలడంతో చర్యలు తీసుకున్నట్లు తాహశీల్దార్ డి.శ్రీనివాస్ తెలిపారు. ఈ కూల్చివేత లో ఆర్.ఐ.నవీన్ రావు, పంచాయతీ సెక్రటరీ కె.రవి పాల్గొన్నారు.

# ఘనంగా సొంత ఊరిలో మైనంపల్లి జన్మదిన వేడుకలు

**మేడ్చల్ మల్కాజిగిరి,**
**10 జనవరి (తెలుగు వెలుగు న్యూస్):**
మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు శనివారం తన జన్మదినాన్ని పురస్కరించుకుని మెదక్ జిల్లా తన స్వగ్రామమైన కొర్విపల్లిలో ఘనంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు మధ్య వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, తన కుమారుడు మైనంపల్లి రోహిత్ కోరిక మేరకు ఈసారి తొలిసారిగా పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్నామని తెలిపారు. తన కంఠంలో ఊపిరి ఉన్నంతవరకు ప్రజలకు సేవ చేస్తానని స్పష్టం చేశారు. ప్రజల ప్రేమాభిమానాలే తనకు నిజమైన బలం అని ఆయన పేర్కొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా వెలిచాల రాజేందర్ రావు..

**•ఉత్తర్వులు జారీచేసిన పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్**

తెలుగు వెలుగు న్యూస్ కరీంనగర్ జిల్లా జనవరి 10

కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జిగా వెలిచాల రాజేందర్ రావు నియమితుల య్యారు. ఈ మేరకు శనివారం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్ష నటరాజన్ సూచనల మేరకు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కరీంనగర్ అసెంబ్లీ ఇన్చార్జిగా వెలిచాల రాజేందర్ రావును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ రాజేందర్ రావుకు నియోజకవర్గ ఇన్చార్జి నియమానికి సంబంధించి లేఖను అందించారు. తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్ష నటరాజన్ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తంకుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ దుద్దిల్ల శ్రీధర్ బాబు అడ్లూరి లక్ష్మణ్ కుమార్



ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తో పాటు ఇతర కరీంనగర్ కాంగ్రెస్ నాయకులు, నేతలతో పాటు ప్రతి ఒక్కరికి పేరుపేరునా రాజేందర్ రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ కరీంనగర్ కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం తీసుకొస్తానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షుడు అధిష్టానం పెద్దలు తనపై అతిపెద్ద బాధ్యతను అప్పగించారని వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని స్పష్టం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సైనికుడి వలె కష్టపడి పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రతి పల్లె పల్లెనా ప్రతి వార్డు వార్డునా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని తెలిపారు. కరీంనగర్లో డిసిసి అధ్యక్షుడు మేడిపల్లి సత్యం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఇతర నాయకులు అందరితో కలిసి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి కరీంనగర్ కార్పొరేషన్ పై జెండా ఎగరవేస్తామని రాజేందర్రావు ధీమా వ్యక్తం చేశారు. రాజేందర్ రావ్ ను అసెంబ్లీ ఇన్చార్జిగా నియమించడంతో కాంగ్రెస్ పార్టీలో నూతన ఉత్సాహం నెలకొంది. రాబోయే రోజుల్లో తో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుంది. రాజేందర్ రావ్ నియామకంతో కరీంనగర్ కాంగ్రెస్ నాయకులు మాజీ కార్పొరేటర్లు మాజీ కౌన్సిలర్లు సర్పంచులు మాజీ ప్రజాప్రతినిధులు వివిధ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్యులు వెలిచాల అభిమానులు సన్నిహితులు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు. కరీంనగర్లో ఇక కాంగ్రెస్ పార్టీకి తిరుగు లేదని రాబోయే రోజుల్లో రాజేందర్ రావు నాయకత్వంలో నియోజకవర్గ పరిధిలో బ్రహ్మాండంగా పార్టీ ముందుకు సాగుతుందని వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన

**ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్ డిసిసి అధ్యక్షరాలు ఉమా మురళి నాయక్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు న్యూస్ జనవరి 10

మహబూబాబాద్ మండలం పర్వతగిరి గ్రామ పంచాయతీలో 15 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా"భూక్యా మురళి నాయక్ మరియు మహబూబాబాద్ డిసిసి డా"ఉమా మురళి నాయక్,పర్వతగిరి గ్రామ సర్పంచ్ చల్ల అనిత వెంకన్న .....

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ మాట్లాడుతూ ఉమ్మడి పర్వతగిరి గ్రామ పంచాయతీలో గత 10 సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోలేదు అని రాజ కాలనీలు అభివృద్ధికి ఆమడదూరంలో ఉందని కానీ మన ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక సంక్షమ పథకాలను అమల్లోకి వచ్చాయి అని ఎంతో మంది పేద ప్రజలకు ప్రజా ప్రభుత్వం లో లబ్ధి జరిగింది అని మన ప్రజా ప్రభుత్వంలో సర్పంచ్ల వ్యవస్థ ఏర్పడ్డాక మొట్టమొదటి సారిగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన నా



స్వగ్రామంలో చేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది అంతే కాకుండా పర్వతగిరి సర్పంచ్ చల్ల అనిత వెంకన్న గార్ల ఆధ్వర్యంలో మన పర్వతగిరి గ్రామాన్ని 3 సంవత్సరాల కాలంలో చేయడానికి పనులు లేకుండా అభివృద్ధి చేసి పర్వతగిరి గ్రామ రూపు రేఖలు మారుస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.....

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట డిసిసి అధ్యక్షరాలు ఉమా మురళి నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు మిట్టకంటి రాంరెడ్డి,పర్వతగిరి గ్రామ సర్పంచ్ చల్ల అనిత వెంకన్న , ఉపసర్పంచ్ ...వర్డ్ మెంబర్లు ,గ్రామ పార్టీ అధ్యక్షులు అశోక్ మండల యూత్ ప్రెసిడెంట్ రాంపెల్లి నవీన్ వీరితో పాటు జిల్లా నాయకులు,మండల నాయకులు,పట్టణ నాయకులు,గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# పని హక్కుపై బిజెపి ప్రభుత్వం చేస్తున్న దాడిని ప్రతి వ్యక్తి ఖండించాలి

**•ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసే మోదీ చర్యలను వ్యతిరేకించండి**
**•డిసిసి అధ్యక్షలు గుడిపాటి నర్సయ్య**
**•పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు**

జనవరి 10 తెలుగు వెలుగు న్యూస్ తుంగతుర్తి

సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం చట్టం ను రద్దు చేయడం సరికాదు అని నాయకులు మాట్లాడుతూ...ప్రఅబశ్రీశ్రీధాని మోదీ ప్రభుత్యం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005 ను రద్దు చేసి జి రాం జి 2025 పేరుతో 197 బిల్లును తీసుకురావడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు, ఈ ప్రతిపాదనను విరమించుకోవాలని, పని హక్కుపై బిజెపి ప్రభుత్వం చేస్తున్న దాడిని ప్రతి వ్యక్తి ఖండించాలని డిసిసి అధ్యక్షలు గుడిపాటి నర్సయ్య పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ స్వతంత్ర పోరాటంలో అహింసా మార్గంలో




పోరాటం చేసి సత్యాగ్రహమే ఆయుధంగా బ్రిటిష్ పాలనపై పోరాటం చేసిన జాతిపిత మహాత్మా గాంధీ పేరును ఉపాధి హామీ పథకం నుండి తొలగించి విజి రాంజీ అనే కొత్త పేరు పెట్టడమే కాకుండా పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం దెబ్బతీసే విధంగా చేస్తూ బిజెపి ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతుందని ఆయన అన్నారు.యూపీఏ ప్రభుత్వంలో సోనియాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టారని, గ్రామీణ ప్రాంతాల ప్రజలు పట్టణాలకు వలసలు పోకుండా, వారు నివసించే గ్రామంలోనే పని కల్పించే విధంగా పార్లమెంట్లో చట్టం చేసి ప్రతి రాష్ట్ర ప్రభుత్వం కూడా అమలు చేసే విధంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొని వచ్చిందని ఆయన అన్నారు. కానీ బీజేపీ ప్రభుత్వం కేంద్రం 60శాతం రాష్ట్రం 40శాతం నిధులు భరించాలనే మార్పులు చేయడం వల్ల ఈ పథకాన్ని రాష్ట్రాలకు భారంగా మారి రద్దు చేసే అవకాశం ఉందని అన్నారు. కార్పొరేటు సంస్థలకు మేలు చేసే విధంగా గ్రామీణ కూలీలు పట్టణాలకు వలస పోయే విధంగా కేంద్రం పథకంలో మార్పులు చేసిందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పిసిసి ఆదేశాల మేరకు జనవరి 20 నుంచి మోడి ప్రభుత్వం యొక్క కుట్రలకు వ్యతిరేకంగా సూర్యాపేట జిల్లాలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామీణ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని పథకాన్ని తిరిగి తీసుకొని వచ్చేవరకు ఈ పోరాటాన్ని కొనసాగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ...... పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజద్ అంజలి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్ చింతమల్ల రమేష్, నల్గొండ పార్లమెంట్ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, డీసీసీ కార్యదర్శి నాగుల వాసు,అక్కినపల్లి జానయ్య, సేవాదల్ చీఫ్ ఆలేటి మాణిక్యం, పట్టణ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల రాంబాబు, పట్టణ ఎస్సి సెల్ అధ్యక్షుడు పిడమర్తి నాగరాజు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ రాపర్తి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ధారవత్ నాగు నాయక్, చిరివేళ్ళ శబరి, సాజిద్ నీడ్స్, రాపర్తి నాగరాజు, రాపర్తి శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రానున్న మున్సిపల్ ఎన్నికల్లో మహిళలే కీలక పాత్ర వహించాలి...

**కాంగ్రెస్ పార్టీ లో మహిళా మణులు సత్తా చాటాలి..**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు న్యూస్ జనవరి 10

మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో డిసిసి అధ్యక్షరాలు ఉమా మురళి నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రివ్యూ మీటింగ్ ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షరాలు ఆంగోత్ సుగుణ మహబూబాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ ఇంచార్జి పాల్గొన్నారు... ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షరాలు ఉమా మురళి నాయక్ మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి వార్డులో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి అని అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ గెలుపుకు మహిళలు ఒక శక్తి మరి ప్రచారంలో పాల్గొనాలని ప్రతి గడప గడప కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షమ పథకాలను తీసుకెళ్లాలని అంతేకాకుండా గత పదేళ్ల బిఆర్ఎస్ పార్టీ చేసిన



అరాచకాలను ఎండగడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి నీ వివరించాలని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో ఎవరికి టికెట్ ఇస్తే వారి గెలుపు కోసం పనిచేయాలని ఈ సందర్భంగా కోరారు....

అంతేకాకుండా మహబుబాబాద్ జిల్లాలో మహిళా కార్యకర్తలు సభ్యతలు పెద్దమొత్తంలో చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు...

ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షరాలు ఉమా మురళి నాయక్ వెంట రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షరాలు ఆంగోత్ సుగుణ వీరితో పాటు జిల్లాలోని అన్ని మండలాల మహిళా అధ్యక్షరాల్లు కార్యకర్తలు పాల్గొన్నారు...

# వన్నెతెస్తున్న గొల్లభామ చీరలు

**--జిల్లా కలెక్టర్ హైమావతి కితాబు**

తెలుగు వెలుగు న్యూస్ కోహెడ ,జనవరి 10:( కోహెడ ప్రసాదరావు)

సిద్దిపేట జిల్లాలో తయారైన గొల్లబామ చీరల వలన జిల్లాకు మంచి గుర్తింపు లభించిందని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు.

శనివారం సిద్దిపేట పట్టణంలోని తుమ్మ లక్మణ్ నేతృత్వం లో గల సొసైటి నందు గొల్ల బామ చీరలను జిల్లా కలెక్టర్ క్షత్రస్థాయిలో పరిశీలించారు.

వివిధ రంగులలో చీరలను చూసి మంత్ర ముగ్ధులయ్యారు. మహిళలు చూడగానే ఆకట్టుకునే విధంగా చీరలు ఉన్నాయని తెలిపారు. గొల్ల బామ చీరల చరిత్ర, నేసే విధానం, ఇతరత్ర వివరాల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. అంతర్జాతీయ ఖ్యాతి ఘటించిన గొల్ల బామ చీరలను జిల్లాకు ఒక బ్రాండ్ అని తెలిపారు. గొల్ల బామ చీరలను ప్రతి



మహిళకు చేరేలా ప్రమోట్ చేసే బాధ్యత ప్రతి ఒక్కరిదని తెలిపారు.కలెక్టర్ వెంట ఏడి హ్యాండ్లూమ్స్ సాగర్ తదితరులు ఉన్నారు.అనంతరం అక్బర్ పేట-భూం పల్లి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షత్రస్థాయిలో పరిశీలించారు. అటెండెన్స్, ఓ పి రిజిస్టర్ వెరిఫై చేశారు. మెడికల్ ఆఫీసర్ నుండి సిబ్బంది వరకు రోగులకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.

# పది రోజులు స్పందన లేదు ప్రజల తరపున రంగంలోకి బీజేపీ

చింతపల్లి జనవరి 10 (తెలుగు వెలుగున్యూస్)

చింతపల్లి గ్రామంలోని 7వ వార్డులో దారి లేకుండా చెట్లు పూర్తిగా మూసుకుపోవడంతో ప్రజల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ ప్రాంతంలోని చెట్లలో విషపూరితమైన పాములు, తేళ్లు సంచరిస్తుండటంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ విషయమై స్థానికులు భారతీయ జనతా పార్టీ నాయకులకు ఫిర్యాదు చేయగా, సమస్య తీవ్రతను గుర్తించిన బీజేపీ నాయకులు పంచాయతీ



కార్యదర్శికి సుమారు 10 రోజుల క్రితమే సమాచారం అందించారు. అదే విధంగా సోషల్ మీడియా ద్వారా కూడా సమస్యను తెలియజేశారు. అయితే పది రోజులు గడిచినా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజల ఇబ్బందిని గమనించిన బీజేపీ కార్యకర్తలు



స్వయంగా ముందుకు వచ్చారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని బీజేపీ కార్యకర్తలు చెట్లను తొలగించి దారిని సరిచేశారు. అధికారుల నిర్లక్ష్యంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# అంబేద్కర్ యువజన మాల సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు రెడ్డిమల్ల..

తెలుగు వెలుగు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనవరి 10)

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట అంబేద్కర్ యువజన మాలసంఘం అధ్యక్షులుగా రెడ్డి మల్ల సత్యనారాయణ ఎన్నుకోబడినారు. వైస్ ప్రెసిడెంట్ నీరటి శ్రీనివాస్ జనరల్ సెక్రెటరీ సుధమల్ల మైసయ్య , ఊడుగుల సురేందర్ క్యాషియర్ ఏర్పుల నారాయణ రైటర్ దశీడెం నవీన్ వర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ఎన్నుకోబడినటువంటి రెడ్డి మల్ల సత్యనారాయణను ఎన్నిక కాబడిన ఇతర సభ్యులను సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు





# సారాయి అమ్ముతున్న/ సారాయి తయారీకి నల్ల బెల్లం సరఫరా చేస్తున్నటువంటి ఇద్దరు వ్యక్తులకు జ్యుడీషియల్ రిమాండ్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు న్యూస్ జనవరి 10

మహబూబాబాద్ మండలంలోని కొరవి రైల్వేగేటు, అనంతారం రైల్వే గేటు మరియు కురవి మండలంలోని పిల్లిగుండ్ల తండ రైల్వే గేటు ప్రాంతాలలో మహబూబాబాద్ ఎక్సైజ్ సీఐ జి చిరంజీవి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి ట్రైన్ ద్వారా బెల్లం రవాణా చేసి సారాయి తయారు చేస్తూ మరియు అట్టి సారాయి తయారీకి బెల్లం సరఫరా చేస్తున్నటువంటి ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 80 కేజీల నల్ల బెల్లం, ఐదు లీటర్ల సారాయి మరియు వాటి రవాణాకు ఉపయోగించినటువంటి ఒక హోండా యాక్టివా




ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేయడం జరిగింది. తదుపరి వారిని మహబూబాబాద్ జడ్జి అడిషనల్ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు ప్రవేశపెట్టగా జడ్జి వారికి (14) రోజుల రిమాండ్ విధించడం జరిగింది. జడ్జి ఆదేశాల ప్రకారం వారిని మహబూబాబాద్ జైలుకు తరలించడం జరిగింది.

**ముద్దాయిల వివరాలు :**

గుగులోతు నిజ్జు తండ్రి పేరు హరి గ్రామ జ్యోతిబస్ నగర్ కాలనీ మహబూబాబాద్.

గుగులోతు దేశు తండ్రి పేరు సేవ్య గ్రామం పెద్ద తండా గ్రామం, కురవి మండలం.

ఎవరైనా సారాయి తయారుచేసినా, అమ్మినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఇట్టి దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై అశోక్, హెడ్ కానిస్టేబుల్ మధు మరియు కానిస్టేబుల్ శాలెం రాజు పాల్గొన్నారు.

# తెలుగు వెలుగు క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎస్సై

తెలుగు వెలుగు న్యూస్ జనవరి:10

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుగు వెలుగు క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎస్సై రమాదేవి ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజలకు అధికారులకు అనధికారులకు ప్రజా ప్రతినిధులకు మధ్య వారధిగా పత్రిక మిత్రులు పనిచేయాలని నిజాన్ని నిర్భయంగా



బయట పెట్టాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగు వెలుగు కాన్సెన్సీ ఇంచార్జ్ రిపోర్టర్ ఉబ్బనపల్లి ప్రసాద్ స్థానిక రిపోర్టర్లు కత్తి బాలకృష్ణ జక్కుల పాల్గుణ సిలివేరు నవీన్ పోలీస్ సిబ్బంది మురళి నాయక్ తదితరులు పాల్గొన్నారు

# చైనా మాంజా అమ్మితే జైలుకే: వ్యాపారులకు

- మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ కఠిన హెచ్చరిక

**మహబూబబాద్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు న్యూస్ జనవరి 10**



మహబూబాబాద్: పట్టణ పరిధిలో పట్టణ పరిధిలో సంక్రాంతి పండుగను దృష్టిలో పెట్టుకుని పర్యావరణానికి, ప్రజల ప్రాణాలకు తీవ్ర ముప్పుగా మారుతున్న నిషేధిత చైనా మాంజా విక్రయాలను అరికట్టేందుకు మహబూబాబాద్ టౌన్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు దుకాణాలు, గోదాముల్లో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.సంక్రాంతి అంటే పతంగుల పండుగ అయినప్పటికీ, చైనా మాంజా వాడకం వల్ల పక్షులు, జంతువులు మాత్రమే కాకుండా మనుషుల ప్రాణాలకు కూడా ప్రమాదం ఏర్పడుతోందని టౌన్ ఇన్స్పెక్టర్ తెలిపారు. చైనా మాంజా పర్యావరణానికి తీవ్ర హానికరమని, అందుకే తెలంగాణ ప్రభుత్వం దీన్ని సంపూర్ణంగా నిషేధించిందని ఆయన గుర్తుచేశారు.నిషేధం ఉన్నప్పటికీ కొందరు వ్యాపారులు దొంగచాటుగా చైనా మాంజాను విక్రయిస్తుండగా, ప్రజలు కూడా అవగాహన లేకుండా కొనుగోలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణంలో ఎవరైనా చైనా మాంజాను విక్రయించినా, గోదాముల్లో నిల్వ చేసినా లేదా అక్రమ రవాణాకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

సంక్రాంతి పండుగను ఆసరాగా చేసుకుని ఇతర రాష్ట్రాల నుంచి రైళ్లు, బస్సులు, ప్రైవేట్ వాహనాల ద్వారా చైనా మాంజాను తరలిస్తున్నట్లు సమాచారం అందిందని, ఆ మార్గాలపై కూడా పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు.చైనా మాంజా విక్రయాలు లేదా నిల్వలపై సమాచారం ఉంటే వెంటనే డయల్ 112 లేదా మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ నెంబర్ 8712656933కి తెలియజేయాలని ప్రజలను కోరారు.

# నిర్ణీత సమయంలో మూడో(800) యూనిట్ పనులు పూర్తి చేయాలి,,

- సింగరేణి డైరెక్టర్ (ఈ ఌ ఏం) ఏం. తిరుమలరావు,,

**తెలుగు వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 10:**





జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ను శనివారం రోజున సింగరేణి డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎం. తిరుమల రావు సందర్శించడం జరిగింది.

ముందుగా జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఈడి. సిహెచ్. చిరంజీవి డైరెక్టర్ గారికి పూల మొక్కను అందించి ఘనంగా స్వాగతం పలికారు..జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ పర్యటనలో సింగరేణి డైరెక్టర్ (ఈ అండ్ ఎం) శ్రీ ఎం తిరుమల రావు 1ఌ 800 మెగావాట్ల ప్లాంట్ నిర్మాణ పనుల పర్యవేక్షంచడం జరిగింది. దీనిలో భాగంగా 800 మెగావాట్ల ప్లాంట్ బాయిలర్, బిటిపి పనులకు సంబంధించిన పునాది పనులకు పరిశీలించడం జరిగింది. అలాగే 8శీశీ మెగావాట్ల ప్లాంట్ లో భాగస్వాములైన ఏజెన్సీలు బీహెచ్ఈఎల్, కెపిసి మరియు పవర్మెక్ కంపెనీల అధికారులతో మాట్లాడడం జరిగింది. అనంతరం 800 మెగావాట్ల ప్లాంట్ ప్రస్తుత స్థితిగతులను 1ఌ 800వీఓ ప్లాంట్ కోఆర్డినేటర్ శ్రీ ఎం.వి. వేణుగోపాల్ , ప్లానింగ్ డయాగ్రమ్ ద్వారా ఎంతవరకు వచ్చాయో వివరించడం జరిగింది. అనంతరం అక్కడ నిర్మించిన సైట్ ఆఫీస్, ఫస్ట్ ఎయిడ్, రక్షణ విభాగం మరియు వివిధ ఏజెన్సీల ఆఫీసులను సందర్శించారు.అనంతరం 2ఌ600 మెగా వాట్ ప్లాంట్ కి సంబంధించిన కూలింగ్ టవర్స్ ని పరిశీలించడం జరిగింది. సకాలంలో వాటికి సంబంధించిన మరమ్మత్తులు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.తదనంతరం పరిపాలన భవనంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న 1ఌ 800 మెగావాట్ల ప్లాంట్ నిర్మాణ పనుల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఇదే ఉత్సాహంతో ముందుకు వెళ్లాలని అధికారులను ప్రోత్సహించడం జరిగింది. అలాగే ప్లాంట్ ఆవరణలోనీ తాత్కాలిక స్కూలు భవనాన్నీ పర్యవేక్షంచడం జరిగింది. వచ్చే మార్చి నాటికి తాత్కాలిక స్కూల్ భవనానికి సంబంధించిన అన్ని రకాల మరమ్మత్తులని పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్టిపిపీ ఈడి శ్రీ సిహెచ్. చిరంజీవి , ఎస్ ఓ టు డైరెక్టర్ శేఖర్ బాబు , ఎస్టిపిపీ జిఎం ఎం. నరసింహ రావు గారు, జిఎం (పిసిఎస్) అండ్ (ఓ ఌఎం) ఎం. మదన్ మోహన్ గారు, ఏజీఎం (ఫైనాన్సు) మురళీధర్ గారు, ఏజీఎం (సోలార్) ఎస్. శ్రీనివాస్, 1ఌ 800వీఓ ప్లాంట్ కోఆర్డినేటర్ శ్రీ ఎం.వి. వేణుగోపాల్ , డీజీఎం(సి ఌఐ) శ్రీ శివప్రసాద్ , డీజీఎం (వాటర్ సిస్టమ్స్) శ్రీ జనగామ శ్రీనివాస్ , డీజీఎం (సివిల్) శ్రీ అజుజుల్లా ఖాన్ , డీజిఎం(ఈ ఎం) శ్రీ పంతుల , డీజీఎం (పర్సనల్) శ్రీ కిరణ్ బాబు , బీహెచ్ఈఎల్ , వివిధ ఏజెన్సీల అధికారులు పాల్గొనడం జరిగింది,

# శ్రీ చైతన్య పాఠశాలలో వేడుకగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

**మహబూబబాద్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు న్యూస్ జనవరి 10**



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కృష్ణ కాలనీలో గల శ్రీ చైతన్య స్కూల్ బ్రాంచ్ వన్ నందు ముందస్తు సంక్రాంతి సంబరాలు వేడుకగా జరిగాయని విద్యార్థులు పాఠశాల సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ మదార్ తెలియజేశారు.

సంక్రాంతి ముందస్తు సంబరాలలో భాగంగా పల్లె ప్రతిబింబించేలా ఇల్లు వాకిలి ఎడ్ల బండి పక్షులు కోళ్ల నమూనాలను అందంగా పాఠశాల ప్రాంగణంలో తీర్చిదిద్దారు. విద్యార్థినిలు, మహిళా ఉపాధ్యాయులు పూజలు గావించి, పాలు పొంగించి,వాకిలిలో అందమైన రంగవల్లులు వేసి వాటిని గొబ్బెమ్మలు, నవధాన్యాలతో అలంకరించారు.అనంతరం భోగిమంటలు వేసి దాని చుట్టూ తిరుగుతూ సంక్రాంతి పాటలతో నృత్యం చేశారు విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు విద్యార్థులు గాలిపటాలు ఎగరవేసి ముందస్తు సంక్రాంతి పండుగను వేడుకగా జరుపుకున్నారు తల్లిదండ్రులు వారి పిల్లలతో పల్లె వాతావరణం ఉట్టిపడే ఇంటిముందు ఫోటోలు దిగారు.

తల్లిదండ్రులకు విద్యార్థులకు ఉపాధ్యాయ సిబ్బందికి శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్ లు ప్రత్యేకంగా సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మదార్, డీన్ నరేష్ ,సి బ్యాచ్ ఇంచార్జ్ మల్లేశం, ప్రైమరీ ఇంచార్జ్ ప్రవల్లిక ,ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ షహనాజ్, పిఈటి యాకయ్య, ఏవో సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులను కలిసిన గోడకొండ్ల గ్రామ సర్పంచ్ కాశగోని వెంకటయ్య

**చింతపల్లి జనవరి 10 తెలుగు వెలుగున్యూస్**





మర్రిగూడ మండల కేంద్రంలో శనివారం చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామ సర్పంచ్ కాశగోని హేమలత వెంకటయ్య నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజుని మరియు మర్రిగూడ ఎస్.ఐ. మునగల కృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న పలు సమస్యలు, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన అంశాలపై పోలీస్ అధికారులతో చర్చించారు. గ్రామంలో శాంతి భద్రతలు మరింత బలోపేతం చేయడం, ప్రజలకు పూర్తి స్థాయిలో భద్రత కల్పించడం కోసం పోలీస్ శాఖ సహకారం ఎల్లప్పుడూ అవసరమని సర్పంచ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గోడకొండ్ల గ్రామానికి చెందిన పలువురు గ్రామ నాయకులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వీబీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి

- ప్రజలకు ఉపాధి,పంచాయతీలకు పాలన హక్కులు కల్పించాలి.మహబూబాబాద్ డిసిసి అధ్యక్షురాలు డా ఉమా మురళి నాయక్.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు న్యూస్ జనవరి 10,**



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిసిసి అధ్యక్షురాలు డా ఉమా మురళి నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజల ఉపాధి హక్కులను కలరాస్తూ గ్రామపంచాయతీలకు రాజ్యాంగబద్ధంగా లభించిన అధికారలను నిర్వీర్యం చేసింది మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఎంజిఎన్ఆర్ఇజిఎస్ స్థానంలో తీసుకొచ్చిన వికసిద్భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ చట్టం ( వీబీజీ రామ్ జీ ) గ్రామీణ ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు పేద ప్రజల పైన ప్రమాదకరమైన విధమైన మార్పుల ను పూర్తిగా తిప్పి కొట్టాలని అన్నారు.అంతే కాకుండా బీజేపీ కేంద్రంలో తీసుకుంటున్న తప్పుడు నిర్ణయాల వల్ల పేద ప్రజలు ఉపాధిని కోల్పోతారని అంతేకాకుండా నిరుద్యోగం తీవ్రంగా పెరుగుతుంది.మరియు దినసరి కూలీలకు కనీస వేతనాల కన్నా తక్కువ వేతనాలు చెల్లించి దోపిడి చేస్తారని దీనివల్ల ముఖ్యంగా మహిళలు ఉపాధి అవకాశాలు కోల్పోతారని దళిత ఆదివాసి గిరిజనుల కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయని రానున్న రోజుల్లో గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు పెరిగి గ్రామీణ జీవన ప్రమాణాలు కూలిపోతాయని అంతే కాకుండా గ్రామంలో నిర్మించే ఆస్తులపైన ప్రజల హక్కులు కోల్పోతారని ప్రజల ముఖ్యంగా గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే ఇప్పుడు పనులు గ్రామసభ నిర్ణయం పై కాకుండా ఢిల్లీ నిర్ణయం పై ఆధారపడి ఉంటాయని తాత చట్టంలో గ్రామసభలు పంచాయతీ పనులు వాటిక అయ్యే ఖర్చులను గ్రామ పరిధిలోనే నిర్ణయించేవి కానీ ఇకపై పనులు నిధులను కేంద్ర ప్రభుత్వమే నిర్ణయిస్తుంది.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షురాలు డా ఉమా మురళి నాయక్ వెంట మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళి నాయక్, మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజ్మీర సురేష్, అసెంబ్లీ యూత్ అధ్యక్షుడు సాయి పట్టణ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య ,పట్టణ నాయకులు ,ఖలీల్ , ఎడ్ల రమేష్ ,పద్మం ప్రవీణ్, దిలీప్, పట్టణ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వంద పడకల హాస్పిటల్ ను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**తెలుగు వెలుగు న్యూస్ ప్రతినిధి మధిర జనవరి 10,**



ఈరోజు మధిర పట్టణంలో రెండో డివిజన్ నందు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క గారి కృషితో నూతనంగా నిర్మితమైన వంద పడకల హాస్పటల్ త్వరలో ప్రారంభోత్సవం కలదు.. ప్రారంభోత్సవ కార్యక్రమ ఏర్పాట్లను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించటం ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు , మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు బిట్రా ఉద్దండయ్య, డివిజన్ కమిటీ అధ్యక్షుడు షేక్ బాజీ బొల్లెద్దు రాజేంద్ర, సజ్జ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుమోలు కృష్ణారావు మొదలవారు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నేతలతో సమావేశమైన కేటీఆర్ & హరీష్ రావు.

**తెలుగు వెలుగు న్యూస్ జనవరి 10 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**



త్వరలో జరగనున్న మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ నేతలతో వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కె టి రామారావు, రాష్ట్ర బిఆర్ఎస్ నేత సిద్దిపేట శాసనసభ్యులు శ్రీహరీష్ రావు ఉమ్మడి ఖమ్మం జిల్లా నేతలతో సమావేశం నిర్వహించారు. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో అనుసరించాల్సిన విధానాల గురించి జిల్లా నేతలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు శ్రీ వద్దిరాజు. రవిచంద్ర మాజీ ఎంపీ శ్రీ నామా. నాగేశ్వరరావు మాజీ శాసనసభ్యులు శ్రీ తాటి. వెంకటేశ్వర్లు, శ్రీ మెచ్చా.నాగేశ్వరరావు జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షులు ఎక్స్ ఎమ్మెల్యే శ్రీ రేగా. కాంతారావు, భద్రాచలం డివిజన్ నేతలు శ్రీ మానె. రామకృష్ణ, శ్రీ రావులపల్లి. రాంప్రసాద్, జిల్లా గ్రంథలయ సంస్థ మాజీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# మహర్షి విద్యాలయంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు







## విద్యార్థినులకు ముగ్గుల పోటీలు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, తెలుగు వెలుగు న్యూస్ జనవరి 10,**

మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని మహర్షి విద్యాలయంలో విద్యార్థులకు ముందస్తు సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించినారు. ఈ ముగ్గుల పోటీల్లో విద్యార్థులు రకరకాల భారత దేశ సంస్కృతి, సాంప్రదాయాలు సంబంధించిన ముగ్గులకు పలు రంగులు వేశారు. సంక్రాంతి ముగ్గులలో విద్యార్థుల నైపుణ్యత వెలికి తీశారు.ఈ కార్యక్రమంలో మహర్షి ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# నేడే దివ్య క్షత్రం భద్రాద్రిలో గోదావరి హారతి.

**తెలుగు వెలుగు న్యూస్ జనవరి 10 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**



భద్రాద్రి కొత్తగూడెంజిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్ చొరవతో భద్రాచలం దివ్య క్షత్రంలో ప్రతి వారం నిర్వహిస్తున్న పవిత్ర గోదావరి నదీ స్నాన ఘట్టాల వద్ద నిర్వహిస్తున్న గోదావరి హారతి కార్యక్రమంలో భాగంగా 11వ తేదీ ఆదివారం సాయంత్రం ఐదు 5 గంటల నుండి 6.30 గంటలవరకు పవిత్ర గోదావరి నదీహారతి నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. ఈ మహత్కార్యంలో భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని రామానుగ్రహంతో గోదావరి మాత శుభాశీస్సులు పొందాలని వారు కోరారు.

# డిండి ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో సర్పంచ్,ఉప సర్పంచ్ కు సన్మానం

**తెలుగు వెలుగు న్యూస్ జనవరి 10: డిండి :-**



నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని ముస్లిం మైనారిటి యూత్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక షాదీఖానాలో నూతన సర్పంచ్ నల్లగంతుల రవి,ఉప సర్పంచ్ కౌసర్ రషీద్ లను శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ రవి మాట్లాడుతూ మైనార్టీలకు ఎల్లవేళలా తన వంతు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు.గ్రామపంచాయతీ అభివృద్ధికి మైనార్టీల సహాయ సహకారాలు,సలహాలతో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పరిచేల ముస్లిం మైనారిటీలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ యూత్ సభ్యులు పీర్ మహమ్మద్,నసీర్, జాంగిర్,మహమ్మద్ సద్దాం, తున్ను,గోరు,సిరాజ్,అబ్దుల్, జహీర్,సోహెల్,మహమ్మద్ ఖదీర్,మోయిన్,అప్నాన్,మోసిన్ బాబా,ఆశీఫ్,సోహెల్,హుస్సేని, ఇంతియాజ్,మహమ్మద్ ఆయూబ్ ఖాన్,ఉమర్,బాసీద్, షేఖ్ అక్బర్,అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456